ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 288, పేజీలు : 16 వెల : 6.50

**ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం రిక్టర్‌స్కేలుపై 6.9గా నమోదు**

5లో

**18గంటల ఎన్‌కౌంటర్: ఐదుగురు ఉగ్రవాదుల హతం**



శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

### మధ్యప్రదేశ్ పోలింగ్‌లో ఘర్షణలు

# ఓటింగ్ 71శాతం

## ఛత్తీస్‌గఢ్ మలివిడతలో 68%

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్17:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర ఉద్రిక్తతలు,హింసాత్మక ఘటనల మధ్య ముగిశాయి. 230 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగ్గా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 5గంటల వరకు 71.11శాతం పోలింగ్ నమోదైంది.రాజ్‌నగర్ నియోజకవర్గంలో ≫2

# రైతన్నలకు పూర్తిహక్కు

### 35 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారు పట్టాలు పంపిణీ

### 53 నెలల పాలనలో 4.10 లక్షల కోట్ల మహిళలకు అందించాం

### నూజివీడు బహిరంగ సభలో సిఎం జగన్



శుక్రవారం నూజివీడులో జరిగిన సభలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కుదారు పట్టాలు అందజేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు:** ఇప్పటి వరకు కేవలం అనుభవదారులుగా వున్న రైతన్నలకు నేటి నుండి చట్టబద్ధంగా సంపూర్ణ హక్కులు కల్పిస్తున్నాం..గత 53నెలల వైసిపి పాలనలో పేదవాడిని గుండెల్లో పెట్టుకుని సంక్షేమపథకాలు అందజేస్తున్నాం..అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..నా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలపై నా ప్రేమ ఎప్పుడూ చూపిస్తూనే వుంటా..అయితే పెత్తందారులకు ఈ పిలుపు నచ్చదు.. నా పిలుపు మనసులో మాత్రమే కాకుండా 53 నెలల పరిపాలనలో వర్గాల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించామనే దానిని నేడు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో నిషేధిత జాబితా (22ఏ)లో వున్న అసైన్డ్ భూములు, చుక్కల భూములు, ఇనామీ భూములు, పోడు భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ భూములు అనుభవదారులకు చట్టబద్ధంగా హక్కుదారులను చేస్తూ పట్టాలు అందించడమే ఇందుకు నిదర్శనం. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన గజదొంగల ముఠా కోసం పేదల ప్రయోజనాలను తాకట్టు పెట్టి సామాజిక అన్యాయం చేశారు. వైసిపి 53 నెలల పరిపాలనలో సామాజిక న్యాయం అనేది ఒక విధానంగా అమలు చేస్తున్నాం..మీకు నా వల్ల మంచి జరిగిందని భావిస్తే మీ బిడ్డగా మీరే తోడై సైనికులుగా నిలవండి..మీ అందరి ఆశీస్సులు వున్నంత వరకు ఎవ్వరితో పొత్తులు వుండవు..ఒక్క ప్రజలతో మాత్రమే పొత్తు వుంటుంది..తోడేళ్ల ఏకమై వచ్చినా ≫2

# సంక్షేమం 98% అమలు

### రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఏకుటుంబం ఉండరాదన్నదే లక్ష్యం

### పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం

### 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎనలేని ప్రోత్సాహం

### ఒక కుటుంబానికి ఒక ప్లాటు: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యకు ప్రజల నుంచి అనుహ్యాంగా స్పందన లభిస్తుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి లభిస్తున్న ఆదరణ మరింత ఉత్సాహాన్ని నింపుతుందని వ్యాఖ్యానించారు.ప్రజలందరికి ఏమీ చేయగలనో అవే వాగ్దానం చేసాను, చేయలేనివి చేస్తానని డాంబికాలకు పోలేదు.అందుకే నవరత్నాలు పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచాను.అన్ని సంక్షేమ పథకాలను 98శాతం అమలు చేసారు.ఇంటింటికి ప్రజాప్రతినిధి పంపించి మరి సంక్షేమం అందని అర్హత కలిగిన లబ్దిదారులకు ప్రయోజనం కలిగించాను.ఏ ఒక్కరు పేదరికంలో ఉండకూడదని,తమకంటూ ఆర్థిక అస్థిత్వం కలిగి ఉం డాలన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం ఇస్తు న్న సమాచారాన్ని గమనిస్తే 2,40కోట్ల కుటుంబాలు సంక్షేమాన్ని అందు కున్నాయి,ఇంకా జగనన్న తమకు అండగా ఉంటాడనే అభిప్రాయం వారిలో ఉందన్నారు.ఎందరో లబ్ది పొందని ప్రజలు అడిగితే జగనన్న ఏమైన మన కోసం చేస్తాడనే విశ్వాసంతో ఉన్నారు.విద్యా,వైద్య,వ్యవసాయ,ఉపాధి రం గాల్లో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలకు ప్రజల మద్దతు ఉం దన్నారు సంక్షేమాభివృద్ధి పథకాలను ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయ దానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి స్పష్టం చేసారు. జగనన్న ఆరోగ్య సురక్ష,విలేజీ క్లినికు ్లలు, నవ రత్నాల పథకాల పరిధిలోని పలు సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సీఎం సూచించారు.ప్రయోజనం కోసం అర్జీ లుదాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్దిష్ట వ్యవధిలో లబ్ధికలిగిం చాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబ డ్డాయన్నారు.ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగు తుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణా ళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేట ప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్దితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత నంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకుఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యం ≫2

### ఎస్ఐ నోటిఫికేషన్‌పై

## హైకోర్టు స్టే

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐ నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు స్టేవిధించింది. నియమాకాల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది.ఎత్తు అంశంలో అభ్యర్థులకు తీరని అన్యాయంజరిగిందని పిటిషనర్ల న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.గతంలో అర్హులైన వారిని, ప్రస్తుతం అనర్హులుగా ప్రకటించారని పిటిషన్ వేసారు.దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణచేపట్టింది. బాధితుల తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు విన్పించారు.

గతంలో అర్హులైన వారు ప్రస్తుతం ఎలా అనర్హులవుతారని పోలీసు నియామక బోర్డు ఏపీ హైకోర్టు ధర్మాసనం ఎస్ఐ నోటిఫికేషన్‌పై స్టే విధిం చింది. రాష్ట్రంలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఎస్ఐల ఎంపిక కోసం శారీరక దారుఢ్యం, ఎత్తుకు సంబంధించి కొన్ని నిబంధనలను వెలువరించింది. ఈ నిబంధనలు గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఎస్ఐ పోస్టు అభ్యంర్థులు కొందరు ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయవివాదాలు ఫలితాలు వెలువడతాయనే క్రమంలో ఎత్తుకు సంబంధించి అర్హత,అనర్హతలపై ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైన పిటిషన్‌ను విచా రించిన హైకోర్టు ఎస్ఐ నోటిఫికేషన్‌పై నిలుపదల చేసింది.



శుక్రవారం స్థానిక హోటల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన, కలెక్టర్

# కులగణనకు భారీ స్పందన

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమగ్ర గణన ద్వారా మేలు

### సిఎం జగన్ చరిత్రలో మిగులుతారు

### రాష్ట్ర సమాచార మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనే ఒక మంచి ఆలోచనతో ప్రజల నుంచి వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకుల ఆలోచనలను సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని సమగ్ర కుల గణన సర్వే చేపట్టడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్ణయం స్వాగతీయమని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిసు న్నారని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మంజీర హోటల్ సమావేశ మందిరంలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రాంతీయ కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎంపి మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, యఎం వివిధ సంఘాల, కార్పొరేషన్ల చైర్మన్, సభ్యులు, అధికారులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలను గుర్తించి వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు తెచ్చేందుకు దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కులగణన సర్వే శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు.వెనుకబడిన తరగతులు ఉన్నత వర్గాల్లోని పేదలను ఆదుకోవాలనే ≫2



పులపత్తూరులో ఇంకా గోడల దశలోనే పక్కా ఇళ్లు

# చెయ్యేరు జలవిలయానికి

# నేటితో రెండేళ్లు

### ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో?

### సర్వస్వం కోల్పోయిన బాధితుల ఇళ్లకు దిక్కేది?

**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త:** చెయ్యేరు ప్రాజెక్టు పోయి బోరుమంటోంది. ఆయకట్టు రైతాంగం లబోదిబోమంటోంది. వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులు అష్టకష్టాలు పడుతున్నారు. చుక్కనీరు లేక అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ప్రాజెక్టు పునర్నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా అని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రాజెక్టు కడుతున్నట్లేనని అధికారులు చెబుతున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయిన జలవిలయానికి నేటికి రెండేళ్లు. విలయం జరిగి రెండేళ్లు అవుతున్నా ఇంకెప్పుడు అన్నమయ్య ప్రాజెక్టు ప్రారంభిస్తారు జగనన్నా అంటూ వేలాది మంది రైతులు ప్రశ్నిస్తున్నారు. సిఎం సొంత జిల్లాలోనే ఒక ప్రాజెక్టు కొట్టుకుపోయి ఇలాంటి దయనీయ పరిస్థితి ఏర్పడిందంటే తాము తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో పాలకులను ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం 2021 నవంబరు 19న జలవిలయంతో నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. 39 మంది ప్రాణాలు గాలిలో కలిశాయి.4గ్రామాల ప్రజలు సర్వస్వంకోల్పోయారు. 448ఇళ్లు నామరూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. ప్రాజెక్టు దుర్ఘటన జరిగిన అనంతరం వరద గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టును త్వరగా నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇస్తుందని నమ్మబలికారు. నీటిలో ఏఒక్క హామీ అమలు కాలేదు. జలవిలయంలో మరణించిన కుటుంబాలకు 5 లక్షలు డ్వాక్రా రుణాల మాఫీ మాత్రం జరగింది. దుర్ఘటన జరిగిన ఒకటిన్నర సంవత్సరం తర్వాత కాని పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పనులు ప్రారంభించలేదు. ఇళ్లు కూడా మీరే నిర్మించుకోవాలని జగన్ సర్కార్ వరద బాధి తులకు షాకిచ్చింది. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఓ కాంట్రాక్టర్‌కు పనులు చేపించే ≫2

# ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

### కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

### ఎపిలో పర్యాటక శాఖ ఉందా?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



శుక్రవారం నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం:** ప్రపంచ దేశాలకు ధీటుగా భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా చేయడమే కాకుండా, దేశ ప్రజలకు సుపరిపాలనను అందించడంలో ప్రధాని నరేంద్ర మోదీ తనకు తానే సాటి అన్నట్లు పరిపాలనను కొనసాగిస్తున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కొనియాడారు. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని కస్తూరిబా గార్డెన్స్‌లో శక్తి కేంద్ర ప్రముఖ్, పోలింగ్‌బూత్ అధ్యక్షుల సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. నరేంద్రమోడీ చేస్తున్న అభ్యున్నతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశ రాజకీయాల్లో ఇప్పటి వరకు ఎలాంటి మచ్చలేని నాయకుడు మోదీయేనని పురంధ్రీశ్వరి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతను ఇస్తూ, అందరి అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాడన్నారు. కరోనా సమయంలో పేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం,1కేజీ కందిపప్పు కేంద్రం అందించిందని, పేదవారికి ఆహారం దానిని అలాగే అందించాలనే ఉద్దేశ్యంతో ఐదేళ్ళపాటు ఉచితంగా బియ్యాన్ని ఇవ్వాలని ఆ పథకాన్ని అలాగే మోదీ కొనసాగిస్తున్నాడన్నారు. పేదవాటి సొంతింటి కోసం ఆవాస్ యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. అయితే ఆ పథకం ద్వారా కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇస్తే, ఆ నిధులతో కావలిలో ఇళ్ళను నాశిరకంగా నిర్మించడంతో చిన్నపాటి వర్షాలకు అవి కూలిపోవడం చూస్తూంటే వైసీపీ నేతలు ఎంత దోపిడీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని అందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అమృత్ పథకం కింద నెల్లూరు నగరానికి నిధులు ఇస్తే వాటిని ఈ ప్రభుత్వం ఏమి చేసిందో లెక్కలు లేవన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని విస్మరించిందని, రాష్ట్రంలో అనేక పర్యాటక రంగానికి ఉపయోగపడే అనేక ప్రాంతాలు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి ఆదాయంతోపాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అసలు రాష్ట్రంలో పర్యాటక శాఖ ఉందా అని, పర్యాటక ప్రాంతాలను పట్టించుకోవడమే ఈ ప్రభుత్వం మానేసిందన్నారు. గూడూరు నుంచి విజయవాడకు మూడో రైల్వేలైన్ కేంద్రఏర్పాటు చేసిందని ఆమె ≫2



# భారీ తిమింగలం

### భావనపాడు తీరానికి కొట్టుకొచ్చిన వైనం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) నవంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాకుళంజిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరానికి శుక్రవారం ఉదయం మృతిచెందిన ఒక భారీ తిమింగలం కొట్టుకువచ్చింది.ఈ తిమింగలం సుమారు 10 టన్నులు బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు తెలిపారు. ఈ తిమింగలం సుమారు 45 మీటర్ల పొడవు, పది మీటర్ల వెడల్పుఉంది. సముద్రంలో ట్రాలర్లకు తగలడంతో మృతిచెంది కెరటాలకు కొట్టుకువచ్చిందని మత్స్యకారులు అంటున్నారు.సముద్రతీరానికి సుమారు ≫2



### ఫార్మా కోర్సులకు

## బైపిసి నుంచి సీట్లు

### క్రీడల కోటా కింద భర్తీకాని సీట్లు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ బైపిసి విభాగం నుండి నిర్దేశించిన సీట్లు కేటాయింపును శుక్రవారం పూర్తి చేసినట్లు ఏపీఇఎపిసెట్-2023 ప్రవేశాల కన్వీనర్ ,సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బిఫార్మాశీ, ఫార్మాడి, ఫార్మా స్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి 192 ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల్లో 10,423సీట్లు అందుబాటులో ఉండగా 141 సీట్లు మినహా 10,282 సీట్లు భర్తీ చేసామన్నారు.తుది జాబితా రానందునే క్రీడా కోటా సీట్లు వాయిదా వేసామన్నారు.బైపిసీ స్ట్రీమ్‌కు ఫార్మా కోర్సుల కోసం సమోదైన వారి సంఖ్య 15,456గా ఉందన్నారు.వీరిలో 15,395 మంది అర్హత సాధించగా, 14,832 మందికి తుది ఎంపికలో సీట్లు కేటాయించామని చదలవాడ నాగరాణి వివరించారు.రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్ద నుండి తుది మెరిట్ జాబితా రావలసి ఉన్నందన్నారు.అందుకే ,47 క్రీడల కోటా సీట్లును భర్తీ చేయలేదని వివరించారు. తుది గడువులోగా వీటిలో కుడా విద్యార్థులను కేటాయిస్తామని తెలిపారు,ఫార్మా ఇంజనీరింగ్ కోర్సులకుసంబంధించి ఒకవిశ్వవిద్యాలయం, మూడు ప్రైవేటు కళాశాలలనుంచి 150 ≫2



శుక్రవారం నూజివీడులో సిఎం జగన్‌కు వీణ బహూకరిస్తున్న దృశ్యం

# రైతన్నలకు పూర్తిహక్కు

≫ సింహం ఒంటరిగానే ఎదురునిలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి అశేష జనవాహిని హర్షధ్వానాల మధ్య చెప్పారు. 2003వ సంవత్సరానికి ముందు ఏలూరు జిల్లాలోని నూజివీడు ప్రాంతంలో అసైన్డ్ భూములను అనుభవిస్తున్న రైతులకు శుక్రవారం నూజివీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శాశ్వత హక్కుదారు పట్టాలను సిఎం జగన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిఎం జగన్ మాట్లాడుతూ గత స్వాతంత్ర్య చరిత్రను తిరగరాస్తూ 100 ఏళ్ళ తర్వాత పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపట్టి అనుభవదారులైన 20,24,709 లక్షల మందికి 35,65,866 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారుల పట్టాలు పంపిణీ చేశామని, ఇది పెత్తందారీ పోకడలపై వైసిపి ప్రభుత్వం సాధించిన ఘన విజయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిపిటి ద్వారా రూ.2.40 లక్షల కోట్లు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేయగా నాన్ డిపిటి ద్వారా 1.70 లక్షల కోట్లను మహిళలకు సంక్షేమ పథకాలుగా అందజేయడం జరిగిందని ఇందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నేటి వరకు రాష్ట్రంలో 4 లక్షల మంది ఉద్యోగులు వుంటే వైసిపి అధికారం చేపట్టిన తర్వాత 2 లక్షల 7వేల మందికి శాశ్వత ఉద్యోగావకాశాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను 6.10 లక్షలకు తీసుకువెళ్ళిందన్నారు. వైసిపి ప్రభుత్వం భర్తీ చేసిన ఈ 2 లక్షల ఉద్యోగాల్లో 80 శాతం మంది ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన వారే వున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాష్ట్రంలో 30,65,315 లక్షల మంది మహిళలకు 71,811 వేల ఎకరాల భూమిని సేకరించి 17,005 లేఔట్లలో ఇళ్ళ స్థలాలను అందజేశామన్నారు. గత టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు తన గజదొంగల ముఠా కోసం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా ధనాన్ని దోచుకుని పంచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు మూడుసార్లు కూడా మోసంతోనే సిఎం అయ్యాడని అన్నారు. తొలిసారి ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి సిఎం అవ్వగా 2వ సారి కార్గిల్ యుద్ధం పుణ్యమా అని చంద్రబాబు సిఎం అయ్యాడని ఎద్దేవా చేశారు. ఇక 3వ సారి 2014వ సంవత్సరంలో రైతులకు 87,612వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తానని చెప్పడంతో పాటు, డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తానని చెప్పి గద్దెనెక్కి మోసం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దని అన్నారు. అంతేకాకుండా దళితులను హేళన చేస్తూ ఎస్సీ కులంలో పుట్టాలని ఎవరనుకుంటారని, బిసిల తోకలు కత్తిరిస్తామని చంద్రబాబు అహంకారంతో చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. మహిళలను చులకన భావంతో మాట్లాడటం వంటి అంశాలు ప్రజలు నేటికీ మర్చిపోకూడదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 42,307 మంది రైతులకు 46,463.82 వేల ఎకరాలకు శాశ్వత హక్కులు కల్పిస్తూ డికెటి పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని నూజివీడు పట్టణం నుండి శ్రీకారం చుడుతున్నామన్నారు. బ్రిటీష్ కాలంలో సరైన రికార్డులు లేని కారణంగా 1.7 లక్షల మంది రైతులు సాగు చేసుకుంటున్న 2.6 లక్షల ఎకరాలు చుక్కల భూములుగా మిగిలిపోయి ఎటువంటి హక్కులు లేని రైతులకు వైసిపి ప్రభుత్వం శాశ్వత పట్టాలు అందిస్తుందన్నారు. అలాగే గత టిడిపి హయాంలో 2016వ సంవత్సరంలో సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ క్రిందకు తీసుకువచ్చి నిషేధిత జాబితాలో చేర్చారని ఆ విధంగా వున్న 1,61,584 లక్షల మంది రైతులకు చెందిన 1,58,113 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుండి తొలగించామన్నారు. ఎన్నో ఏళ్ళుగా లంక భూములను సాగు చేసుకుంటున్న వారికి ఏ,బి,సి కేటగిరిలుగా గుర్తించి మొత్తం 17,765 మంది రైతులకు 9,064 వేల ఎకరాలకు పట్టాలు అందిస్తున్నామన్నారు. అటవీ ప్రాంతాలు, కొండల్లో నివశిస్తున్న 1,56,605 మంది గిరిజనులకు 3,25,982 లక్షల ఎకరాలను పంపిణీ చేశామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూకొనుగోలు చేసిన 22,346 మంది దళితులకు చెందిన 22,387 వేల ఎకరాలను రుణ మాఫీ చేసి పట్టాలు అందజేశామన్నారు. 1934వ సంవత్సరంలో సర్వే రిజిస్ట్రేషన్ రిమార్క్ కాలమ్‌లో షరతుల గల పట్టాగా నమోదు చేసి అనుభవదారునికి హక్కుని ఇవ్వకుండా వున్న 22,042 మంది రైతులకు చెందిన 33,394 వేల ఎకరాల భూములకు సర్వహక్కులు కల్పించడం జరిగిందని సిఎం అన్నారు. ఈ సభలో మంత్రులు పినిపే విశ్వరూప్, ధర్మాన ప్రసాదరావు, తానేటి వనిత, మేరుగు నాగార్జున, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశీల రఘురాం, ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను, ఎంపిలు మిధున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్ ప్రభృతులు పాల్గొన్నారు.



శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ దంపతులు

# కులగణనకు భారీ స్పందన

≫ ఉన్నత ఆశయంతో సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం రూ.2లక్షల 37వేల కోట్ల రూపాయలు మేర లబ్దిని చేకూర్చామన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 56 బిసి కులాల సంఘ నాయకులు, మూడు ఎస్సీ సంఘాల, ఎస్టీ తదితర కులాల వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి రాజకీయంగా సామాజికంగా గుర్తింపు నిచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి డ 146 బిసి కులాల పరిరక్షణ కోసం మోహనరావు కమీషన్ వేసి శాశ్వత భరోసా కల్పించారన్నారు. బీసీలకు రిజర్వేషన్స్ ఉన న్నప్పటికీ వాటిని పొందలేక పోతున్నారన్న ఆలోచనతో సమగ్ర కులగణన సర్వేకు శ్రీకారం చుట్టడం ఇందుకోసం గత ఏడు నెలలుగా ఎంతో కసరత్తు చేసి అందరికీ సమన్యాయం చేసే దిశలో సర్వే ప్రక్రియకు రూపకల్పన చేశామన్నారు. కులగణన ఆవశ్యకత ప్రభుత్వం గుర్తించిందని, ఈ మేరకు సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. భవిష్యత్తులో సంక్షేమ సంఘ సంస్కర్తగా చరిత్రలో జగన్ శాశ్వత చిరునామాగా నిలుస్తారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ అన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాన్ని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో కులగణనపై ప్రాంతీయ సదస్సు నిర్వహించి సమగ్ర సమాచారం సేకరణ దిశగా అడుగులు తొలి సమావేశం సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నిర్వహించుకుంటున్నామంటూ మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ కుల గణనపై తొలి ప్రాంతీయ సదస్సు వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు ఇచ్చిన సూచనలు, సలహాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. ఇంకా ఏమైన సూచనలు సలహాలు ఉంటే ఆయా వర్గాల కుల అభ్యున్నతికి కొరకు ఉపయోగపడే ప్రతి పాదనలు కలెక్టరేట్‌కు అందజేయాలని వాటిపై కూడా సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమా వేశం విజయవంతం కావడంలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి కలెక్టర్ మాధవీలత కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు జక్కం పూడి రాజా మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నారని మరింతగా పేద, నిరుపేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడు తుందన్నారు. ఈ సమావేశంలో పలు సంఘాల ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, అధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులు, మేధావి వర్గాలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కులగణనపై వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఆర్డీఓలు ఎస్.మల్లిబాబు, ఏ చైత్రవర్షిని, సీపీఓ ఏ ముఖలింగం , ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి, కే.శివజ్యోతి, బీసీ సంక్షేమాధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ అధికారి ఎం.సందీప్, వివిధ వర్గాలకు చెందిన మేధావులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం 98% అమలు

≫త పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటుధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు ౖవ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవభూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందా మన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు,.కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు,బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. బేడ్‌షీట్ల దగ్గర నుంచి.శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు.పేషెంట్‌కు ఇచ్చిన గది,పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం, రోగులకు అందిస్తోన్న బోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కుడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు.ప్రతి ఆస్పత్రిని కుడా నిర్వహించే యంత్రాంగం సమర్ధవంతంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రిలో కార్యనిర్వాహణ, క్లినికల్ వ్యవహారాలు రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు.విలేజీ క్లినిక్‌ల దగ్గర నుంచి భోదనాస్పత్రులు వరకు ఈ విధానం అమలు కావాలన్నారు. దీనికి ఎస్‌ఓపీలను తయారు చేయాలని తెలిపారు.

# ఓటింగ్ 71శాతం

≫ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్యఘర్షణలు చెలరేగగా హస్తం పార్టీకి చెందిన ఓ కార్యకర్త ప్రాణాలు కోల్పోయాడు. కేంద్రమంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ప్రాతినిధ్యం వహిస్తున్న దిమనీ నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి అధ్యక్షుడు వీడీ శర్మ తదితరులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది. చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత చెదురు మొదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సాగింది. సాయంత్రం 5గంటల వరకు 68.15శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం ప్రకటించింది. నక్సల్ ప్రభావిత గరియాబాద్ జిల్లా బింద్రనవాగఢ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ మధ్యాహ్నం 3 వరకే కొనసాగింది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా, తొలి విడతలో 20 సీట్లకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు నిర్వహించారు.

## భారీ తిమింగలం

≫ ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ తిమింగలాలు గుంపులు గుంపులుగా సంచరిస్తుంటాయని, వీటి సంచారం కనబడితే ఆ ప్రాంతంలో మత్స్య సంపద ఎక్కువగా ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ తిమింగలం నోరు మూడు అడుగుల పొడవు ఉంది. మృతి చెందిన తిమింగలం ఒడ్డుకు కొట్టుకు రావడంతో పరిసర గ్రామాలప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న అధికారులు సముద్రతీరానికి వచ్చి తిమింగలాన్ని పరిశీలించారు. పరిశీలన అనంతరం ఇది తిమింగలం కాదని, బ్లూవేల్ చేప అని నిర్ధారించారు. అలాగే, దీనిని వాడుక భాషలో దాడిమియా అని కూడా అంటారని అధికారులు చెబుతున్నారు.

## నేటితో రెండేళ్లు

≫ బాధ్యతను అప్పగించినా గిట్టుబాటు కాలేదని ఆ కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. ఫలితంగా పులపత్తూరులో ప్రారంభమైన 322 పక్కా ఇళ్లలో 22 కూడా పూర్తి కాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవచ్చు. ఇంకా గుడారాల్లోనే బాధితుల బతుకులు సాగుతున్నాయి. ఇక తొగురుపేట, రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణం ఊసే లేదు. ఇటీవలే రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. పులపత్తూరులో స్వయంగా జిల్లా కలెక్టర్ గిరీషా పలుమార్లు పర్యటించి హెచ్చరించినా పక్కా ఇళ్ల నిర్మాణంలో పురోగతి నామమాత్రమే. ఇంకా గుడారాల బతుకులు తెల్లరలేదు. రెండేళ్లనాటి ఘోర హృదయ విదారక దృశ్యాలను పులపత్తూరు, మందపల్లె మరచిపోలేకపోతుంది. రైతుల కష్టాలు తీరలేదు. కొట్టుకుపోయిన ఆలయాల పునర్నిర్మాణం జరగలేదు. ఇక 22500 ఎకరాలకు నీరందించే అన్నమయ్య ప్రాజెక్టు పరిస్థితి సరేసరి. 787 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల ఊసేలేదు. మార్చిలో 660.23 కోట్ల అంచనా వ్యయంతో పనులు దక్కించుకున్న రాఘవ ఇన్‌ఫ్రా సంస్థ ఇంకా పనులు ప్రారంభించలేదు. అందుకు జలవనరుల శాఖ కారణాలు కూడా చెబుతోంది. 5 గేట్ల ప్రాజెక్టు 26 గేట్లకు పెరిగింది. 1.85 లక్షల నీటి విడుదల సామర్థ్యం కలిగిన అన్నమయ్య ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 8.22 లక్షలకు పెరిగింది. గతనెల 6న హైడ్రాలజి చీఫ్ ఇంజనీర్ శివకుమార్ నేతృత్వంలో ఇంజనీరింగ్ నిపుణులు అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించారు. జిల్లా చీఫ్ ఇంజనీర్ హరినాథ్‌రెడ్డి, ఎస్‌ఇ శ్రీనివాసులు, అన్నమయ్య ప్రాజెక్టు ఇఇ రవికిరణ్‌తో డిజైన్లపై సుధీర్ఘ చర్చలు జరిపారు. నేటికి డిజైన్లు కొలిక్కి రాలేదు. ఎప్పుడువస్తాయో చెప్పరు. గత నెల 6న నెలరోజుల్లో డిజైన్లకు ఆమోదం లభించవచ్చు అన్నారు. నేడు అదే ఇంజనీర్‌లు ఇంకా సమయం పడుతుందంటున్నారు. పేరుకే పాత ప్రాజెక్టు అని, కట్టేది మొత్తం కొత్త ప్రాజెక్టే కదా అని వాఖ్యానిస్తున్నారు. తొందరపడితే ఎలా అని చెబుతున్నారు. సిఎం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రతినెలా చెబుతూనే ఉన్నారు. అది ఎప్పుడో తెలియదు అంతర్గత సంభాషణల్లో గుత్తేదారు సార్వత్రిక ఎన్నికలు జరిగాకే ప్రాజెక్టు పనులు మొదలు పెడతారని చెబుతున్నారు. సిఎం అన్నమయ్య ప్రాజెక్టు శంకుస్థాపన చేసేవరకు ఇలాంటి మాటలు ఇంటూ ఉండాల్సిందే. మరి జగనన్న ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో? నిధులు ఎప్పుడు కేటాయిస్తారో? వేచి చూడాల్సిందే.

# ఫార్మా కోర్సులకు బైపిసి నుంచి సీట్లు

≫ సీట్లు ఉండగా అన్ని భర్తీ చేసామన్నారు. బిఫార్మశీలో 8 విశ్వవిద్యాలయాల కళాశాలల్లో 476 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయ్యాయన్నారు.115 ప్రైవేటు కళాశాలల్లో 8288 సీట్లు ఉండగా 8,147 పూర్తి చేసామన్నారు. ఫార్మాడీ కోర్సులలో రెండు విశ్వవిద్యాలయ కళాశాలల్లో 59సీట్లు,63 ప్రైవేటు కళాశాలల్లో 1448 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయినట్లు తెలిపారు.సీట్లు పొందిన వారు ఈ నెల 21వ తేదీ లోపుగా ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

## ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

≫ వెల్లడించారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని అనడం తప్పని, ఇస్తున్న నిధులకు కేంద్రానికి లెక్కలు చెప్పకపోవడమే కాకుండా, ఆ నిధులను దారి మళ్ళిస్తున్నారని దగ్గుబాటి ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యేక రహదారిని నిర్మిస్తోందని ఆమె వివరించారు. అలాగే కావలి, సీతారాంపురానికి కూడా జాతీయ రహదారిగా మార్చి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జలవనరుల శాఖను గాలికొదిలేసిందని అందుకు నిదర్శనం సోమశిల, కండలేరు కాలువ కింద ఉన్న వరిసాగు చేసే పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదన్నారు. కనీసం ఆ కాలువల్లో ఉన్న గుఱ్ఱపు డెక్కను కూడా తొలగించకపోవడం చూస్తూంటే జలవనరుల శాఖ ఉందో లేదో కూడా రైతులకు అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో వారు కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేంద్రం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తూ, ఆ నిధులను వైసీపీ నేతలు దోచేస్తున్నారని పురంధ్రీశ్వరి వెల్లడించారు. దోపిడీలను ప్రశ్నిస్తే కక్షపూరిత రాజకీయాలను చేస్తూ అసభ్యపదజాలంతో మాట్లాడుతున్న తీరు అసహ్యం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మేము ప్రశ్నిస్తే బీజేపీ మరోపార్టీకి మద్దతు ఇస్తుందంటూ ప్రతి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్రం అందించిన ఉపాధి హామీ నిధులు ఏమౌతున్నాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయతీలకు నిధులను విడుదల చేయకుండా సర్పంచులను దిష్టిబొమ్మలా చేసేరారన్నారు. దీంతో గ్రామాల అభివృద్ధి అటకెక్కిందని దగ్గుబాటి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపేందుకే తాను ఈ పర్యటన వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, దోపిడీలను ప్రజలకు తెలియచేస్తూ బీజేపీబలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆ సమావేశంలో నేతలు వాకాటి నారాయణరెడ్డి, శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కర్నాట ఆంజనేయరెడ్డి, చిలక ప్రవీణ్,కందుకూరి సత్యనారాయణ, గడ్డం విజయకుమార్, కందికట్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పంచమి ఉ.9.18, ఉత్తరాషాఢ
రా.12.06, వ.ఉ.8.53-10.25,
2) రా.3.53-5.24,
దు.ఉ.6.13-6.58, విశాఖ కార్తె
శుభసమయం ఉ.7.40-8.05
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూలపడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** వేదాంతధోరణిని కనబరుస్తారు. ప్రత్యర్థులను పరాజయం పాలు చేస్తారు.

**మిథునం:** ఇష్టంలేని అంశాలపట్ల అంటి ముట్టనట్లు వ్యవహరిస్తారు. ముఖ్యమైన పత్రాలు చేతికందుతాయి.

**కర్కాటకం:** నేర్పును కనబరుస్తారు. నేల విడిచి సాము చేయరు. భూమిని మించిన ఓర్పును కనబరుస్తారు.

**సింహం:** ఆత్మసాక్షికి విరుద్ధంగా వ్యవహరించవలసి వచ్చినప్పటికీ పరిస్థితులకు లొంగరు.

**కన్య:** ప్రయోజనాలకు ముప్పువాటిల్లకుండా జాగ్రత్త పడతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల:** ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. నలుగురిలోనూ ఆకర్షణ బిందువుగా నిలుస్తారు.

**వృశ్చికం:** అనుకూలమైన బదిలీకోసం చేసే ప్రయత్నాలలో సానుకూలత కనబడుతుంది.

**ధనుస్సు:** అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తారు.

**మకరం:** విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలం. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** మనీ రొటేషన్స్ స్కీమ్‌లు, లక్కీడ్రాలు అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యం సాధారణం.

**మీనం:** స్వల్పకాలిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:17/11/23 | | ROSA DEAR GOLD FRIDAY DrawDate on:17/11/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:213 | DAY - KUIL SERIES Dr No:213 | DAY - ROSA SERIES Dr No:213 | DAY - DEAR SERIES Dr No:213 |
| 1st Prize Rs.100000/- 749969 | 1st Prize Rs.100000/- 347154 | 1st Prize Rs.100000/- 584936 | 1st Prize Rs.100000/- 636174 |
| 2nd Prize Rs.7000/- 70961 | 2nd Prize Rs.7000/- 38945 | 2nd Prize Rs.7000/- 26805 | 2nd Prize Rs.7000/- 10696 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06990 11566 20146 21881 27146 | 13706 19966 36299 43580 49231 | 13407 19033 21580 43691 49837 | 05760 12902 34242 43731 55064 |
| 41236 79792 81072 84188 89790 | 54078 75030 83271 91242 91661 | 63861 76195 77278 95763 96934 | 69341 86193 92687 95047 95850 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0872 2048 2085 2704 2870 3093 4937 | 0387 0810 1476 4590 6527 6654 7437 | 0467 1428 3287 5257 7416 7512 7848 | 1410 1835 1850 2358 3859 5913 6036 |
| 6404 8496 8657 | 7478 8544 9891 | 8068 9131 9591 | 7438 8263 8368 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2111 4346 6323 7039 8158 8247 8376 | 0069 1338 2244 2777 3263 3686 5313 | 0189 1076 2035 5881 6245 6263 7023 | 0656 1415 2268 2853 4453 5728 6478 |
| 8912 9134 9229 | 5382 5993 9347 | 7730 8366 9794 | 6573 8396 8885 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0050 1563 3194 4974 6396 7743 9172 | 0029 1794 2621 3680 5268 7215 8228 | 0102 1275 2561 4036 5297 7229 9001 | 0021 1663 2889 4588 5517 7196 8478 |
| 0058 1733 3222 5351 6648 7868 9243 | 0111 1964 2764 3735 5577 7338 8289 | 0197 1388 2664 4039 5355 7258 9129 | 0118 1700 3054 4894 5894 7374 8600 |
| 0117 1738 3390 5367 6707 8108 9255 | 0314 2052 2827 4058 5600 7350 8571 | 0350 1560 2680 4042 5396 7611 9171 | 0307 1828 3126 4943 6157 7448 8815 |
| 0144 1831 3450 5425 6927 8145 9447 | 0354 2079 2860 4070 5755 7410 9039 | 0363 1563 2802 4076 5441 7759 9254 | 0314 1829 3158 4953 6197 7542 8918 |
| 0187 1841 3506 5443 6937 8188 9560 | 0476 2104 2996 4072 6388 7520 9111 | 0451 1595 2837 4282 5829 7785 9400 | 0330 1871 3517 4984 6257 7690 8997 |
| 0361 1901 4199 5494 6991 8295 9709 | 0744 2164 3001 4090 6637 7562 9356 | 0469 1860 2941 4372 6120 7831 9407 | 0483 1977 3627 5246 6259 7738 9067 |
| 0464 1968 4255 5508 7008 8426 9727 | 0745 2205 3241 4180 6698 7612 9395 | 0528 1939 3059 4544 6162 7862 9555 | 0689 2054 3637 5301 6311 7811 9138 |
| 0732 1991 4292 5628 7045 8478 9795 | 0768 2254 3278 4201 6761 7674 9413 | 0544 1981 3177 4599 6237 7941 9614 | 0881 2353 3672 5318 6367 7892 9759 |
| 0797 2010 4567 5726 7172 8698 9837 | 1044 2279 3289 4418 6971 7712 9508 | 0570 2044 3395 4635 6338 7956 9807 | 1203 2413 3732 5331 6526 7963 9890 |
| 0860 2129 4625 5728 7187 8839 9919 | 1197 2339 3318 4429 7051 7827 9538 | 0654 2130 3505 4777 6350 8085 9864 | 1221 2509 3814 5334 6599 7966 9996 |
| 0873 2175 4720 5806 7208 8860 | 1232 2349 3352 4573 7082 7934 | 0711 2203 3721 4794 6693 8262 | 1252 2557 3915 5351 6755 8074 |
| 1002 2210 4736 5865 7372 8874 | 1256 2351 3376 4583 7085 7944 | 0831 2207 3821 4835 6932 8272 | 1335 2625 3979 5386 6883 8124 |
| 1023 2638 4789 6226 7562 8961 | 1327 2413 3560 4596 7179 8120 | 0868 2271 3905 5012 7113 8448 | 1358 2856 4095 5413 7018 8280 |
| 1370 2806 4790 6264 7663 9053 | 1331 2533 3587 4861 7194 8131 | 0890 2350 3982 5156 7176 8686 | 1480 2858 4392 5459 7073 8303 |
| 1469 2866 4944 6311 7723 9099 | 1518 2548 3604 5072 7203 8134 | 1185 2510 3984 5280 7222 8943 | 1499 2880 4509 5504 7155 8348 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:17/11/23 | | NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:17/11/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:213 | DAY - VAIRAM SERIES Dr No:72 | DAY - NALLANERAM SERIES Dr No:213 | DAY - MANI SERIES Dr No:72 |
| 1st Prize Rs.100000/- 459191 | 1st Prize Rs.50000/- 292692 | 1st Prize Rs.50000/- 883938 | 1st Prize Rs.50000/- 276717 |
| 2nd Prize Rs.7000/- 02265 | 2nd Prize Rs.7000/- 05659 | 2nd Prize Rs.7000/- 23754 | 2nd Prize Rs.7000/- 03356 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00598 17901 34214 46273 50972 | 13780 15253 16152 21044 47413 | 04855 30685 38486 40438 60840 | 00614 05873 19330 41612 42995 |
| 52489 69413 72354 81268 96473 | 62493 70189 70800 74023 94699 | 62670 68125 85204 97368 99718 | 69143 71997 92762 97195 98949 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0146 0169 0912 1445 3440 4814 4927 | 0299 1252 2904 5341 5472 6438 6761 | 0142 2401 2742 3117 6015 6875 8562 | 0964 1461 3437 4025 5681 6445 8513 |
| 7882 8187 8369 | 6901 6940 7611 | 8719 8974 9421 | 8909 9284 9608 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0765 1691 1815 3903 4907 4937 7279 | 1211 1309 2335 2965 4266 7453 7831 | 2453 2842 2979 3169 3575 5473 5822 | 0344 2321 5567 6274 8534 8743 9350 |
| 8013 8542 8815 | 7992 8477 8843 | 7493 8149 9941 | 9659 9953 9974 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1781 3033 4548 6192 8069 9435 | 0145 1322 3117 4279 6380 7968 8905 | 0119 1246 2455 3984 4838 6690 8469 | 0393 1602 3443 4542 5523 7457 8800 |
| 0050 1982 3076 4720 6292 8110 9529 | 0271 1366 3130 4308 6898 7970 9031 | 0231 1293 2548 4004 4894 6975 8513 | 0478 1890 3463 4594 5674 7462 8915 |
| 0078 2020 3099 4722 6428 8137 9615 | 0396 1578 3173 4337 6913 8125 9269 | 0241 1295 2553 4247 5103 7124 8586 | 0826 1989 3546 4749 5693 7488 9026 |
| 0160 2108 3222 4919 6531 8270 9619 | 0545 1651 3247 4470 6991 8127 9389 | 0363 1677 2564 4264 5122 7144 9022 | 0882 2093 3630 4777 5771 7548 9208 |
| 0347 2124 3380 5178 6777 8358 9624 | 0575 1718 3284 4582 7018 8211 9593 | 0364 1765 2614 4402 5265 7202 9084 | 0960 2185 3702 4954 5800 7703 9211 |
| 0471 2133 3588 5192 6793 8383 9628 | 0664 1835 3469 4938 7193 8242 9809 | 0397 1793 2663 4418 5474 7296 9125 | 0963 2249 3843 4963 6092 7730 9221 |
| 0529 2228 3785 5344 6863 8408 9657 | 0676 2158 3613 5034 7220 8299 9835 | 0605 1798 2770 4505 5506 7328 9239 | 1011 2269 3860 4985 6541 7774 9343 |
| 0786 2416 3906 5350 6979 8460 9828 | 0786 2448 3648 5273 7223 8400 9871 | 0687 1809 2921 4578 5565 7849 9455 | 1063 2326 3941 5071 6572 7906 9725 |
| 0843 2654 3963 5360 7203 8719 9851 | 0834 2644 3786 5551 7419 8415 9897 | 0728 1824 3157 4603 5946 7857 9584 | 1099 2377 3956 5093 6680 8098 9808 |
| 0922 2739 4053 5482 7267 8999 9892 | 0930 2669 3803 5563 7462 8427 9979 | 0754 1828 3192 4625 5954 7873 9958 | 1145 2392 4083 5191 6697 8170 9932 |
| 1145 2740 4063 5550 7289 9101 | 1043 2806 3830 5633 7531 8576 | 0838 1841 3223 4676 5983 7886 | 1160 2545 4125 5194 6862 8191 |
| 1423 2824 4081 5556 7442 9208 | 1098 2843 3945 5725 7774 8589 | 0876 1920 3298 4698 6047 8062 | 1256 2559 4190 5200 6939 8245 |
| 1639 2835 4179 5614 7496 9214 | 1155 2853 4013 5855 7785 8673 | 0945 1973 3308 4733 6187 8066 | 1374 2818 4209 5218 7224 8349 |
| 1646 2836 4298 5715 7609 9260 | 1260 2882 4129 5880 7814 8821 | 1069 2133 3333 4736 6284 8084 | 1488 2976 4287 5229 7294 8472 |
| 1747 2915 4310 6072 7629 9333 | 1269 2886 4241 6298 7925 8835 | 1163 2155 3386 4827 6508 8132 | 1561 3333 4397 5320 7349 8483 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:17/11/23 | | SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:17/11/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:213 | DAY - VISHNU SERIES Dr No:213 | SWARNALAXMI SERIES Dr No:213 | DAY - LION SERIES Dr No:72 |
| 1st Prize Rs.50000/- 678234 | 1st Prize Rs.50000/- 184957 | 1st Prize Rs.50000/- 347948 | 1st Prize Rs.50000/- 479873 |
| 2nd Prize Rs.7000/- 59612 | 2nd Prize Rs.7000/- 43826 | 2nd Prize Rs.7000/- 69179 | 2nd Prize Rs.7000/- 13185 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13188 18939 28976 42812 43133 | 14499 18439 19441 22735 48801 | 18390 21963 37485 44882 57583 | 15684 25860 32953 37864 58906 |
| 45038 51385 74474 86334 95037 | 53126 55215 77663 83273 94619 | 63549 64893 80756 83905 96456 | 68967 72246 87342 97481 99567 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0701 2002 2704 3104 4044 4886 6491 | 0600 0866 1826 2056 2716 3909 5717 | 1418 2763 3121 5080 5484 6992 7532 | 2155 2628 4101 4331 5447 6384 7918 |
| 8247 8974 9101 | 8239 8344 9334 | 9264 9281 9644 | 8413 8955 9171 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0134 1101 1219 2505 3824 4217 4771 | 0974 2988 3309 4933 4959 4972 7143 | 0814 1161 1424 2067 2221 2522 5508 | 0149 1752 1777 1948 2810 4803 6516 |
| 6894 8098 9294 | 8109 8611 9242 | 5852 7651 8606 | 7260 7619 8680 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0585 1793 2896 4430 6431 7815 8898 | 0136 1689 2946 4560 6038 7473 8913 | 0021 1713 3034 4643 6916 8126 9544 | 0154 1351 3014 4266 5979 7765 9128 |
| 0681 1835 2908 4530 6514 7862 8995 | 0178 1943 3030 4692 6070 7503 8916 | 0102 1746 3054 5011 6919 8149 9593 | 0410 1575 3052 4308 6179 7811 9146 |
| 0723 1909 2975 4602 6783 7935 8997 | 0242 2109 3100 4809 6184 7682 8993 | 0242 1767 3143 5172 6931 8189 9649 | 0516 1596 3135 4447 6741 7909 9205 |
| 0941 2188 3295 4677 6875 7986 9322 | 0700 2264 3120 4858 6211 7698 9038 | 0281 1814 3299 5312 7136 8195 9672 | 0592 1603 3308 4511 6827 8285 9234 |
| 1016 2194 3587 4875 6880 8140 9377 | 0791 2383 3311 4926 6527 7766 9091 | 0468 1819 3430 5766 7265 8202 9742 | 0605 1682 3508 4664 6895 8327 9401 |
| 1128 2206 3834 4906 6975 8175 9500 | 0832 2486 3535 4984 6556 8012 9254 | 0509 1920 3581 6091 7390 8287 9906 | 0693 1756 3618 4722 6966 8349 9465 |
| 1131 2456 3843 4971 7169 8242 9571 | 0852 2671 3576 5046 6574 8052 9305 | 0577 2174 3590 6108 7522 8521 9932 | 0708 1884 3656 4725 7042 8489 9681 |
| 1164 2497 3927 5255 7190 8251 9651 | 0905 2692 3814 5155 6627 8061 9375 | 0768 2176 3639 6125 7564 8554 9972 | 0749 2097 3693 4842 7248 8545 9812 |
| 1213 2576 3944 5262 7209 8316 9838 | 0996 2761 3979 5200 6628 8214 9802 | 0898 2253 3663 6248 7713 8620 9976 | 0819 2125 3733 4896 7305 8665 9862 |
| 1320 2691 4002 5434 7219 8345 9933 | 1318 2765 4032 5254 6664 8358 9998 | 1046 2433 3680 6286 7725 8629 9997 | 1064 2192 3817 4990 7314 8744 9870 |
| 1365 2692 4072 5509 7243 8543 | 1479 2819 4085 5433 6702 8587 | 1064 2438 3813 6367 7914 8750 | 1125 2411 3907 5264 7333 8924 |
| 1384 2729 4200 5927 7302 8679 | 1616 2837 4232 5531 6884 8667 | 1391 2508 4008 6524 7928 8838 | 1139 2414 3980 5285 7392 8925 |
| 1537 2776 4314 5967 7379 8775 | 1638 2860 4369 5626 7090 8772 | 1427 2777 4102 6713 7974 9019 | 1155 2469 4114 5505 7432 9030 |
| 1558 2847 4338 6002 7486 8801 | 1680 2861 4452 5756 7358 8811 | 1555 2873 4455 6738 8028 9109 | 1246 2658 4127 5760 7435 9039 |
| 1564 2892 4385 6282 7563 8882 | 1682 2865 4491 5941 7364 8884 | 1593 2999 4491 6841 8067 9523 | 1327 2727 4202 5773 7678 9079 |

# కాళహస్తి ఆలయ ఇన్‌చార్జిగా కనకదుర్గమ్మ ఇఒ

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాదాయ,ధర్మాదాయ శాఖ అనువ్య బదిలీలను నిర్వహిస్తుంది. ఇటీవల కాళహస్తి ఇవోను బదిలీ చేసింది. ఆయన స్థానంలో నిన్న ఈవోగా వెళ్ళిన అజాద్‌ను దేవాదాయ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఆయన స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి రామారావుకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.అన్నవరం ఇన్‌చార్జీ ఇవోగా రామచంద్రమోహన్‌కు అవకాశం కల్పించింది.

# ఆ ధైర్యం సిఐడికి ఉందా?



**- దేశంలోనే ధనికుడైన సిఎంగా జగన్ ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చాలి**
**- రాష్ట్రప్రజల ముందు వాస్తవాలు బయటపెట్టాలి**
**- ప్రతిపక్షాలపై వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం**
**- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమ ధ్వజం**

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసును విచారిస్తున్న సిఐడి చివరకు ఏమీ తేల్చుకోలేక తెదేపా అందిన విరాళాల సొమ్ములో బొక్కలు వెతికే పనిలో పడిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవాచేశారు. పార్టీకి వచ్చే విరాళాలు వివరాలు ఇవ్వాలని టిడిపి కార్యాలయానికి నోటీసులిచ్చి నట్టే, వివిధ మార్గాల్లో వైకాపాకు వస్తున్న డబ్బుల వివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సిఐడికి ఉందా? అని ప్రశ్నించారు.. జగన్‌రెడ్డి దేశంలోనే ధనికుడైన సిఎంగా ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చి ప్రజల ముందు వాస్తవాలు ఉంచే ధైర్యం సిఐడికి ఉందా అని ప్రశ్నించారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఉమా మీడియాతోమాట్లాడారు.. జగన్ అవినీతి పత్రికలో తప్పుడు రాతలతో ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్ష నేతల్ని తప్పుడు మనుషులుగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఒకఅబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలనే జగన్‌రెడ్డి,వైకాపా ఆలోచనా విధానాన్ని వారి సొంత పత్రి తూచా తప్పకుండా పాటిస్తోందని అన్నారు మరోపక్క సిఐడి విభాగం జగన్ రాజకీయ కక్షసాధింపు కోసం పనిచేసే సంస్థగా దిగజారిపోయిందని ఉమా పేర్కొన్నారు. సిఐడి విభాగం మొన్ననే టిడిపి జాతీయ కార్యాలయానికి నోటీసులు పంపిందని, ఆ నోటీసులో సిఐడి తమకు సంబంధంలేని తాము అడకూడని వివరాలు అడిగిందన్నారు. తెదేపాకు వచ్చే విరాళాల వివరాలు, ఆదాయ వ్యయాలకు సంబంధించిన సమాచారానిన నిబంధల ప్రకారం ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు అందిస్తోందన్నారు. తమ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఇచ్చే వివరాలు, వాస్తవాలు కళ్లముందు కన్పిస్తున్నా కూడా, జగన్‌రెడ్డి అవినీతి పత్రిక కావాలనే తెలుగుదేశంపై బురద జల్లుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన కోట్లాది రూపాయల్ని హవాలా ద్వారా టిడిపి దారిమళ్లించిందని తప్పుడు ప్రచారంచేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్ల 8 నెలలు అవుతోందని, ఇప్పటికీ వాస్తవాలు కనిపెట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తారా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పైనా అవినీతికి పాల్పడలేదని తెలియటంతో చివరకు తెదేపాకు ప్రజల నుంచి వచ్చే విరాళాల సొమ్ముని అవినీతిసొమ్ముగా చూపేందుకు పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. తెదేపాకు వచ్చి విరాళాల విరాలు ఎన్నికల కమిషన్‌కు అందించినట్టే నేడు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. 2014-15లో సభ్యత్వాల ద్వారా టిడిపికి వచ్చిన విరాళం రూ.53 కోట్లు, సభ్యత్వం పొందిన వారు 52, 94,247 మంది ఉన్నా రన్నారు. 2015-16ఆలో ఆన్‌లైన్‌ద్వారా సభ్యత్వం తీసుకునే అవకాశం కల్పిస్తే 1,15,477 మంది సభ్యత్వం పొందా రన్నారు. 20 16-17లో 60,75,031 మంది సభ్యత్వాలు పొందారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సభ్యత్వాలు నమోదు చేశారన్నారు. 2016-17లో సభ్యత్వాల ద్వారా తెలుగుదేశానికి వచ్చిన సొమ్ము అంతా 1300 బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా వచ్చిందన్నారు. తెలు గు దేశం పార్టీకి వచ్చే ప్రతి రూ పాయి, ఖర్చుపెట్టే ప్రతిపైసాకి లెక్క ఉంటుందన్నారు. జగన్‌రెడ్డి లాగా లక్షల కోట్ల ప్రజల సొమ్ముకొట్టేసి, హవాలా మార్గాల్లో విదేశాలకు తరలించి, ఆ సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలు టిడిపి చేయదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు, నేతల ద్వారా వచ్చే విరాళా సొమ్మేకాదు.. కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చుపెట్టామో కూడా చెప్తామన్నారు.కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.100 కోట్ల వరకు బీమా సొమ్ముకింద అందించామని, అదే తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు. జగన్‌రెడ్డి అక్రమార్జన, అతని ఆస్తులు, వైకాపాకు వస్తున్న విరాళాలకు సంబంధించిన వివరాలు నిగ్గేతేల్చి ప్రజలముందు ఉంచే ధైర్యం సిఐడికి,ఆయన పత్రికు ఉందా? అని నిలదీశారు. టిడిపి బాధ్యతగల రాజకీయపార్టీగా ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు, ఇన్‌కంటాక్స్‌కు వివరాలు సమర్పిస్తోందని తెలిపారు.

## ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నరేంద్రపై అక్రమ కేసులు: అచ్చెన్నాయుడు విమర్శ

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా కాంటే వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల జాబితా ఎక్కువగా ఉందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లుగా టిడిపి నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారని అని అన్నారు.. ఇంకా కేసులు పెట్టి ఏం చేస్తారంటూ నిలదీశారు.. పాడిరైతుల ప్రగతికి కృషిచేసే నరేంద్ర రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. సంగం డెయిరీని ఆక్రమించు కోవాలని ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసిం దన్నారు. అది ఫలించకపోవటంతోనే దింపుడు కళ్లం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

## టిడిపి-జనసేన ఆధ్వర్యంలో నేడు, రేపు రోడ్లపై నిరసనలు

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్తితిపై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో పార్టీల శ్రేణులు రోడ్లపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.. ఈకార్యక్రమంలో టిడిపి-జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇరుపార్టీలు పిలుపునిచ్చాయి.

# తిరుమల సమాచారం

## పుష్పయాగానికి నేడు అంకురార్పణ

### - రేపు పుష్పయాగం, ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మయలప్పస్వామికి ఆదివారం (రేపు)మధ్యాహ్నాం పుష్పయాగమహోత్సవం జరగనుంది. ఇందుకు నేటి (శనివారం)రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు అనంతరం దేవదేవుడు శ్రీనివాసుడి ఉత్సవమూర్తులకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీ. 19వతేదీ ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు రెండవ అర్చన,రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్స వర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణోత్స వమండపంకు వేంచేపు చేసి అక్కడ పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నాం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు పలు రకాల సువాసనల పుష్పాలు, పత్రాలతో వేడుకగా శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం స్వామివారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఆదివారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి.

### 2024 జనవరి 14 నుండి 22వరకు

## హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం

### - ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థంవిశ్వశాంతి కోరుతూ 2024 జనవరి 14 నుండి 22వరకు హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పం చేపట్టినట్లు ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ తెలిపారు. ఇందుకు టిటిడి సహకారం కూడా అందిస్తుండటం శుభకర మన్నారు. తిరుమల అంజనాద్రిపై ఆంజనేయుడు జన్మించాడని పురాణాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా తెలియజేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పంవ్రతం విజయవంతం కావాలని కోరుతూ కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం నాగులచవితి పర్వదినం సందర్భంగా దర్శించు కుని ఆశీస్సులందుకోవడం జరిగిం దన్నారు. తనతో బాటు ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సీతారా మాంజనేయులు, విహెచ్‌పి ప్రతినిధి రాఘ వులు సహకారం మరింతగా విజయ వంతంగా ఉంటుం దన్నారు. త్వరలోనే మహా యజ్ఞం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఇటీవలే దివ్యదీపావళి పేరుతో అయోధ్యలో 24లక్షల దీపాలు వెలిగించడం జరిగిందన్నారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో ఇదోక భాగమన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ముగ్గురూ కలసి శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం ఇరువురు న్యాయ మూర్తులు కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి విశ్వనాథన్, మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ డి.వెంకటరమణ ఉదయం వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నాగులచవితి పర్వదినాన పెద్దశేషునిపై శ్రీమన్నారాయణుడు



**తిరుమల,నవంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో దీపావళి పర్వదినం తరువాత నాల్గవరోజు విశేషమైన నాగులచవితి పర్వదినాన ...శుక్రవారం సాయంత్రం మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలం కృతుడ్నిచేసి మాఢవీధుల్లో ఊరేగించారు. చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ నందకిశోర్, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## 'జగన్మోహనం అభివృద్ధి పథం'లో ఎపి పుస్తకావిష్కరణ

**సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త :** జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ పుస్తకాన్ని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి చాంబర్‌లో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు.అతిపిన్న వయస్సులో ముఖ్యమంత్రిగా ఏపిలో పేదరిక నిర్మూలన,విద్య,వైద్యం సంక్షేమం కార్యక్రమాలపై ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాడికొండ వేణుగోపాలరెడ్డి రచించటంపై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శవంతంగా ఉండడం ఇలాంటి విషయాలు భావితరాలకు తెలియజేయడం మంచిదని వివరించారు.

# ఒక దొంగకి టిటిడి పగ్గాలా?


### ధర్మారెడ్డి ఛాలెంజ్‌ని స్వీకరిస్తున్నా - ఆనం వెంకటరమణారెడ్డి



**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని అలాంటి వ్యక్తికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే ఆయనని ఆ పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు.. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చల్లా కొండయ్య కమిషన్ నిర్ణయాలను ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదించిందని, రాజశేఖర్‌రెడ్డి సీం అయిన తరువాత టైటిఫిల్‌లో ధర్మారెడ్డి వోఎస్‌డిగా నియమితులైయ్యారన్నారు. జగన్ సీఎం అయిన తరువాత కొత్తపోస్టు సృష్టించి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారని తెలిపారు. వైఎస్ కుటుంబం కోసం ఢిల్లీలో చక్రం తిప్పే ధర్మారెడ్డికి తిరుమలలో ఉద్యోగం ఇచ్చారని విమర్శించాడు. 1987 చట్ట ప్రకారం ఈవో, జేఈవో ఉండగా అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్‌ను ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించాడు. దీనికి అసెంబ్లీ ఆమోదం ఉందాని, లేదు కాబట్టే ఆయన ఒక డమ్మీ అని వ్యాఖ్యానించాడు. రక్షణశాఖ ఎస్టేట్ ఆఫీస్ అయిన ధర్మారెడ్డి తనస్థాయి ప్రిన్సిపల్ సెక్రెటరీ అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తహశీల్దారు, ఆర్డీవోగా కూడా పనిచేయని ధర్మారెడ్డికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసే అర్హత లేదన్నారు. రూ.4వేల కోట్లు ఉన్న టీటీడీకి తిరుమల బడ్జెట్‌కు ఇండియన్ ఆడిట్ ఆకౌంట్స్ ఆఫీసర్‌గా అధికారిగా చంద్రబాబు వేశారని, ఐఏఎస్ అధికారి ఉంటే దేవస్థానం డబ్బులు దొంగిలించడానికి వీలుండదు కాబట్టి ఒక చార్టెడ్ అకౌంట్‌గా ఉన్న ఆఫీస్‌ను ఛీప్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించారని ఆయన పేర్కొన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ధర్మారెడ్డికి సంబంధం ఉందని వెంకటరమణారెడ్డి ఆరోపించారు. స్వయాన వివేకా కూతురే ఆ విషయం వెల్లడించిందన్నారు. సెంట్రల్ సర్వీసెస్‌లో ఉన్న ధర్మారెడ్డికి ఢిల్లీలో వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో ఏమి పనని ఆయన ప్రశ్నించాడు. ప్లేస్ ఎప్పుడైనా ఎక్కడైనా ధర్మారెడ్డి చేసిన ఛాలెంజ్‌కి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. త్వరలో వీఆర్‌ఎస్ తీసుకుని ధర్మారెడ్డి నంద్యాల ఎంపి స్థానం నుండి బరిలో నిలుస్తానని మండిపడ్డాడు. వెంకటేశ్వరస్వామిని చూసి ప్రేమతో కానుకలు చెల్లిస్తుంటే తనను చూసి పెట్టుబడులు వస్తున్నాయి అని అనడం సిగ్గుచేటన్నారు. నాలుగేళ్ళలో రూ.16వేలకోట్లు ఇష్టానుసారం చెక్కులు రాసుకున్నారని ఆనం ఆరోపించాడు. ప్రతి లెక్క తేల్చుతామని, చంద్రబాబు తిరుమల కోసం నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేశారు. తిరుమలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై విచారణ జరగాలని ఢిల్లీలో జగన్‌కి బ్రోకర్ పనిచేస్తున్న ధర్మారెడ్డిని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో ఆయనతోపాటు సికిందర్‌రెడ్డి ఉన్నారు.

## దేవుని దర్శనానికి వచ్చా రాజకీయాలు మాట్లాడను

### - మంత్రి అంబటి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రజలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. తన వారితో కలసి అంబటి శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో దేవుని చెంత రాజకీయాలు పై ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, మాట్లాడనని చెప్పారు.

# ముదిరిన మూఢనమ్మకం

**- ప్రాతివత్యం నిరూపణ కోసం మరిగే నూనెలో చెయ్యి పెట్టాలని హుకుం**
**- సమాచారం తెలిసి అడ్డుకొన్న అధికారులు**
**- చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో సంఘటన**



మహిళ ప్రాతివత్యం నిరూపించుకోవడానికి మట్టి కుండలో సలసల కాగుతున్న నూనె.

**చిత్తూరు(పూతలపట్టు), నవంబర్ 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనెపల్లి ఎస్టీ కాలనీలో మూఢనమ్మకం జడలు విప్పి నాట్యం చేసింది. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగి మనిషి అంతరిక్షం వైపు దూసుకెళ్తున్నప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మూఢ అచారాలతో పంచాయతీలు చేసి బాధితులకు కఠిన శిక్షలు అమలు చేస్తుండటం ఆందోళన కల్గిస్తుంది. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనేపల్లి ఎస్టీ కాలనీలో గంగయ్య(52), గంగమ్మ(47)లు భార్యభర్తలు. గత కొంతకాలంగా గంగయ్యకు భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడింది. భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడటంతో తరచు భర్త గంగయ్య ఆమెను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో తమ కాలనీలో ప్రాతివత్య నిరూపణ కోసం అనాది నుండి ఒక ఆచారం వుండటంతో అది అమలు చేసి గంగమ్మ ప్రాతివత్యం నిరూపించుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఆ ఆచారం ప్రకారం సరికొత్త కుండ తీసుకొని దానికి కుంకుమ పూసి పూలు చుట్టి పాత్రలో నూనె పోసి ఆ నూనెను పొయ్యి మీద పెట్టి సలసల మరగించారు. ఆపై మరిగిన నూనెలో గంగమ్మ చేతులు వుంచి ప్రాతివత్యం నిరూపించుకోవాలని ఆజ్ఞాపించారు. ఈ మేరకు మరిగిన నూనెలో చెయి పెట్టిన అనతరం ఎలాంటి గాయాలు ఏర్పడకపోతే ప్రాతివత్యం నిరూపణ అయినట్లు, గాయాలు ఏర్పడితే ప్రాతివత్యం లేనట్లు అక్కడి మూఢనమ్మకం. అప్పటికే భార్య గంగమ్మ తన ప్రాతివత్యంను నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ పరిస్థితుల్లో తేనేపల్లి ఎస్టీ కాలనీలో ఇలాంటి సంఘటన జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి హుటాహుటిగా బయలుదేరి వెళ్ళారు. అధికారులు సంఘటనా స్థలంకు వెళ్ళే సమయానికి భార్య గంగమ్మ గ్రామస్తుల ఎదుట తన ప్రాతివత్యం నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. అప్పటికే అక్కడికి చేరుకొన్న ఎంపిడిఓ గౌరి ఈ ఘటనను అడ్డుకొని గంగమ్మ మరిగే నూనెలో చేతులు పెట్టకుండా చేశారు. ఈ ఘటనపై పంచాయతీ చేసిన పెద్దలపై ఎంపిడిఓ విరుచుకుపడ్డారు.

## షణ్ముఖా..వేలాయుధా! నేడు సుబ్రహ్మణ్యషష్ఠి

**శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త** మురుగా..షణ్ముఖా..వేలాయుధా..వడివేలా..అప్పనే..కార్తీకేయ..చెంగల్వరాయ..తిరుత్తణి వాసా..హారోంహరా ఇవన్నీ సుబ్రహ్మణ్యస్వామిని భక్తులుపిలిచే పేర్లు. ప్రతి ఏడాది ఆడికృత్తిక మహోత్సవాలను ఎంతో అంగరంగవైభవంగా నిర్వహి స్తుంటారు. ఈనేపథ్యంలో ప్రసిద్ధపుణ్య క్షేత్రమైన తిరుత్తణితో పాటు, సుబ్రహ్మణ్యస్వామి వెలసిన ఆలయాల్లో ప్రత్యేకపూజలు, వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే శనివారం(నేడు) సుబ్రహ్మణ్యషష్ఠి దీన్నే స్కంధ షష్ఠి అని కూడా అంటారు. సుబ్రహ్మణ్య స్వామి జన్మవృత్తాంతం ఓఅద్భుతఘట్టం. తారకాసురుడు మహారాక్షసుడు. ముల్లోకాలతో పాటు వాటిని ఏలే ఆదీశులను ముప్పతిప్పలు పెడుతుంటాడు. బ్రహ్మదేవుడిని మెప్పించి, పరమశివుడి వీర్యోద్భవుడి చేతిలో తప్ప తమకు మరెవరితోను చావులేదన్న వరం పొందుతాడు. పరమేశ్వరుడు ఐహిక వాంఛలకు అతీతుడు. అంటివాడు..రమించడం ఏమిటి, స్ఖలించడం ఏమిటి అది సాధ్యపడనంతకాలం తన మరణమూ అసాధ్యమేనని తారకాసురుడు అనుకుంటాడు. దేవతలు మాత్రం ఎన్నిరోజులు తాము తారకాసురుడి హింసను భరిస్తామని ఆవేదన చెందుతామని శివునికి మొరపెట్టుకుంటామని వెళ్లారు. అప్పటికి స్వామి.. పార్వతీదేవితో ప్రణయలాస్యంలో ఉన్నాడు. స్వామివారి నుంచి వెలువడిన తేజస్సు అమ్మవారిలో విలీనం కావడానికి సిద్ధం అవుతుండడంతో దేవతల రాకతో శివలాస్యం ఆగిపోయింది. తేజో ప్రస్థానమూ ఆగిపోయింది. దీంతో అమ్మవారు పార్వతీదేవికి తీవ్ర కోపం వచ్చింది. మా ఇద్దరికీ ఆటంకం కలిగించారు కాబట్టి మీకూ సంతానభాగ్యం ఉండదు..గాక అంటూ దేవతల్ని శపించింది. మరి, ఆ తేజోరాశి పరిస్థితి ఏమిటి? అగ్నిదేవుడు ఎంతోకాలం భరించలేకపోయాడు. భూమాత తట్టుకోలేక పోయింది. గంగాదేవి కూడా తన వల్లకాదంటూ కైలాసంలోని శరవణము అనే రెల్లుపొదల తటాకంలో వదిలిపెట్టింది. మార్గశిర శుద్ధషష్ఠి నాడు..అందులోంచి ఓబాలుడు ఉద్భవించాడు. శరవణ తటాకంలో పుట్టాడు కాబట్టి, శరవణభవుడన్న పేరొచ్చింది.

## నేడు విద్యుత్ వినియోగదారుల అదాలత్

సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త : నేడు రాయపూడిలోని విద్యుత్ భవన్ నందు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌డిఎ సర్కిల్ ఎస్ఇ పి.విజయ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయవాడ సిఆర్‌జెఎఫ్ ఛైర్మన్ రిటైర్డు జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఎస్ఈ తెలిపారు.మరి ముఖ్యంగా వినియోగదారులకు విద్యుత్ వినియోగం, ఇబ్బందులు పరిష్కారాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కావున విజయవాడ సర్కిల్ పరిధిలోని వినియోగదారులు పాల్గొని తమ ఫిర్యాదులు నమోదు చేసుకొని పరిష్కారాలు పొందవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. నేడు అనగా ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## తిరుమలలో రాజకీయాలు మాట్లాడను

### - మాజీ మంత్రి సుజనాచౌదరి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గురించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, తిరుమలలో రాజకీయం మాట్లాడనని బిజెపి మాజీ కేంద్రమంత్రి సుజనాచౌదరి అన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నానన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.

## దివ్యరథంపై పద్మావతి దేవేరి

### - సకలదేవతా పరివారాలతో విహారం

**తిరుపతి,,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుచానూరులో వేంకటేశ్వరుని దేవేరి పద్మావతిదేవికిజరుగుతున్న కార్తీక బ్రహ్మో త్సవాల్లో శుక్రవారం ఉదయం దివ్యరథంపై భక్తులను కటాక్షించారు.ఎనిమిదవ రోజు రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయం ముందుకు వేంచేపు చేశారు. ఇక్కడ వేద మంత్రోచ్చరణల నడుమ అమ్మవారిని బంగారు గొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింప జేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయ నాలుగుమాఢవీధుల్లో సాగింది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.36/VMC/CDB/2023-24, Dt: 17-11-2023
GGMP, Roads, Drains, Steps, RCC, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing Sewerage Line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, Greenery, RFP for Appointment of Agency/Company for O & M of Public Toilets and Community Toilets in Different places (30 Nos) (offline) (Total 87 works) - Est Amount 11301.52 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp
Sd/- For COMMISSIONER

18-11Pg4 :Layout 1 1/1/02 5:45 AM Page 1



వార్త

ప్రకృతిని కాపీ కొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్


# యువజన సంక్షేమమా! సంక్షోభమా?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో? ఏది చెడో? గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందించాలి. అందుకు విద్యా బోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు వారు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు వారు రాజబిడ్డలని, రాజరిక ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.మన పురాణ ఇతిహాసాలను గమనించినా రాజపుత్రులందరూ విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు వెళ్లినవారే. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన విద్యావిధానంలో కూడా సమగ్రమైన మార్పులు వచ్చాయి. కానీ విద్యాబోధన వసతులు, పరిసరాల్లో మాత్రం వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. అది రానురాను పెరిగిపోతున్నది. లక్ష్మీపుత్రులు చదువుకునే విద్యాలయాలు వేరు, నిరుపేదల పిల్లలు అభ్యసించే బోధనాలయాలు వేరు. ఈ రెండుచోట్ల పరిసరాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లోని విద్యాలయాలు వక్రమార్గాలు పట్టడానికి అనేక అవకాశాలు కన్పిస్తున్నాయి. అందుకే ఎంతోమంది యువకులు పెడమార్గం పడుతున్నారు. ముఖ్యంగా పాశ్చాత్య మోజు లోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను మన సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననే కలవరం కలగక తప్పదు. దేశవ్యాప్తంగా పరిశీలించినా రోడ్లపై విద్యార్థులు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలతో దాడులు చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. కత్తిపోట్లకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా టీవీల్లో చూస్తుంటే మన సమాజం ఎటువైపుపోతున్నది? ఎటు దారితీస్తున్నది? అన్న ప్రశ్న ఉదయించకతప్పదు. వెలుగు చూసిన సంఘటనలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఆ చర్యలు కూడా ఈ సంస్కృతిని ఆపలేకపోతున్నాయి. ఇక మత్తులో కొందరు యువతీయువకులు చేస్తున్న విన్యాసాలు జుగుప్సాకరంగా మారుతున్నాయి. రేవ్‌పార్టీల పేరుతో జరుగుతున్న ఈ తతంగం పోలీసులకు తెలియందికాదు. అప్పుడప్పుడు పోలీసుల దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. కేసులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అయినా ఇవేమీ ఆగడం లేదు. ముఖ్యంగా రేవ్ పార్టీల్లో నృత్యాలపేరుతో వేసే వెకిలి చేష్టలు వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్టగా చెప్పొచ్చు. నగరాల్లో ముఖ్యంగా హైదరాబాద్ లాంటి రాజధాని కేంద్రాల్లో బైక్ రేసులకు అంతే లేకుండాపోతున్నది. ఇందులో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అవి ప్రమాదాలుగా సృష్టించి కేసులు మూసివేయించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. యువతే జాతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి భవిష్యత్ నిర్దేతలు. యువజనుల శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ యువత దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. మరోకపక్క యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో ఉన్న యువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లోని యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలుగా వెళ్లలేక పరిస్థితుల ప్రభావంతో ఒకవేళ వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. కొద్దో గొప్పో మేధశక్తిఉంది. పనిచేయాలనే ఉత్సాహం, తపన ఉంది. సంఘంలో తమకు ఒక గౌరవం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక మార్గాలు కానరాక నిరుత్సాహంతో, అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు ఉపాధికోసం స్వదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామనే విషయం తెలిసి కూడా యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ సేవలు అందించేందుకు ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో మనదేశం నుంచి వెళుతున్నవారే అధిక శాతంలో ఉన్నారు. అందులోనూ తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇక యువజన సంక్షేమం కోసం పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం అంటూ ఈ పథకాలకు తూట్లుపొడుస్తున్నాయి. ఫలితంగా నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరకుండా డబ్బు పలుకుబడి ఉన్నవారికో లేక కొందరు రాజకీయ నాయకుల అనుచరులకో ఇవి చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ నిరాశానిస్పృహల్లో పడిన యువకులు ఇతర మార్గాలవైపు అడుగులు వేస్తున్నారు. సమాజంపై ప్రేమ,అభిమానం ఉన్న యువకులే అసంతృప్తి, ఆవేదన, పగ,ద్వేషంతో రగిలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి. ఇందుకు ప్రధానంగా పాలకుల వైఖరిలో మార్పురావాలి.



రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.


గోల్డ్‌స్మిత్



యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.

అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### పథకాల వల్ల ప్రయోజనం శూన్యం

దసరా పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ సంస్థ ఆయా తేదీల్లో ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతులంటూ ప్రకటన ఇచ్చింది. సెప్టెంబరులో కూడా ఇలాగే ప్రకటించినా నగదు బహుమతులు ఇంతవరకు అందించలేదు. దీనివల్ల ఆర్టీసీకి వచ్చే అదనపు లాభం ఏమిటో తెలియదు. ఇలాంటి లాటరీలు ప్రవేశపెట్టుటకు బదులు ఆర్టీసీ బస్సులను ప్రయాణఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలకు నడపడానికి కృషి చేస్తే బాగుంటుంది. ఆర్టీసీ సంస్థసేవాభావాన్ని మరిచిపోయిలాభాపేక్షతో కార్పొరేట్ సంస్థగా మారిపోయింది. దీంతో ముఖ్యంగా గ్రామీణ ప్రయాణికులు ప్రైవేట్‌వాహనాల్లో ప్రయాణిస్తూ అధికఛార్జీలు చెల్లిస్తున్నారు. ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ప్రాథమిక బాధ్యతగా భావించాలి.ఇలాంటి లక్కీలాటరీ పథకాలవల్ల ప్రయోజనం ఉండదు.

-జి.అశోక్, గోదూరు, కరీంనగర్‌జిల్లా

### హిందూధర్మంపై డిగ్రీ కోర్సు!

హిందూ ధర్మంపై డిగ్రీకోర్సు ప్రతి విశ్వవిద్యాలయం నెలకొల్పాలి. చాలా ఆసక్తికరమైన విషయాలు హిందూ ధర్మంపై ఉన్నాయి. వేదాలు, ఉపనిషత్తులు,రామాయణం, భారతం, పురాణ ఇతిహాసాలు, సూక్తులు ఇలా హిందూధర్మంపై ఉన్నాయి. వాటిని ఇష్టం అయిన వారికి చేరువ చేయాలి. అలాగే హిందూ ధర్మంపై ప్రొఫెసర్లను అసోసియేట్‌ప్రొఫెసర్లను యూనివర్సిటీ స్థాయిలో నియమించాలి. హిందూధర్మం డిగ్రీ కోర్సు చదివిన వారికే పూజారులుగా,ఆలయ సిబ్బందిగా నియమించాలి. వేషధారణ చేసి కొన్ని శ్లోకాలు కంఠస్తం చేసిన వారికి కాదు.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

### ఎన్నెన్నో ఎన్నికల హామీలు

ఎన్నికల సమయంలో మాత్రమే ఢిల్లీలో ఉండే నాయకులు సైతం గల్లీల్లో గస్తీ గా తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారు. ప్రజలు అడిగే పనులకు నాయకులు నీటి మూటల వలె అమలుకాని అసాధ్యం అయ్యే హామీలను కూడా ఇస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పనులకు కూడా హామీలు ఇస్తూ,ప్రజలను నమ్మిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎవరు అడగరు ఎవరూ కనబడరు. తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఇదే హామీల వర్షం. గ్రామాలలో మౌలిక వసతులను కూడా పరిశీలించలేని నాయకులు నానతంటాలు పడుతూ ఓట్ల ఘట్టంపూర్తి చేసుకుంటున్నారు. ఎన్నికలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్ర ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు.ఆర్టీసీబస్సును కదిలే దేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన సహకారం ఎంతో ఉంది.అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒకవేతన ఒప్పందాన్ని సైతంనష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతిఒక్కరు 20శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగితా ప్రభుత్వ ఉద్యోగులకంటే అనేక పారామీటర్లలోఎంతో ముందడుగులో ఉంటూ,ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నా బోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు. నేడు రవాణా రంగంలో యేటా 16 శాతంకొత్త బస్సులు డిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-కె.అంజనేయులు, నల్గొండజిల్లా

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి.వృద్ధులకునిత్యావసరాలు తీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-ఎన్.సాయిరాం, నల్గొండ

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈ పాలల్లోప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులు విక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాలకొరకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఇసి'ని ఉత్సవ విగ్రహంగా మార్చొద్దు

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకుఅతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకపాత్ర వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్ (ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసేవిధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. సాధ్యమైనంతవరకు తమకు విధేయులుగా, తమ మాటను ఆదేశంగా భావించి తూ.చ తప్పకుండా అమలు చేసే అధికారులను ఎన్నికల కమిషన్‌లో నియమించేందుకు ప్రయత్నాలు ఏనాటి నుంచో ఆరంభమైనాయి. అధికారంలో ఉన్న పెద్దలు సిబిఐ, ఐటి, లాంటి దర్యాప్తు సంస్థలను తమ పనిముట్లుగా మార్చుకొనేందుకు వెనుకాడని కేంద్రపెద్దలు ఇసిని అదే మార్గంలో నడిపించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతూనేఉన్నారు. ఈ యేడాది మళ్లీ అలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పొచ్చు. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడితగల వారిదే బర్రెఅన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం,పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి.దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపు లేకుండాపోతున్నది.డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో అవీఇవి కాకపోతే భయపెట్టో, బతిమాలో ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు.అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకొనేందుకో, వ్యాపారాలను విస్తరించేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలుంటాయని భావనతో ఇలా రకరకాల ఆలోచనలు, ప్రణాళికలతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థికబలం లేని వారికి ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో ఉన్న కులబలమెంత? ఏమేరకు నిధులు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఎంత? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించివాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది. అధికారం,పదవులు లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న ఆ మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్టు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులను విస్తుపోయేలా చేస్తున్నాయి.ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో వెదజల్లుతున్న డబ్బు, ఏరులాపారిస్తున్న మద్యం, కానుకలకు అంతేలేకుండా పోతున్నది. పట్టుబడుతున్నది కూడా తక్కువేమీ కాదు. మొన్న అక్టోబరు నాటికే ఐదురాష్ట్రాల్లో 1,021 కోట్ల రూపాయల విలువైనమద్యం, మాదకద్రవ్యాలు, బంగారం, వెండి, అక్రమ నగదు పట్టుబడినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ బుధవారం ప్రకటించారు. 2021లో ఈ ఐదురాష్ట్రాల్లో రూ.322 కోట్లు, 2022లో రూ. 347 కోట్లు పట్టుబడ్డాయి. ఈసారి ఇప్పటికే మూడింతలు పెరిగిపోయాయి. మొన్న మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లో జరిగిన తనిఖీల్లో ఒకేచోట ఐదున్నర కోట్లకుపైగా పట్టుబడింది. ఇప్పటికే తెలంగాణలో రూ.577 కోట్లకు చేరిందని ఎలక్షన్ కమిషనర్ ప్రకటించింది. ఎక్కడ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఎంతపెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నారో, మద్యం ఏమేరకు అందిస్తున్నారో బహిరంగ రహస్యమే. మద్యంసేవించి వాహనం నడిపితే కేసులు, శిక్షలు,మత్తులో ఆఫీసులకు వస్తే నేరం, కానీ మద్యం పీకలవరకు తాగి తూలుతూ పోలింగ్ బూత్‌లోకి వచ్చి ఎవరికి ఓటు వేస్తున్నాడో తెలియని మత్తులో అక్కడే పడిపోయినా నేరం కాదు. మద్యం సేవించి పూర్తి మైకంలో ఉన్న వ్యక్తులను పోలింగ్ బూత్‌ల్లోకి

## ఒక్క మాట

ఎందుకు నిషేధించలేకపోతున్నారు? ఇక నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించడంతో హింసకు హద్దే లేకుండాపోతున్నది. అది క్రమేణా పెరిగిపోతున్నది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం,డబ్బు పంపిణీ చేయకుండా చట్టాలు లేవా?అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి.తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది.చట్టాలు లేకకాదు, చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదునుపెట్టాలనే డిమాండ్ చాలా కాలంగానే ఉంది.అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? అనే ప్రశ్న ఉదయించకతప్పదు. వాస్తవంగా పరిశీలిస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే, పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఎలా ప్రచారం చేయాలి?ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఆ నియమావళి ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గంలో అభ్యర్థి మొత్తం ఖర్చు నలభైలక్షల రూపాయలకు మించకూడదు. ఇలాంటి నిబంధనలు ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నారు.ఇది బహిరంగరహస్యమే. వాస్తవంగా ఈ నియమావళి, నిబంధనలు చాలా కాలంపాటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూ లేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి, నిబంధనలున్నాయని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు చూపించారు.ఇసి స్వయం ప్రతిపత్తి, సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు పగటిపూటే కలలు తెప్పించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, మైకుల్లో ఇష్టానుసారంగా ప్రచారం చేయాలనుకున్నా వెనుకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచో కనిపెట్టి చర్యలకు ఒడిగడుతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరులకు కూడా నెలకొనే పరిస్థితులు తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికార గణం ఏమాత్రం వెనుకంజ వేయలేదు.అందుకే ఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసిని త్రిసభ్య కమిషన్‌గా ఒకవ్యూహం ప్రకారం మార్చారని వాదనను తోసిపుచ్చలేం. గత యేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు జాతీయ కొలీజియం అనేవ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని, అటువంటి ప్రధాన ఎన్నికల కమిషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ ఇప్పుడు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకాల ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును మొన్న ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి, ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఉపయోగపడు తుందని వెల్లుబుకే విమర్శలను కొట్టివేయలేం. కేంద్ర పెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియమించే ప్రతిపాదన ఏమాత్రం సమంజసం కాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది. ●

# ప్రలోభాలకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల పండుగ వచ్చిందంటే ఎక్కడ చూసినా సందడే! ఓటర్లకు ఎక్కడలేని గౌరవ మర్యాదలు ఇస్తారు. ప్రజలు తమనుతాము పాలించుకునే గొప్ప అవకాశం ఒక్క ప్రజాస్వామ్యంలోనే ఉంది. అంతటి శక్తివంతమైన ఓటు అనేఅస్త్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. లేకుంటే అంతకు మించిన అపరాధం మరొకటి లేదు. ప్రజాస్వామ్యదేశంలో ఇదే అన్ని మతాలసారాంశం. అన్ని వర్గాల ప్రజలు, తమ ప్రార్థనా మందిరాలకు వెళ్లి తమకు, తమ కుటుంబ సభ్యులకో ఉద్యోగాలు రావాలనో, మెరుగైన వైద్యం అందాలనో కష్టాలు తీరాలనో కోరికలు కోరుకుంటారు. ఇవన్నీ సాధించుకోవడానికి లౌకిక రాజ్యంలో ప్రజాస్వామ్యం వ్యవస్థలో బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికి సమాన విలువనిచ్చే 'ఓటు' హక్కును కల్పించారు. దాన్నిసరిగ్గా వాడుకుంటే మంచి నాయకులు అసెంబ్లీకి వెళ్తారు.ప్రజాసమస్యలు పరిష్కరిస్తారు. ఇంత చక్కటి అవకాశం వినియోగించుకోవాలని అన్ని మతగ్రంథాల సారాంశం కూడా. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇన్నాళ్లు కాలు కింద పెట్టని నాయకులు ఎసి గదులు, బంగ్లాలు, అట్టహాసాలు వదిలి గల్లి గల్లి తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు దండాలు పెడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఉన్న విలువ అలాంటిది. కానీ కొందరు పోలింగ్ అంటే అయిష్టత చూపుతుంటారు. ఆ రోజు వేతనంతో కూడిన సెలవు దినం కావడంతో ఇంట్లో కాలక్షేపం చేస్తూ ఉంటారు. మరికొందరు యువత ఓటింగ్ కంటే క్రికెట్ ఆటపై ఆసక్తి కనబరుస్తారు. కానీ ఈసారి మాత్రం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం యువత తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఈ నెల 30వ తేదీన పోలింగ్ రోజు ఎన్ని పనులు ఉన్నా తప్పనిసరిగా ముందుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలంటున్నారు. ఎన్నికల సంఘంతోపాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఓటు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒక వైపు రాజకీయ పార్టీలు ఓటర్ను ఎన్నో విధాలుగా ప్రలోభపెట్టి



ఓట్లు పొందడానికి నానా ఎత్తులేస్తుంటారు. ఆ భ్రమలో పడకుండా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యదేశంలో ప్రతి ఒక్కరిపై ఉంది. అలాగే ఫోర్త్ ఎస్టేట్ ప్రచార, ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఆధునిక టెక్నాలజీలోని సామాజిక మాధ్యమాలతోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి పార్టీలు అనేకమార్గాలు ఎంచుకుంటున్నాయి. వీటి భ్రమలో పడకుండా ఇక్కడే ప్రతిఒక్క ఓటరు చైతన్యంతో ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి ఓటును తప్పనిసరిగా పోలింగ్ కేంద్రం దాకా వెళ్లి వందశాతం ఓట్లను వేస్తూ ప్రజల అవసరాలు తీర్చే నైతిక విలువలతో కూడిన వ్యక్తులను వారికి నచ్చిన వారికి వేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బోనాలు,బతుకమ్మ, పాటలనుకూడా బాణీలు మార్చి ప్రచారానికి వాడుకుంటున్నారు. ఇలా గ్రామాలు, పట్టణాల్లో మంగళవాయిద్యాలు, డప్పుచప్పుళ్లు,బోనాలు,బతుకమ్మలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాల కళారూపాలు ఆటపాటలతో ఆకర్షిస్తూ పార్టీల అధినేతలు బహిరంగసభల్లో జన సమీకరణకు కూడా ఇవి కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అలాగే సినిమా మాధ్యమం ప్రజలను అత్యంత ఉత్తేజితపరిచే సాధనం. వీటిలో కూడా సందేశాత్మక చిత్రాలుంటాయి. అందులోని పాత్రలు చెప్పే మాటలు,డైలాగ్స్ తూటాల్లా దూసుకుపోతాయి. అలా కొన్ని చిత్రాలు ఓటు విలువ గురించి ప్రజాస్వామ్య విలువలు మనసుకు హత్తుకునేలా ఉంటాయి.ఎన్నికల్లో విలువలు నిజమైన నాయకుడి వల్ల దేశానికి, సమాజానికి కలిగే ప్రయోజనం ఇలా ఎన్నో సందేశాత్మక చిత్రాలు ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా వచ్చాయి. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వం సాధించాలని రాజ్యాంగ లక్ష్యం. రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే దానికోసం పోరాడే వారికి చైతన్యవంతులై ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. అలా ఈ ఎన్నికల్లో ఓటు విలువని తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. ●

# జంతు సంరక్షణ మన సామాజిక బాధ్యత

రామకిష్టయ్య సంగనభట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదీన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణకొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు ఐదు మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటిమీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్దపులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్దపులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్ద అన్నిరకాల జంతువులు ఉండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి అయి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మనదేశంలో రాయల్‌బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి ఫెలిడే కుటుంబానికి చెందినది. భారతదేశం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం.



వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా ఉండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరవైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయడానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు ఉన్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు ఉన్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయడం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవడం రాచరికానికి హోదాగా భావించేవారు.జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీద, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయా దేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వేటగాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరం లెక్కల ప్రకారం 3,200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్దసైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి ఉంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నోరకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలనే పులుల సంరక్షణ చాలా అవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కీ, భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచవ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411ఉన్న వీటి సంఖ్య,2010లో 1,706గా ఉన్న పులులసంఖ్య 2014నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకుపైగా పెరిగింది. ఎపిలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. ●

18-11Pg5:Layout 1 1/1/02 5:48 AM Page 1



# గాజాలో అల్-షిఫా ఆస్పత్రి కింద సొరంగం కనిపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం



గాజా, నవంబరు 17: గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్-షిఫాకింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలను శుక్రవారం విడుదల చేసింది.'ఆస్పత్రిలోని హమాస్ సొరంగం నెట్‌వర్క్‌ను గుర్తించాం' అని ఇజ్రాయెల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ దేశ ప్రత్యేక దళాలు బుధవారం తెల్లవారు జామున తొలిసారి అల్-షిఫా ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టాయి. ఆ తర్వాత ఎమ్మారై గదిలో భారీగా ఆయుధాలను గుర్తించాయి. తర్వాత శుక్రవారం సొరంగాన్ని కనుగొన్నారు. ఈ సొరంగం మూతను హమాస్ దళాలు కాంక్రీట్‌తో సీల్ చేసినట్లు ఉంది. దీనికి వెళ్తున పైపులు, కేబుల్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు అక్కడ ఆయుధాలు దాచిన ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఓ ఉచ్చును అమర్చిన కారును అడ్డం పెట్టినట్లు తాము గుర్తించామన్నారు. ఇక తమ ఇంజినీర్లు టన్నెల్ నెట్‌వర్క్‌ను బయటపెట్టడానికి తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.

**బందీలను అల్-షిఫాలో ఉంచినట్లు ఆధారాలు : ప్రధాని నెతన్యాహు:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసిన బందీలను అల్-షిఫా ఆస్పత్రిలో ఉంచినట్లు తమ వద్ద బలమైన సంకేతాలున్నాయని ఆ దేశ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. తమ సైన్యం దానిపై ఆపరేషన్ మొదలుపెట్టడంతో ప్రస్తుతానికి వారిని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారని పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటి వరకూ హమాస్ అక్కడ కార్యకలాపాలు నిర్వహించిందన్నారు. ఆ వైద్యశాలలోకి తమ దళాలు అడుగుపెట్టడానికి అదే ప్రధాన కారణమని ఆయన అన్నారు. బందీలకు సంబంధించి తమ ప్రభుత్వం వద్ద కీలకమైన నిఘా సమాచారం ఉందని ఆ వివరాలను తాము బహిర్గతం చేయలేమని పేర్కొన్నారు. తమ బలగాలు ఆస్పత్రిలో కచ్చితమైన లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నాయని అన్నారు.

హమాస్‌తో కాల్పులు విరమణ ఒప్పందంపై నెతన్యాహు స్పందిస్తూ గ్రౌండ్ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని, హమాస్ కాల్పుల విరమణ ప్రకటించేలా ఒత్తిడి పెంచుతున్నామని వెల్లడించారు. హమాస్ మొత్తం బందీలను విడుదల చేస్తే గానీ తాము పాలస్తీనా బందీలను విడుదల చేస్తామన్న ప్రచారంపై మాత్రం నెతన్యాహు ఏమీ మాట్లాడలేదు. కేవలం 'రహస్యం' అని మాత్రమే చెప్పారు. పాలస్తీనాలో నాయకత్వ మార్పు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనీయులు వారిని వారు పాలించుకొనే అధికారం ఉంది, కానీ, ఇజ్రాయెలీలను భయపెట్టే అధికారం మాత్రం లేదు. అంటే గాజాను నిస్సైనికీకరణ చేయడంతోపాటు, 'డీర్యాడికలైజ్ చేస్తాం' అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## పౌర మరణాలను తగ్గించడంలో విఫలమయ్యాం

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

టెల్‌అవీవ్, నవంబరు 17: హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకు పడుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధంలో పెద్ద ఎత్తున పౌర మరణాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ..తమ సైన్యం గాజాలో పౌరులను రక్షించేందుకు చేయగలిగినదంతా చేస్తోందని తెలిపారు. అయితే.. ప్రాణనష్టాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. అక్టోబరు 7న హమాస్



చేసిన దాడికి ప్రతీకారంగా వేల మంది పాలస్తీనీయన్లను చంపడం కొత్త తరంలో ద్వేషాన్ని పెంచుతుందా? అని ఓ టివి ఛానెల్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు నెతన్యాహూ ఈ మేరకు స్పందించారు. 'పౌర మరణాలు విషాదకరం. వాస్తవానికి ఇలాంటి ఘటనలు సంభవించకూడదు. ఎందుకంటే ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పౌరులకు ఎటువంటి హాని కలుగకుండా ఉండేందుకుగానూ చేయగలిగినదంతా చేస్తున్నాం. అయితే హమాస్ ఉగ్రవాదులే వారిని ముప్పు ముంగిట ఉంచుతున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. 'పౌర మరణాలను నివారించేందుకు ముందస్తు హెచ్చరికగా కరపత్రాలు చేరవేస్తున్నాం. యుద్ధ క్షేత్రంనుంచి తరలివెళ్లాలని సెల్‌ఫోన్‌ల ద్వారా సమాచారం అందిస్తున్నాం. దీంతోచాలామంది వెళ్లిపోయారు' అని తెలిపారు. ఇటీవల దక్షిణగాజాలోని పౌరులను కూడా స్వీయభద్రతకోసం ఖాళీ చేయాలంటూ ఇజ్రాయెల్ కరపత్రాలను జార విడిచిన విషయం తెలిసిందే. అయితే వారిని ఎక్కడికి తరలివెళ్లాలని సూచించిందో స్పష్టంగా తెలియదు.

యుద్ధం ప్రారంభంలోనూ ఉత్తర గాజాలోని పౌరులను దక్షిణం వైపు వెళ్లమని ఇజ్రాయెల్ సూచించింది. దీంతో లక్షల మంది పాలస్తీనియన్లు తరలివెళ్లారు. అప్పటికే గాజాను దిగ్బంధం చేయడంతో స్థానికంగా మానవతా సంక్షోభం తలెత్తింది. ఆహారం, నిత్యావసరాలు, ఔషధాలు, ఇంధనం తదితరాల కొరతతో గాజావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల్లో పరిస్థితి దిగజారింది.ఇదిలా ఉం డగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న భీకర దాడుల్లో ఇప్పటి వరకు 11,500 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు నివేదికలు వస్తున్నాయి.

## సాధారణ పౌరుల మృతిని ఖండించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,నవంబరు 17 : ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. సంప్రదింపులు, దౌత్యమార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు భారత్ ప్రాధాన్యమిస్తుంది. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిని భారత్ ఖండించింది. అదే సమయంలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది' అని ప్రధాని మోడీ అన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు నెలకొన్నప్పటికీ భారత్ సంయమనంతో వ్యవహరించిందని ప్రధాని గుర్తుచేశారు. 'గ్లోబల్ సౌత్ అనేది 21వ దశాబ్దంలో మారుతున్న ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన వేదిక. ఇందులో వందకు పైగా దేశాలున్నాయి. మనందరి ప్రాధాన్యం ఒకటే, దానికోసం మనమంతా ఏకం కావాలి. కన్సల్టేషన్, కమ్యూనికేషన్, కో-ఆపరేషన్, క్రియేటివిటీ, కెపాసిటీ బిల్డింగ్ అనే ఐదు సూత్రాల ఆధారంగా గ్లోబల్ సౌత్ దేశాలు సహకారం అందించుకోవాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంతర్జాతీయంగా దక్షిణ ఉతనతర దేశాల మధ్య దూరాన్ని పెంచకూడదు అన్నారు.




## నిజ్జర్ కేసులో భారత్ సహకారంపై దృష్టి: కెనడా

ఒట్టవా,నవంబరు 17: ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు దర్యాప్తులో భారత్ సహకారం కోసం కృషి చేస్తున్నట్లు కెనడా తెలిపింది. తాజాగా శాన్‌ప్రాన్సిస్కోలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమావేశంలో కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మేరి ఈ మేరకు వెల్లడించారు.'మా దృష్టి దర్యాప్తుపైనే ఉంది. దానికి సంబంధించి పురోగతి ఉంది. ప్రస్తుతానికి దర్యాప్తు జరిగేలా చూడటంపైనే కెనడా దృష్టి పెట్టింది. కెనడా గడ్డపై కెనడా వాసి హత్యకు గురైతే దర్యాప్తు ఎంత కీలకమో మా ప్రభుత్వం గతంలోనే పేర్కొంది. ఇప్పుడు అది సజావుగా జరిగేటట్లు చూడటమే మా లక్ష్యం. దర్యాప్తు జరుగోతోంది' అని పేర్కొన్నారు. ఇక భారత్‌లో పెట్టుబడులు, వ్యాపారంపై మేరీ స్పందిస్తూ 'కెనడా వాసులు భారత్‌లో వ్యాపారాలు కొనసాగిస్తారు. వాణిజ్య మంత్రిగా మా పౌరులు, సంస్థలు భారతలో పెట్టే పెట్టుబడులు,వ్యాపారాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చేయడమే నా విధి అని పేర్కొన్నారు. బుధవారం భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తన యూకే పర్యటనలో భాగంగా మాట్లాడతూ ఉగ్రవాది నిజ్జరన హత్యకేసులో కెనడా ఇంత వరకు ఎటువంటి ఆధారాలను పంచుకోలేదని ప్రకటించారు.

తాజాగా మరోసారి ఆయన స్పం దిస్తూ తగిన ఆధారాలను కెనడా సమర్పిస్తే విచా రణ జరిపేందుకు సిద్ధమేని పునరుద్ఘాటించారు. బ్రిటన్‌లో ప్రధాని రిషి సునాక్‌తో ఆయన చర్చలు జరిపారు. అనంతరం లండన్ నుంచి బయల్దేరే మందు విలేకరులతో మాట్లాడడంతో పాటు రాయల్ ఓవర్సీస్ లీగ్ వద్ద ముఖాముఖిలో పాల్గొన్నారు. తమపై ఆరోపణలు చేసిన కెనడా ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు. 'భారత్ నుంచి ఖలిస్థాన్ విడిపోవడాన్ని ప్రోత్సహించేలా రాజకీయాలలో స్థానం కల్పించారు. వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు, బాధ్యతలు ఉంటాయి. అవి దుర్వినియోగం అవుతున్నప్పుడు చూస్తూ ఊరుకోవడం తప్పు. దానిపై బ్రిటన్ కూడా అప్రమత్తంగా ఉండాలి. కెనడాలో మా దౌత్యవేత్తల్ని బహిరంగంగా బెదిరించినవారిపై అక్కడి వర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని ఆరోపించారు. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య తర్వాత భారత్-కెనడా సంబంధాలు భాగా దెబ్బతిన్నాయి. భారత్ దాదాపు 40 మంది కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పంపించింది. మరో వైపు కెనడాలోని భారత దౌత్యవేత్తలకు తరచూ బెదిరింపులు వస్తున్నాయి.



## చైనాతో వాస్తవంగా విభేదాలున్నాయి: బైడెన్

వాషింగ్‌టన్, నవంబరు17: చైనా పలు విషయాల్లో విభేదాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన 24 గంటల తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పారదర్శకమైన ఆర్థిక సంబంధాల విషంలో బీజింగ్-వాషింగటన్ మధ్య విభేదాలున్నాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెల్లడించారు. ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆప రేషన్ సీఈవో సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా -చైనా మధ్య పోటీలో బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని నేను భావిస్తున్నాను. ప్రపంచం మానుంచి ఆశిస్తున్నదే నేను చేస్తున్నానని హామీ ఇస్తున్నాను. ఎలాంటి కమ్యూనికేషన్ లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో నేను నిన్న జిన్‌పింగ్‌తో భేటీలు అయ్యాను. నేను ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచే ఏ దేశాధినేతతో సమావేశం కానన్నిసార్లు జిన్‌పింగ్‌తో భేటీలు నిర్వహించాను. తాజాగా భేటీకి ముందు దాదాపు 68 గంటలపాటు ప్రైవేటు సమా వేశాలు జరిగాయి. నేను సంక్షోభం కోరుకోవడం లేదని మరోసారి ఆయనకు వెల్లడించాను. ఈ క్రమంలో ఇరు దేశాల సైన్యాల మధ్య కమ్యూనికేషన్‌ను పునరుద్ధ రించాం. ఇక పారదర్శక ఆర్థిక విధానాలు, సమాన అవకాశాలున్న ఆర్థిక వేదికలు, మేధో సంపత్తి హక్కుల విషంలో చైనాతో మాకు విభేదాలున్నాయి. బలమైన దౌత్యమార్గాలతో పాటు తెలివైన విధానాలతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం'అని పేర్కొన్నారు. ఇక చైనా విషయంలో అమలు చేస్తున్న డీరిస్కింగ్, ప్రత్యామ్నాయాలవైపు మొగ్గ వంటి ఆ దేశంతో ఆర్థిక సంబంధాల నుంచి దూరం కావడం కాదని బైడెన్ వివరించారు. 'మా జాతీయ భద్రతతో రాజీ పడకుండా కొన్ని లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకొంటా. మా విలువలు, ప్రయోజనాలు కాపాడుకొనే విషయంలో బలంగా నిలబడతాం.ఆయన(జిన్‌పింగ్)నాతోఎంతో నిర్మొహమాటంగా ఉన్నారో నేను కూడా అంతే నిర్మొహమాటంగా ఉన్నాను' అని బైడెన్ వెల్లడిం చారు.నిన్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం జోబైడెన్ విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు ఓ నియంత అని కరకు వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో బైడెన్ ఎదురుగా కూర్చొన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ వ్యాఖ్యలతో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం ఆయన ముఖకవళికల్లో స్పష్టంగా కనిపించింది. ప్రస్తుతం నెట్టింట ఈ వీడియో వైరల్‌గా మారింది.

## చాముండేశ్వరీ అమ్మవారికి 'గృహలక్ష్మి' నెలకు రూ.2వేలు జమ

బెంగళూరు,నవంబరు 17: కర్ణాటక సర్కారు అర్హులైన మహిళలకు గృహలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.2వేలు చొప్పున జమచేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా లబ్దిదారుల జాబితాలో సాక్ష్యాత్తూ మైసూరు చాముండేశ్వరీ అమ్మవారు కూడా ఉండనున్నారు. మహిళా శక్తికి ప్రతీక అయిన చాముండేశ్వరీ దేవికి నెలకు 2వేల చొప్పున ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పార్టీ మీడియా విభాగం అధ్యక్షుడు దినేశ్ గోలిగౌడ శుక్రవారం వెల్లడించారు. గృహలక్ష్మి పథకం కింద అమ్మవారికి నెల నెలా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తాను లేఖరాసినట్లు దినేశ్ పేర్కొన్నారు. నా లేఖకు డిప్యూడీ సిఎం తక్షణమే స్పందించారు. ప్రతినెలా చాముండేశ్వరీ దేవీ ఆలయ బ్యాంకు ఖాతాకు రూ.2000 లు జమచేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్‌ను ఆదేశించారు. అని ఎమ్మెల్యే దినేశ్ ఓ ప్రకనటనలో తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా కోటి మందిపైన లబ్దిదారులకు అందిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ఇచ్చిన ఈ 'గ్యారెంటీ'కి విశేషస్పందన లభించడంతో ఐదురాష్ట్రాల్లో హస్తంపార్టీ ఇదే గ్యారంటీని తమ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. తాము అధికారం లోకి వస్తే దేశవ్యాప్యంగా 'గృహలక్ష్మి'ని అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన ట్యాక్సీ 7గురు మృతి, 4గురికి గాయాలు

డెహ్రాడూన్, నవంబర్ 17: ఉత్తరాఖండ్‌లో మరో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై ట్యాక్సీ లోతైన లోయలో పడిపోవడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. నలుగురిని రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. నైనిటాల్ జిల్లా ఓఖల్‌కండ బ్లాక్‌లోని చీరాఖాన్, రీతాసాహిబ్ మోటార్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. హైవేపై 500 మీటర్ల లోతైన లోయలో టాక్సీ పడిపోవడంతో 7గురు చనిపోయారు.అలాగే నలుగురికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామసభ దాల్కన్య సర్పంచ్ రాజు పనేరు శిబిరం అధౌడ నుంచి హల్ద్వానీ వైపు ఉదయం 8 గంటలకు ఒకలకండ బ్లాక్‌లోని దాల్ కన్య, చిదాఖాన్ సమీపంలో వెళుతున్నాడు. ఆ తర్వాత ఆకస్మాత్తుగా ఎదురుగా బైక్ రావడంతో వాహనం అదుపు తప్పి కాలువలోకి బోల్తా కొట్టింది. టాక్సీలో 11 మంది ప్రయాణించే అవకాశం ఉంది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి, నలుగురు పరుషులు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం పడిపోయిన శబ్దం విన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులను కూడా పిలిచారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు బృందం సహాయక చర్యలు చేపట్టింది.

## 'డీప్‌ఫేక్'ఆందోళనకరం: మోడీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబరు 17: సెలబ్రిటీలను భయపెడుతున్న 'డీప్‌ఫేక్'లపై వీడియోలపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు.దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న డీప్‌ఫేక్ ఫొటోలు, వీడియో సినీతారలు, సెలబ్రిటీలను తీవ్రంగా కలవరపాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగాప్రధాని మోడీ స్పందించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి ఇలా డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం సమస్యాత్మకం పెను ఆందోళనకరమన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని దీనిపై స్పందించారు. 'డీప్‌ఫేక్' వీడియోలు మన వ్యవస్థకు పెనుముప్పుగా మారుతున్నాయి. ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి. ఇటీవల నేను పాట పాడినట్లుగా ఓ వీడియో వైరల్ అయ్యింది. తెలిసినవాళ్లు కొందరు దాన్ని నాకు ఫార్వర్డ్ చేశారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలపై,జర్నలిస్టులు.. ప్రజలు తప్పని సరిగా అవగాహన కల్పించాలి. అభివృద్ధి చెందుత్ను సాంకేతికత వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలన్న దానిపై అవగాహన కల్పించాల్లి అని మోడీ వ్యాఖ్యానించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయినప్పుడు వాటిని ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్‌జీపీటీ బృందాన్ని తాను కోరినట్లు ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల నటి రష్మికకు చెందిన ఓ డీప్ వీడియో దుమారం రేపింది. ఆ తర్వాత బాలీవుడ్ నటీమణులు కత్రినాకైఫ్, కాజోల్ దీని బారినపడ్డారు. దీంతో ఈ వీడియోలపై నెటిజన్లు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం దీనిపై స్పందిస్తూ.. మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై ఎక్స్ (ట్విట్టర్) ఇన్‌స్టా గ్రామ్‌లో, ఫేస్‌బుక్ తదితర సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మార్ఫింగ్ ఫొటోలపై ఫిర్యాదు అందిన 36 గంటల్లోపు వాటిని తొలగించాలని సామాజిక మాధ్యమాలను ఆదేశించింది. నిబంధనలు



పాటించని సంస్థలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఎవరైనా, ఏదైనా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ రిసోర్స్ వినియోగించి వ్యక్తులను మోసం చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. లక్షవరకు జరిమానా పడుతుందని హెచ్చరించింది.

## 18 గంటలు ఎన్‌కౌంటర్..ఐదుగురు ఉగ్రవాదులు హాతం



శ్రీనగర్,నవంబరు 17: జమ్మూ-కాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఇక్కడ కుల్గాం జిల్లాలో జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కర్ తోయిబాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం కుల్గాంలోని సామ్నో ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కిఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు గురువారంరాత్రి స్థానికంగా తనిఖీలు చేప ట్టారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు కాల్పులుజరపడంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. అయితే చీకటిపడటంతో, పకడ్బందీ నిఘా మధ్య ఆపరేషన్ విరామం ఇచ్చారు. మళ్లీ రెండోరోజు శుక్రవారం తెల్లవారు జామున ఇరుపక్షాల నడుమ కాల్పులు జరిగాయి. మొత్తం 18 గంటల పాటు సాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు.కాల్పులధాటికి ఉగ్రవాదులు దాక్కుని ఉన్న ఇల్లుమంటల్లో కాలిపోయిందని, దాంతో బయటకు వచ్చినట్లు చెప్పారు. మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దు వెంబడి పూంచ్‌జిల్లాలో అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. ఈక్రమంలోనే తనిఖీలు ముమ్మరంచేసింది.అంతకుముందు ఉరీ సెక్టార్‌లో కీలక ఉగ్రవాది,లాంచ్‌కమాండర్ బషీర్ అహ్మద్ మాలిక్‌ను భద్రతాబలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే.నియంత్రణరేఖవెంబడి సై న్యం,జమ్మూ-కశ్మీర్ పోలీసులుకలిసి 'ఆపరేషన్ కాళీ'తో చేపట్టిన సంయుక్తచర్యల్లో మాలిక్ సహామరో ఉగ్రవాదిని మటుబెట్టినటు అధికారులు తెలిపారు.

## అహ్మదాబాద్‌కు పోటెత్తిన 'కప్' అభిమానులు

### 300 శాతం పెరిగిన ఫ్లైట్ టిక్కెట్ల రేట్లు

హైదరాబాద్,నవంబరు 17 ప్రభాతవార్త: వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌పై భారత్ క్రికెట్ ప్రియుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించిన భారత్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లడంతో క్రికెట్ అభిమానుల ఆనందం కొత్త పుంతలు తొక్కుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఈ నెల 19వ తేదీన ఆస్ట్రేలియాతో జరగనున్న తుది పోరును వీక్షించేందుకు క్రికెట్ లవర్స్ ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు.భారత్, మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు తహతహలాడుతున్న సెలబ్రిటీలు, విఐపీలు,ఫ్యాన్స్ భారీగా అహ్మదాబాద్‌కు పోటెత్తుతున్నారు. ప్రేక్షకుల తాడికి పెడరగడంతో అహ్మదాబాద్‌లో ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా ఇక్కడి హోటల్ గదులు, ఫ్లైట్‌లు, నగ రంలో ట్రావెల్ టికెట్లకు భారీఎత్తున డిమాండ్ ఏర్పడింది.దీంతో వాటిరేట్లను భారీగా పెంచేశారు. అహ్మదాబాద్‌లో ప్రస్తుతం హోటల్ రూమ్‌లన్నీ బుక్ అయిపోయాయి. అలాగే అహ్మదాబాద్‌కు వెళ్లే విమానాల టికెట్లకు రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. దీంతో బ్లాక్ మార్కెటింగ్ మొదలైంది. సాధారణంగా అహ్మదాబాద్‌లోని బేసిక్ హోటల్ రూమ్ ధర ఒక్కరాత్రికి సుమారు 10వేల రూపాయలు ఉండగా, ఇక, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్ల ధరలు మాత్రం మామూలుగా లేవు. ఒక్క గదిని అద్దెకు తీసుకోవాలంటే ఒక్క రాత్రికి దాదాపు లక్ష రూపాయల వరకూ చెల్లించాల్సిందే. ఇంకొన్ని లగ్జరీ హోటళ్ల యాజమాన్యాలు అయితే ఒక్కో గదికి 50 వేల రూపాయల నుండి ఏకంగా 2 లక్షల 15 వేల రూపాయల మేరకు ఛార్జ్ చేస్తున్నారు. అయితే అక్టోబరు 15వ తేదీన భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలోనూ అహ్మదాబాద్‌లోని హోటల్ ధరలు విపరీతంగా పెర్గగా, ఇప్పుడు వాటి కంటే రెట్టింపుగా చేరుకోవడం విశేషం. మరో వైపు అహ్మదాబాద్‌కు విమాన టికెట్ ధరలు కూడా సగటు ప్రయాణికుడిని బెంబేలెత్తిస్తున్నాయి. కొన్ని ఎయిర్‌లైన్లలో టికెట్ ధరలు సుమారు 200 నుండి 300 శాతం వరకూ పెద్ద ఎత్తున పెరిగాయి. ఫ్లైట్ టికెట్ ధర 35వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకూ ఉంది. కాగా మరోవైపు ఫైనల్ మ్యాచ్ కోసం ఈనెల 13వ తేదీన తుది దశ టికెట్ల విక్రయాలు చేపట్టగా క్షణాల్లోనే అమ్ముడయ్యాయి.

## బైడెన్‌ను కలిసిన పీయూష్ గోయెల్

న్యూఢిల్లీ, నవంబరు 17: కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సులో బైడెన్‌తో సమావేశమైనట్లు గోయల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో బైడెన్‌తో సంభాషిస్తున్న ఫొటోను షేర్ చేశారు. 'అమెరికా అధ్యక్షుడిని కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను' అని మంత్రి ట్వీట్ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ గురించి పలు అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోడీ ప్రస్తావించిన అంశాలతో అంగీకరిస్తున్నట్లు బైడెన్ తనతో చెప్పారని పీయూష్ గోయల్ తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికాకు వెళ్లిన పీయూష్ గోయల్ జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదాతోపాటు పలు దేశాలకు చెందిన మంత్రులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. మరోవైపు బ్రిటన్‌తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంలో మొత్తం 26 అంశాల్లో 20మంది ముగించామని తెలిపారు. అనిశ్చితి నెలకొన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. అదే విధంగా 2023-24 మధ్య కాలంలో రికార్డుస్థాయిలో కొత్త ఆవిష్కరణలకు పేటెంట్‌లు జారీ చేసినట్లు తెలిపారు. దేశ యువత సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఇది గొప్ప పురోగతిగా మంత్రి అభివర్ణించారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు

మనీలా, నవంబర్ 17: ఫిలిప్పీన్స్‌లో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ ఫిలిప్పీన్స్ మిందానో ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జర్మనీ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. భూకంప కేంద్రం 10కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయితే పసిఫిక్ సునానీ హెచ్చరికల కేంద్రం మాత్రం సునామీ వచ్చే అవకాశం లేదని, భూకంప నష్టం గురించి తక్షణ నివేదికలు అందలేదని చెప్పింది. భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తినష్టం గురించి సమాచారం అందాల్సి ఉంది. కొన్ని సెకన్లపాటు భూకంపం కొనసాగిందని, అనంతర ప్రకంపనలు, నష్టం గురించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఫిలిప్పీన్స్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ లెనీ అరనెగో మాట్లాడుతూ బలమైన భూకంపంతో గోడలు దెబ్బతిన్నాయని, డెస్కులపై నుంచి కొన్ని



కంప్యూటర్‌లు కింద పడిపోయాయని అన్నారు. గోడలకు పగుళ్లు, కంప్యూటర్ల కిందపడటం వంటివి చోటుచేసుకున్నట్లు చెప్పారు. జనరల్ శాంటాస్ సిటీ విమానాశ్రయంలోని ప్రయాణికులను టార్మాక్‌కు తరలించారని భూకంపం సంబవించినప్పుడు మనీలాకు విమానం ఎక్కబోతున్న మైఖేల్ రికాఫోర్ట్ అనే వ్యక్తి తెలిపారు. భూకంప కార్యకలాపాలకు అవకాశం ఉన్న పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ప్రదక్షిణ చేసే అగ్నిపర్వతాల బెల్ట్ రింగ్ ఆఫ్ ఫైర్‌పై ఫిలిప్పీన్స్ ఉంది.

18-11Pg6exHMNWJQEO/P:Layout 1 1/1/02 6:52 AM Page 1



# 'భూహక్కు-భూరక్ష' అంతా కట్టుకథ

### - పేదల భూములను కొల్లగొట్టి వైఎస్సార్సీ వారికి సర్వహక్కులు కన్పించాలన్నదే జగన్ ఆలోచన

### - ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ కింద ఒక్క దళితుడికైనా 4 సెంట్లు ఇచ్చారా?

### - టిడిపి సీనియర్ నేత నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం



**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు భూపంపిణీ పేరుతో జగన్‌రెడ్డి ఏలూరులోఆర్భాటంతో కూడిన అసత్యాలతో తన అక్కసు మొత్తం చంద్రబాబుపై వెళ్లగక్కారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు.. భూపంపిణీ భూములపై సర్వహక్కులు కల్పిస్తున్నాను.. అని పైకి చెబుతున్న సిఎం జగన్‌రెడ్డి మరోవైపు సెజ్‌లు, థర్మల్ పవర్ ప్లాంట్లు,, ఇతర కారణాలు చెప్పి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల ఎకరాల పేదల భూములు లాక్కున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. రాష్ట్రంలో దళితులు, బిసిలు, ఇతర వర్గాల సాగులోఉన్న వేలాది ఎకరాల అసైన్డ్‌భూముల్ని ఇళ్లపట్టాల కోసమని, అభివృద్ధి కోసమని కట్టుకథలు చెప్పివైకాపా నేతలు అడ్డగోలుగా లాగేసుకున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ఇడుపులపాయ ఎస్టేట్‌లోనే దళితులకు చెందిన అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ భూములు తిరిగి ఇస్తున్నట్టు అసెంబ్లీలో చెప్పి తప్పించుకున్నారని, ఒక్క ఎకరం కూడ దళితులకు తిరిగి ఇవ్వలేదన్నారు.. దళితుల భూములు ఆక్రమించుకున్న దోపిడీ కుటుంబం రాజశేఖరరెడ్డిది అని అన్నారు. జగన్ సిఎం అయ్యాక దళితుల నుంచి తన కుటుంబం కొట్టేసిన భూములకు చుట్టూ కంచె వేసుకుని వాటిని అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి కుటుంబం నుంచి వచ్చిన పెద్దదోపిడీదారు పేదలకు భూహక్కులు కల్పిస్తానని చెప్పటం ముమ్మాటికీ నమ్మక ద్రోహమే అన్నారు. తన తాత, తండ్రి అక్రమించుకున్న అసైన్డ్ ల్యాండ్స్‌ను దళితులకు ఇచ్చాకే జగన్‌రెడ్డి భూహక్కులపై మాట్లాడాలని అన్నారు. చుక్కల భూములకు చుక్కలు పెట్టటం,ఎంచక్కా అందినకాడికి దోచేయటం , జగన్‌రెడ్డి, అతని పార్టీవాళ్లు చేశారన్నారు. చుక్కల భూములకు చుక్కలు పెడుతోంది జగన్‌రెడ్డిఅని, ఆయన ప్రభుత్వమే 2లక్షల ఎకరాల భూములుంటే వాటిలో లక్షా 50వేల ఎకరాలకు జగన్‌రెడ్డి అతని పార్టీ వారే చుక్కలు పెట్టించి భూయజమానుల్ని భయపెట్టి, వారి నుంచి అందినకాడికి దండుకున్నారన్నారు.. భూసర్వేకు సరైన యంత్రాంగం లేదని, రాష్ట్రంలో రెండుసార్లు జరిగిన సర్వేనే అంతా తప్పుల తడక అన్నారు. సర్వేరాళ్లపై తన బొమ్మలు వేసుకోవటానికి,పాసుపుస్తకాలపై తన ఫొటోలు వేసుకోవటానికి జగన్‌రెడ్డి ఉత్తుత్తి సర్వేలతో ప్రజలినన మోసగించారన్నారు. గతంలో జరిగిన సర్వేలన్నీ తప్పులతడకగా ఉంటే, మరలా కొత్తగా మూడో విడత సర్వే చేయించి, రైతుల్ని, భూహక్కుదారులను ఇంకా ముంచేస్తున్నారంటున్నారని తెలిపారు. చీమలపుట్టలో పాములు చేరినట్టు వైకాపా వారే దళితులు, ఇతర వర్గాల భూముల్ని అక్రమించుకున్నారని, అసైడ్డ్ ల్యాండ్స్, చుక్కల భూములు, 22ఏ భూములు, వక్ఫ్ భూములు అన్నీచెరబట్టారని అన్నారు. ఒక్క సెంటు భూమినైనా గిరిజనులకు జగన్‌రెడ్డి ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఇచ్చారా;? అని ఆనంద్‌బాబు సిఎంను నిలదీశారు. జగన్‌రెడ్డికి ఓట్లేసినందుకు జనాలకు నాలుగున్నరేళ్లుగా ఏడుపు మిగిలిందని, బాబాయ్‌ను చంపించి అధికారంలోకి వచ్చిన గొడ్డలిపోటుదారు జగన్‌రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనకు సమర్థులైన అధికారులే లేరా?

## మళ్లీ శివయ్య పాలన ఎఫ్ఏసి కేనా?

## ఒక్క రోజులో జివో మార్పు



శ్రీకాళహస్తీశ్వరాలయ దృశ్యం, ఇన్‌సెట్‌లో ఇఓ కె.యస్.రామారావు

**శ్రీకాళహస్తి,నవంబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన ఇన్‌చార్జిల పాలనతో రోజుకు రోజుకు అస్తవ్యవస్తంగా మారింది.గత మూడేళ్ళుగా అదనపు బాధ్యతల అధికారి పాలనలో శివయ్య పాలన సాగుతుంది. బయటి దేవాలయాలకు చెందిన అధికారులకు ఇక్కడి ఆలయ అదనపు బాధ్యతలు అప్పగించటంతో ఆ అధికారి ఇక్కడ పూర్తి స్థాయిలో పర్యవేక్షించలేక పోతున్నారు. గత మూడు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన ఇఓ నియామకం వివాదాస్పదంగా మారింది.ఈ నెల 15న జిఆర్‌టి నెంబర్ 1049 తేది 15.11.2023న ఓ జిఓ జారి చేసారు.అయితే ఏమైందో ఏమో కానీ జిఆర్‌టి నెంబర్ 1060 తేది 17.11.2023న మరో జిఓ జారి చేసారు.ఒక్క రోజు వ్యవధిలో ప్రభుత్వ ఉత్తర్వులు మారిపోవటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయంను పరిపాలించుటకు సమర్థులైన అధికారులే లేదా? మళ్ళీ ఎక్కడో విజయవాడలో పని చేసే అధికారికి అదనపు పూర్తి బాధ్యతలు అప్పగించాలా? అనేది చర్చనీయాంశమైంది.

**మొదట రెగ్యూలర్ తరువాత అదనపుపూర్తి బాధ్యల అధికారి:** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి నియామకం ప్రహసనంగా మారింది. సుమారు ఏడాదిన్నర పాటు ఇక్కడి ఆలయాన్ని తిరుపతి ఆర్‌జెసిని ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహింపజేసిన ప్రభుత్వం ఈ నెల 15న దేవాదాయశాఖలో జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి చంద్రశేఖర్ ఆజాద్ అన్నవరం దేవస్థానంలో పని చేస్తుండగా ఆయన్ను శ్రీకాళ హస్తీశ్వరాలయ ఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. అయితే ఒక్క రోజులో పరిస్థితి మారిపోయింది. శుక్రవారం మరో జివో జారి అయ్యింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా బాధ్యతలను విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ఇఓగా పని చేస్తున్న కె.యస్,రామారావును అదనపుపూర్తి బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారి అయ్యాయి.

**అస్తవ్యస్తమైన పరిపాలన:** ఒకటిన్న సంవత్సరం ఇన్‌చార్జి పాలనలో ఆలయ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.దళారుల సామ్రాజ్యంగా రూపొందింది. ఇన్‌చార్జి అధికారి ఇక్కడ పర్యవేక్షణ కన్నా తాను పని చేసే సంస్థకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవటంతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.ఆలయం దళారుల అడ్డాగా మారింది. నియంత్రించే పరిస్థితి దేవాదాయశాఖ అధికారుల చేయ్యి దాటింది. ఇక్కడ పని చేసే సిబ్బందిలో దళారుల దబాయింపులతో అభద్రతా భావం చోటు చేసుకుంది. అయితే పాలకులు పట్టించుకోలేదు. ఎవరైతే ఏమి మన అనుయాయులు,అనుచరులే కదా అనే భావంతో వ్యవహరించారు.ఈ పరిస్థితి పరిశీలకులను సైతం కలవర పెట్టింది. అయితే ఇక్కడ రెగ్యూలర్ ఇఓగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా పని చేస్తున్న కె. యస్.రామారావును నియమించు కోవాలని స్థానిక నాయకుడుభావించారు. ఈమేరకు ఆ అధికారికి భరోసా కూడా ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే దసరా ఉత్సవాల నిర్వహణకు దుర్గామల్లేశ్వరాలయం పరిపాలనకు కె.యస్.రామారావును ఇఓగా నియమించారు. కాని అప్పటిలో నెల లోపల రామారావు ఆలయ ఇఓగా వస్తారని ప్రచారం కూడా జరిగింది.హఠాత్తుగా ఈ నెల 15న దేవాదాయశాఖకు చెందిన చంద్రశేఖర్ ఆజాద్‌ను ఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. కానీ ఇక్కడ మళ్లీ ఇన్‌చార్జి ఇఓగా ఉన్న అధికారి రావటానికి అన్ని ప్రయత్నాలు చేసినట్లు సమాచారం.పరిపాలనలో ప్రక్షాళనకు,ఎంఎల్ఏ అభివృద్ధికి నిధుల కోసం విజయవాడలోనే ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఖంగు తిన్న శాసనసభ్యుడు చక్రం తిప్పారు. దాంతో 17 శుక్రవారం మరో జివో విడుదలైంది.ఈ మేరకు ఇక్కడి ఆలయ బాధ్యతలను విజయవాడ దుర్గామల్లేశ్వరాలయ ఇఓగా ఉన్న రామారావుకు అదనపు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. దాంతో జనంలో ప్రభుత్వం జారి చేస్తున్న జిఓల ప్రహసనాన్ని చూసి నవ్వుకుంటున్నారు.ఇంతటితో ఈ ప్రహసనాలు ఆగుతాయా? లేక మళ్ళీ నిర్ణయాలు మారుతాయా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి బంగారు పుష్పాభిషేకం



**శ్రీకాళహస్తి,నవంబర్ 17 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిథుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు.ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.అమ్మవారికి బంగారు చీర అలంకారం ప్రత్యేకం కాగా ఇటీవల బంగారు పుష్పాలతో సాయంత్రం అభిషేకం నిర్వహించటం జరుగుతుంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది.

పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

## నేడు బాపట్ల, రాజమహేంద్రవరంలో బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు: కొల్లు రవీంద్ర

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు నశించాయని, బిసిలపైఅక్రమ కేసులు బనాయించటం, ప్రశ్నించిన వారిపై దాడులుచేయటం ఎక్కువయ్యాయని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. వైకాపా అసమర్థ పాలనలో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో' ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్యపోరాటం' రౌండ్ టేబుల్ సమావేశాలు ఈనెల 18న (శనివారం) బాపట్ల, రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. బాపట్లలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు ఆధ్వరనయంలోరౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

# ధర్మవరం రైల్వే గేటు సమస్యను పరిష్కరించండి

### - జిఎం జైన్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 17 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో పట్టణ నడి బొడ్డునగల ధర్మవరం రైల్వే గేటు సమస్యను తక్షణం పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్‌ను కోరారు. వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా జైపూర్ నుంచి మైసూర్‌వెళ్లే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో శుక్రవారం సికింద్రాబాద్(కాచిగూడ) నుంచి గుంతకల్లుకు విచ్చేసిన ఆయనను ఎ మ్మెల్యే వెంకటరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పట్టణంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని గూళ్యపాళెం-గుంతకల్లు రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్ద గల నెంబర్ 157 ఎల్‌సి గేట్‌ను ఆర్‌యుబిగా మార్చే విషయమై జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. గతంలో రైలు మార్గానికి ఇరువైపులా 738 మీటర్ల దూరంలో ఆర్‌యుబి నిర్మాణం ప్లాన్ ఉ ండగా, తాజాగా సవరించిన ప్లాన్ మేరకు, రైలు మార్గానికి ఇరువైపులా 110 మీటర్లతో ఆర్‌యుబి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన జీఎం జైన్‌ను వివరించారు. అనంతరం జీఎం జైన్ డిఆర్ఎం మనీష్ అగర్వాల్, కీలక విభాగాలకు చెందిన శ్రావణ్‌కుమార్, మనోజ్ అక్కిరెడ్డి, అనిల్‌కుమార్, వెంకటరాజు అధికారులతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన కంట్రోల్ కార్యాలయంతోపాటు పాత కంట్రోల్ కార్యాలయాలను పరిశీలించారు. గుంతకల్లు-నంద్యాల సెక్షన్‌ను తనిఖీ నిమిత్తం ప్రత్యేక బోగీలో బయల్దేరి వెళ్లారు. ఇందులో భాగంగా మల్లప్పగేట్, పెండేకల్లు, సిగ్నల్, టెలికాం విభాగాలకు సంబంధించిన క్రాసింగ్ పాయింట్లను డోన్ స్టేషన్‌లో రన్నింగ్ రూం, క్రూ లాబి, మల్కాపురం, పాణ్యంలలో గూడ్స్ షెడ్, లోడింగ్ సైడింగ్ పాయింట్లను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్, సుదర్శన్‌రెడ్డి, సి.వీరయ్య, గంగరాజు, శీతల్ బన్సల్, టి.మురళీకృష్ణ, వైపి.సింగ్, చంద్రశేఖర్, కుందా ప్రదీప్‌బాబు, జయశంకర్‌చౌహాన్, సోమశేఖర్ నాయుడు, మురళీధర్, జార్జ్ డానియల్, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీకి ఘనస్వాగతం

**విజయవాడ,నవంబర్ 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘనస్వాగతం లబించింది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో ఎన్నికల ప్రచారంకోసం రాహుల్ గాంధీ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు శాలువా కప్పి స్వాగతం పలికారు. వారితోపాటు మాజీ కేంద్ర మంత్రి జెడీ శీలం, కార్య నిర్వాహక అధ్యక్షులు మస్తాన్‌వలి, సుంకర పద్మశ్రీ'లు వారిని కలసి స్వాగతం పలికారు. అనంతరం షెడ్యుల్ ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్‌లో తెలంగాణ ప్రచారానికి బయలుదేరి వెళ్ళారు.

# నిరుపేదల అభ్యున్నతికే భూమి పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం:కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ కలెక్టరేట్ , నవంబర్ 17, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం నాటి భూ సమస్యలన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు నిరుపేదలకు భూమి పంపిణీ చేసు_ందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. భూమి పంపిణీ, భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగింది. ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు భూమి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలు తిలకించేలా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాల్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కొరకే భూమి పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీర్ఘకాలం సమస్యలకు సైతం ప్రభుత్వం పరిష్కార మార్గం చూపిందన్నారు. దశాబ్దాలుగా భూమి అనుభవిస్తున్న వారికే హక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ముఖ్యంగా భూముల రీసర్వే ప్రక్రియతో సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారమవుతున్నాయని తెలిపారు. జిల్లాలో 3264 మంది



భూమిలేని లబ్ధిదారులకు 2649.69 ఎకరాలు భూమి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో తుని మండలం నుండి 33 మంది లబ్ధిదారులకు 45.62 ఎకరాలు, కోటనందూరు మండలంలో 550 మంది లబ్ధిదారులకు 300.04 ఎకరాలు, శంఖవరం మండలంలో 233 మంది లబ్ధిదారులకు 180.41 ఎకరాలు, రౌతులపూడి మండలంలో 1646 మంది లబ్ధిదారులకు 1379.84 ఎకరాలు, ప్రత్తిపాడు మండలంలో 357 మంది లబ్ధిదారులకు 306.31 ఎకరాలు, కిర్లంపూడి మండలంలో 44 మంది లబ్ధిదారులకు 25.54 ఎకరాలు, జగ్గంపేట మండలంలో 44 మంది లబ్ధిదారులకు 411.93 ఎకరాలు అసైన్ ల్యాండ్ భూమి లేని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కొంతమందికి భూహక్కు పత్రాలను కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఏంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి డీఆర్‌ఓ కె.శ్రీధర్ రెడ్డి చేతులమీదుగా అంద జేశారు.

## భక్తులకు నాగుపాము ప్రత్యక్షం

**గజపతినగరం (విజయనగరం) నవంబర్ 17 ప్రభాతవార్త :** గజపతినగరంలో నాగులచవితి రోజు ఓ ఆద్భుతం చోటు చేసుకుంది. పుట్టలో పాలు వేసేందుకు వెళుతున్న భక్తులకు స్థానిక వీధిలో గల పైడితల్లమ్మ గుడి వద్ద నాగుపాము ప్రత్యక్షమైంది. ఆశ్చర్యపోయిన భక్తులు అక్కడే నాగుపాముకు దూరంగా ఉండి పూజలు చేశారు. పడగవిప్పి కొద్ది సేపు నాట్యం చేసిన నాగుపాము అనంతరం దగ్గరలోని పొదల్లోకి జారుకుంది. ఈ సంఘటనను స్థానికులు విశేషంగా చర్చించుకుంటున్నారు.

# ఏలూరు రేంజ్ ఎసిబి అధికారులు పలు జిల్లాలలో దాడులు

### - కోట్లలో బయటపడుతున్న అక్రమాస్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త :** బెండపూడి చెక్పోస్ట్ ఎంవిఐ పెసరమిల్లి రమేష్‌బాబు ఆస్తులపై ఏకకాలంలో ఏలూరు రేంజ్ ఎసిబి డిఎస్పి శరత్‌బాబు ఆధ్వర్యంలో సిఐ భాస్కర్, సిబ్బంది కలిసి హైదరబాద్, మెదక్, కంచికచర్ల, గుడివాడ, విజయవాడ, కర్నూలులో దాడులు నిర్వహించారు. 17 ఫ్లాట్లు, ఇంటి స్థలాల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.కోటి యాభై లక్షలు విలువ చేసే ఫిక్స్ డిపాజిట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటిలో నిలువరించిన రూ.67లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

నేడు శనివారం ఉదయం వరకు ఈ దాడులు కొనసాగుతాయని డిఎసి శరత్‌బాబు వెల్లడించారు.

# రాష్ట్రంలో కులగణన ఓ మోసం - అచ్చెన్నాయుడు



**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణనో మోసం,అనుచితమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు ఆరోపించారు.విజయవాడ బిసిల కులగణనపై. సమస్యలపైన అఖిల పక్ష రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది.ఒక పక్క కొన్ని బిసి కులాలను ఓసిలుగా గుర్తించే కుట్ర చేస్తూ .మరో పక్క కులాల గణన,అది గ్రామ వాలంటీర్లులతో ఎంటన్నారు. ఇదంతా ఓ కుట్రకోణం అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బడుగు బలహీనులు మళ్ళీ బతికి బట్ట కట్టాలంటే తెలుగుదేశం ఒక్కటి ప్రత్యామ్న యమన్నారు. జగన్ సీఎం అయిన నాటి నుంచి బడుగు బలహాభీన వర్గాలపై దమన కాండ జరుగుతొందని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో దేశమంతా ఓ సారి చూడాలన్నారు. కుంభకర్ణుడు గాఢ నిద్ర వదిలినట్లు ఎన్నికల సమయంలో జగన్ నిద్రలేచి బీసీల జపం చేస్తున్నారన్నారు.నాలుక గీసుకోవడానికి కుడా పనికాని పదవులు బీసీల కిచ్చారని,బీసీలను అవహేల చేసేలా ఇచ్చిన పదవులపై ప్రతి ఒక్కరు కళ్ళు తెరవాలన్నార.బీసీల అంతా తనకే ఓటు వేస్తారనే భ్రమలో సీఎం జగన్ అనుకుంటున్నాడనారు.బీసీలనే ఆయన గద్దె దించనున్నారన్నారు.బీసీలకు న్యాయం టీడీపీ చేస్తుందన్నారు.చంద్రబాబుపై పెట్టిన ఈ కేసుకు ఆధారం లేదన్నారు.ఈ కేసులన్ని కొట్టేస్తారన్నారు.. తెలుగుదేశం- జనసేన అధికారంలోకి రావాలని సీఐ నేతగా కోరుకుంటున్నానని సీపీఐ రా ష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. బీసీలు. ఏస్టీలకు చేస్తున్న అన్యాయం జగన్ గుర్తించలేదన్నారు.

# రైల్వే పరిసరాల్లో పేలుడు పదార్థాల నిషేధం - డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 17 ప్రభాతవార్త** రైల్వే పరిసర ప్రాంతాల్లో, ప్రాంగణాల్లో పేలుడు మండే పదార్థాలను, కలిగి ఉండటం, రవాణాలను నిషేధించినట్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ తెలిపారు. వీటిని నిరోధించినందుకు నెల రోజుల విస్తృత అవగాహన, తనిఖీలు చేపట్టామన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మండే స్వభావముగల వస్తువులను, పేలుడు పదార్థాల సామాగ్రిలను రైల్వే ప్రాంతాల్లో రవాణా చేయకుండా నిరోధించేందుకు అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రైల్వే వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు దీపావళి సీజన్‌కు ముందే ఈ చర్యలు తీసుకుంటామని చెబుతూ రైల్వే జోన్, డివిజన్‌ల నుంచి అక్టోబర్ 18 నుంచి నవంబర్ 16, 2023 వరకు నెల రోజులపాటు ప్రత్యేక ఇంటెన్సివ్ డ్రైవ్‌ను నిర్వహించి రైల్వే నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాతోపాటు రైల్వే చట్టం 1989లోని సెక్షన్‌ను 67, 164, 165 ప్రకారం రైల్వే ప్రాంగణంలో, రైల్వే ప్రయాణం మండే/ పేలుడు సామాగ్రిని తీసుకెళ్లడం శిక్షార్హమైన నేరమని దీని రవాణా ద్వారా కలిగే ఏదైనా నష్టం, గాయం లేదా నష్టానికి బాధ్యత వహించడమే కాకుండా 1000 వరకు జరిమానా లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ కూడా ఉండే శిక్షార్హమైన నేరం, రైలు వినియోగదారులు రైల్వే ప్రాంగణంలోకానీ లేదా రైలు కంపార్ట్‌మెంట్లలోగాని, ప్రయాణ సమయములో సామానుగా/పార్సిల్‌గా గాని టపాసులు లేదా టపాసులు తయారీ కోసం వాడే ముడి పదార్థాలు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్/డీజిల్/ కిరోసిన్, స్టవ్‌లు, లాంతరు, పేలుడు రసాయన పౌడర్, యాసిడ్‌లు ఇతర పేలుడు/మండేమండే స్వభావం గల వస్తువులను తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా, ప్రచార సాధనాల ద్వారా, సోషల్ మీడియా, డిజైన్ చేసిన ట్వీట్లు, బ్యానర్లు పోస్ట్ చేయడం, వీడియోలు ప్లే చేయడం, కరపత్రాలు పంపిణీ చేయడం, స్టిక్కర్లు అతికించడం రైల్వే స్టేషన్లు, రైళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు వేయడం ద్వారా విస్తృత ప్రచారం కల్పించబడింది. అదనంగా రైలు ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి స్టేషన్లలో క్రమం తప్పకుండా ప్రకటనలు కూడా చేయబడ్డాయి. పార్సిల్ వాన్ లీజు హోల్డర్లు, వారి సిబ్బందితో మండే స్వభావముగల వస్తువులను తీసుకెళ్లడం వల్ల కలిగే పరిణామాల గురించి వారికి అవగాహన కల్పించేందుకు అవగాహన సమావేశాలు కూడా నిర్వహించబడ్డాయి. పార్సిల్ సిబ్బంది, పార్శిల్, కూలి పోర్టర్‌లు, స్టేషన్‌లో క్యాటరింగ్ సిబ్బంది, ప్యాంట్రీ కార్ సిబ్బంది, ఓబిహెచ్ఎస్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉ ద్యోగులు మొదలైన వారితో కూడా అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి. అదనంగా, రైలు వినియోగదారులు, ప్రయాణికులే సంరక్షణమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. ఈ చర్యలన్నీ రైల్వే ఆస్తుల భద్రతకు సంబంధించి రైలు వినియోగదారులలో అప్రమత్తతకు దారి తీశాయి. గుంతకల్ డివిజన్‌లో వివిధ రైల్వే స్టేషన్లలో అక్టోబర్ 18 నుంచి నవంబర్ 16 వరకు 30 రోజుల వ్యవధిలో 193 తనిఖీలు, వివిధ రైళ్లలో 50 తనిఖీలు, ఇతర రైల్వే స్థలాలైన యార్డులు, వాషింగ్ లైన్లు మొదలైన వాటిలో 05 తనిఖీలు నిర్వహించింది. దీంతోపాటు రైల్వే ప్రాంగణాల్లో ధూమపానం చేసే 150 వారిపై కేసులు నమోదు చేశామన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం



## నాగుల చవితి వేడుకల్లో మేయర్ కుటుంబం



ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోస్తే సర్వ రోగాలు హరిస్తాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం మేయర్ దంపతులు ఆరిలోవ పరిధిలోని స్కిల్ డెవలప్మెంట్ వస్తావన్నా నర్సరీలో నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోశారు. ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ ప్రకృతి మావన మనుగడకు జీవనాధారమైనదని, మన పూర్వీకులు ప్రకృతి వనరులను ఆరాధించారని తెలిపారు. కార్తీకమాస చతుర్ధి రోజున నాగుల చవితి రోజు హిందువులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు వేసి పూజ చేస్తారని తెలిపారు. ఈ రోజున పాములను పూజిస్తే సర్వ రోగాలు హరిస్తాయని మేయర్ దంపతలు తెలిపారు.

## విజయసాయిరెడ్డికి సాదర స్వాగతం



విశాఖ విచ్చేసిన వైఎస్ఆర్సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డిని గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రీజనల్ చైర్‌పర్సన్ మాధవి వర్మల, వైఎస్ఆర్సిపీ మహిళా జోనల్ ఇంచార్జి బెండాళం పద్మావతితో కలిసి స్థానిక విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

## జగన్ పాలనలో స్థూల ఉత్పత్తిలో వృద్ధి

### - కులగణనకు పురంధేశ్వరి అనుకూలమా? వ్యతిరేకమా?- ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా వృద్ధి సాధించిందని, ఏటా సగటున 12.70శాతం వృద్ధితో అన్ని రంగాల్లో భారీ వృద్ధి నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. గత చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో 8,73,721.11 కోట్లుగా ఉన్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి, సీఎం జగన్ పాలనలో 2022- 23లో 13,17,728.15కోట్లు వృద్ధి నమోదు చేసిందన్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో జగన్ పాలనలో రాష్ట్ర జీఎస్ డీపీ 4.44 లక్షల కోట్లు వృద్ధి నమోదు చేసిందన్నారు. రాష్ట్రంలో భూమి సంబంధిత సమస్యలన్నింటికీ ఒకేసారి పరిష్కారం చూపిస్తూ సీఎం జగన్ చేపట్టిన సంస్కరణలు దేశానికే ఆదర్శమని, పేదోడికి ప్రభుత్వం అందించిన భూమిపై యాజమాన్య హక్కులు కల్పిస్తూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఈ నిర్ణయంతో - మిగతా 11లో

## ఓర్వలేకే ఓటర్ లిస్టులపై అసత్యప్రచారాలు

### - రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు వెల్లడి

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు ఓటర్ లిస్టులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ఈమేరకు బాలయ్యశాస్త్రి లేఔట్‌లోని ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. విశాఖ ఉత్తరంలో ఓట్లు మాయం అని ఈనాడు దినపత్రికలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సమాచారం మేరకు అని రాష్ట్ర వ్యాప్తంగా ఒక వార్త రావడం జరిగిందని బాలయ్యశాస్త్రీ లేఅవుట్‌లో గల డోర్ రెంబర్ 49-54-8లో 67ఓట్లు ఉన్నట్లు పేపర్‌లో ప్రచరించారు. కానీ అవి అసత్య ఆరోపణలన్నారు. అక్కడ ఏ డోర్ నెంబర్‌తో ఎన్ని ఉన్నాయన్నది మీడియా వారి సమక్షంలో అక్కడికి వెళ్లి పరిశీలించి ఓటర్ లిస్ట్‌లో ఈ డోర్ నెంబర్‌తో ఎన్ని ఉన్నా యన్నది విపులంగా వివరించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచే సత్తా లేకనే ఎలక్షన్ కమిషన్ మాట్లాడి ఎన్నికలనే ఆపెంచేస్తానని చంద్రబాబునాయుడు దత్తపుత్రుడు పన్‌కళ్యాణ్, విష్ణుకుమార్‌రాజు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు గ్యారంటీ లేదన్నారు. జనసేన పార్టీ వారాహియాత్ర -మిగతా 11లో



## సామాజిక బస్సుయాత్రను జయప్రదం చేయాలి

### -ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి పిలుపు



11లో

### 20న మాజీ ఉప రాష్ట్రపతి

## వెంకయ్యనాయుడు రాక



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈనెల 20న విశాఖకు రానున్నారు. ఆరోజు ఉదయం విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి 9.05 గంటలకు విశాఖ చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి నేరుగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు అతిథిగృహానికి చేరుకుని బస చేస్తారు. 21న విశాఖలోనే ఉంటారు. 22వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు బీచ్ లాన్ పార్కు, బీచ్‌రోడ్డులో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. 23న అతిథిగృహంలోనే ఉంటారు. 24వ తేదీ ఉదయం 11 గంటలకు డాక్టర్ వై.లక్ష్మీ ప్రసాద్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం 4.35 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుని తిరిగి హైదరాబాద్‌కు వెళ్తారు.

## ఏపికి తుపాను ముప్పు లేనట్టే..!



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలపడినట్టు అమరావతి వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది రేపు బంగ్లాదేశ్ వద్ద తీరం దాటే అవకాశం ఉండటం వల్ల మనకు ముప్పు తప్పినట్టేనని తెలుస్తోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని

## స్కైలాంగ్ అపార్ట్మెంట్ బ్రోచర్‌ను ప్రారంభించిన ముత్తంశెట్టి





11లో

## నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

### - బైకును ఢీకొట్టిన కాంక్రీట్ మిక్సర్ లారీ- ఇద్దరు యువకులు మృతి



11లో

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా కృషి

### -బిజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు



గాజువాక, నవంబర్17,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కార్మాగారం ఎట్టి పరిస్థితిలో ప్రవేటీకరణ జరగదని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా, ఆర్ధికంగా నిలదొక్కుకునేలా తన వంతు కృషి చేస్తాననేబిజేపి ఎంపి జీవీయల్ నరశింహారావు భరోసా ఇచ్చారు.శుక్రవారం విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలను పరిష్కరించాలని, స్టీల్‌ప్లాంట్‌ను రక్షించాలని, అందుకు చొరవ చూపాలని కోరుతూ సీనియర్ స్టీల్‌ప్లాంట్ వర్కర్ల యూనియన్, ఎడ్యుక్యూటివ్ యూనియన్ ప్రతినిధులు జీవీయల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఇటీవల స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ప్రక్రియ ఆగిపోయిందని పత్రికముఖంగా ప్రకటించడంతోపాటు, స్టీల్‌ప్లాంట్ స్వయం సమృద్ధికి వచ్చి, లాభాల బాట పట్టేందుకు అవసర మైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని జీవీయల్ స్పష్టం చేసిన నేపధ్యంలో త్వరలో జరిగే బోర్డు మీటింగులో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు,అవసరమైన చర్యలు, తీసుకోవలసిన నిర్ణయాల గురించి చర్చించాల్సిన వివిధ అంశాల గురించి స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు జీవీయల్‌తో కూలంకషంగా చర్చించారు. ఇప్పటికే తాను పనితీరు మెరుగు పర్చటానికి కేంధ్ర మంత్రులతో, అధికారులతో, ఎన్ఎండిసి యాజమాన్యంతో ఆర్ఐఎన్ఎల్ బోర్డు సభ్యులతో ఆర్ఐఎన్ఎల్ చైర్మన్‌తో అనేక మార్లు మాట్లాడామని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా, ఆర్ధికంగా నిలదొక్కుకునేలా తాను అన్ని విధాలుగా ప్రయత్నిస్తానని జీవీయల్ యూనియన్ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. దీంతో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషికి కృతజ్ఞతలను తెలియజేసినట్లు యూనియన్ ప్రతినిదులు తెలిపారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవ



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

సింహాచలం పంచగ్రామాల సమస్య పరిష్కారానికి మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సింహాచలం పంచగ్రామాల పరిధిలో స్థిరనివాసం ఏర్పరుచు కున్న స్థానికులందరి ఇళ్ల మరమ్మతులు చేసుకొకుండా కోర్టులో కేసు వేయడం వల్ల గత కొన్ని సంవత్సరాల నుంచి వాళ్ళ వారి ఇళ్ల శిథిలావస్థకు చేరుకున్న వాటిని మరమ్మత్తులు చేసుకునే అవకాశం లేకపోవడంతో స్థానికులు విషయాన్ని ముత్తంశెట్టికి చెప్పుకోగానే ఆయన వెంటనే స్పందించి సమస్యను వై వి సుబ్బారెడ్డితో పాటు సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడంతో సిఎం సానుకూలంగా స్పందించి ఆయన ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో ఏవైతే శిధిలావస్థకు చేరుకున్న ఇళ్ల మరమ్మత్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది. దీనివల్ల ఇళ్ళు మరమ్మతులు చేసుకునే అవకాశం కల్పించడింది అలాగే సింహాచలంలో చందన ఉత్సవాలు జరిగేట ప్పుడు భక్తులు తాకిడి వల్ల ప్రయాణీకులు వల్ల వాహనాలు వల్ల అలాగే చుట్టుపక్కల అత్యధిక జనాభా నివాసితులు ఉండటం -మిగతా 11లో

## ఏజెన్సీకి చేరుకున్న వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర రథాలు



11లో

## రైతుకు తోడ్పాటునందించాలి

### - అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



11లో

## డిసెంబర్ 4 నుంచి సమ్మె సైరన్

బ్యాంకుల్లో శాశ్వత ఉద్యోగులను నియమిస్తూ ఔట్ సోర్సింగ్ సేవలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల నాలుగో తేదీ నుంచి 11 వరకు సమ్మె నిర్వహిస్తున్నట్టు బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఒక ప్రకటనలో తెలిపాయి.





## నక్కపల్లిలో నాగులచవితి వేడుకలు

నక్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని అనేకగ్రామాలలో శుక్రవారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాలలో పంటపొలాలలో ఉన్న మట్టిపుట్టలకు పూజలు నిర్వహించారు.పాలు, గుడ్లు, చలిమిడి, చిమ్మిలి, రాగి, వెండి నాగసర్పాలు పుట్టకలుగుల్లో వేసి మొక్కులు చెల్లించుకున్నారు. దీపారాధనలుచేసి పుట్టలకు కుటుంభసమేతంగా ప్రదక్షిణలు చేసారు. పిల్లలు బాణాసంచా పేల్చారు. పూర్వంనుంచి సర్పారాధనకు హిందువులు ఎంతో ప్రాధాన్యత ఇస్థారు. మండల కేంద్రమైన నక్కపల్లి సహా అన్నిగ్రామాలలో నాగులచవితి వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం

నక్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త



క్రీడలు మానశిక వికాశానికి దోహదపడతాయని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యా యుని (పిడి) ఆదిలక్ష్మి అన్నారు. నక్కపల్లిమండలం చినదొడ్డిగల్లులో శాఖాగ్రంధాల యాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో పాఠశాల పిడి ఆదిలక్ష్మి విద్యార్ధులకు వాలీబాల్, కోకో, కబాడి, మ్యూజికల్‌చైర్ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసంధర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధికమిటీచైర్మన్ అప్పలరాజు, ఉపాధ్యాయులు వెంకటరమణ, విజయ, శ్రీనివాస్, మునిషాబేగం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి మరమ్మతులకు అనుమతి

### పంచగ్రామాల భూవివాదానికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు

### త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం: ముత్తంశెట్టి

సింహచలం ప్రభాతవార్త నవంబరు 17

- సింహ చలం దేవస్థానం పంచగ్రామాలోని నిర్మాణాలు మరమ్మతులకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామాని భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి .శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పంచగ్రామాల్లో నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వేలాది మంది నివాసితులు ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలలో ప్రజలకు మేలుకలుగుతుందని అన్నారు. భూవివాదం న్యాయస్థానం పరిధిలో ఉందని త్వరలోనే అన్నింటికి పరిష్కారం వస్తుందని ఎమ్మెల్యే ఆశా భావం వ్యక్తం చేశారు. బి.ఆర్.టి.ఎస్.రోడ్డు సమస్యలు కూడా పరిష్కారం వస్తుందని అన్నారు. దేవస్థా నానికి వచ్చే భక్తుల సంఖ్య జరిగిన కాలంలో గణనీయంగా పెరిగిందని అన్నారు.రహదారి విస్తరణ పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. కేంద్రప్రభుత్వ ప్రసాద్ పథకం పనులు దేవస్థానంలో త్వరలో శంకుస్థాపన జరుగుతుందని అన్నారు.అంతకు ముందుకు ఎమ్మెల్యే ప్రభుత్వ ఆదేశాలు పత్రాలను స్వామివారి సన్నిధిలో పూజ చేయించారు.ఎమ్మెల్యే వెంట ఆదివాసిల సహకార పరపతి సంఘం అధ్యక్షులు కి.ర్.స్వామి ,98వ వైసిపి ఇన్చార్జ్ ఎ.ర్.వరహానరసింహం ,వరదా నరసింహామూర్తి ,సింహగిరి వర్తక సంఘం అధ్యక్షుడు ముగ్గ .కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిగా నాగార్జున



రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిగా డా.నాగార్జున విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ పనిచేసిన డా.సేవా సుజి పిజి చదువులు నిమి త్తం వెళ్ళడం జరిగింది. నూతన వైద్యాధికారి డా.నాగార్జున మాట్లాడు తూ తాను సామర్లకోటలో రైల్వే కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసరుగా పనిచేసే నన్నా రు. రాజమండ్రి కిమ్స్ హాస్పటల్ లో పనిచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగు లకు అందుబాటులో ఉండి వైద్యసేవలను అందిస్తానని డా.నాగార్జున వెల్లడించారు. ఈకార్యక్ర మం లో డా.యామిని ప్రియ, సుధాకర్, కంటెం శ్యామల్, సుకుమార్, ఆరోగ్యమిత్ర రాజబాబు పాల్గొన్నారు.

## నేడు దూసరపాములో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

### మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో 18 తేదీన శనివారం బాబు ష్యూరిటీ..భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈకార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి (నియోజకవర్గ ఇన్చార్జి), శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ వస్తున్నారని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్చార్జి ముప్పన కేశవ్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. మండలంలో గల పార్టీ ఐదుగురు యూనిట్ల ఇన్చార్జులు, 50 బూత్ ల ఇన్చార్జులు , పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పెద్దిరాజు కోరుచున్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

కశింకోట, నవంబరు 17 ప్రభాతవార్త



నాగులచవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో మండల ప్రజలు శుక్రవారం జరుపుకున్నారు.ఉదయం 7 గంటల నుండి 11.30 గంటల వరకు నాగులచ వితి వేడుకలు ఘనంగా జరిపారు.నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా బయలుదేరి పంట పొలాల్లో గల పుట్టల వద్ద ప్రత్యేక అలంకరించి పూజలు జరిపి పాలు పోసి నాగేంద్రున్ని మొక్కు కున్నారు. అత్యంత వేడుకగా ప్రజలు నాగులచవితి వేడుక జరిపారు.మండల కేంద్రమైన కశింకోటలోని గల గాడివీధిలో నాగేంద్రుని ఆలయంలో నాగులచవితి పర్వదినం సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రెయిన్‌బోలో వరల్డ్ ప్రీమెచ్యూర్ డే

ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న రెయిన్ బో హాస్పటల్లో శుక్రవారం వరల్డ్ ప్రీ మెచ్యూర్ డే వేడుకలు చిన్నారులు వాళ్ళ తల్లిదండ్రులు మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భం గా రెయిన్ బో లో జన్మించిన 20 మంది ప్రీమెచ్యూర్ శిశువుల విజయాన్ని, వారి తల్లిదండ్రులతో పాటు హాజరైన అతిథుల సమక్షంలో వేడుకగా జరుపుకున్నారు. గర్భిణీ స్త్రీలు ఆస్పత్రిలో నెలలు నిండకముందు పుట్టిన ప్రీ మెచ్యూర్ బేబీలకు ఎటువంటి ప్రాణాపాయం కలగకుండా కాపాడడంలో విజయవంతంగా వైద్యం అందించడంలో ముందుందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్య బృందం వెల్లడించారు. తల్లిదండ్రులు పంచుకున్న హృదయాన్ని హత్తుకునే కథలు ఈ వేడుకల్లో విశేషంగా నిలిచాయి. వైద్య బృందంతో కలిసి నెలలు నిండని శిశువులకు అత్యున్నత స్థాయి సంరక్షణను అందించటంలో రెయిన్ బో ఆసుపత్రి మించిన ఆసుపత్రి ఉండదని చిన్నారుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. వైద్య సహాయాన్ని అందించి, ఎక్కువ మంది శిశువులను రక్షించి, మరింత మంది చిన్నారులకు వారి కుటుంబాలకు చిరునవ్వులు అందించటమే మా లక్ష్యమని రెయిన్ బో వైద్యు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో వైద్యులు డాక్టర్ విశాల్ జె కోలే, డా॥ అన్వేషి అమిట, డా॥ బాల శ్రీలతపులి, డా॥ రాగసుధ, డా॥ శైలజ, డా॥ నిహారిక అల్లు, డా॥ సరోజ పాల్గొన్నారు.

## వినియోగాల పరిష్కార వేదిక దృషికి విద్యుత్ సమస్యలు

### -ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, నవంబర్ 17, ప్రభాతవార్త



ఆర్ ఇ సి ఎస్ కేంద్ర కార్యాలయం కసింకోట లో విద్యుత్ వినియోగదారుల పరిష్కర వేదిక చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి బి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఆర్ ఇ సి ఎస్ సంస్థ అధికారుల నుంచి ఉద్యోగుల నుంచి సరైన సేవలు అందన యడల తమరు రాతపూ ర్వకంగా మాకు ఫిర్యాధు ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించి విద్యుత్ వినియోగదారులు సమస్యపై నిర్లక్ష్యం ఎటువంటి జాప్యము జరిగినట్లేయితే విద్యాత్ అధికారలపై చర్యలు తీసుకొని వినియోగదారుకి న్యాయం చేయాలని ఉద్దేశంతో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిం దని శ్రీకాకుళం విశాఖ ఉమ్మడి జిల్లాలు ఈస్ట్ వెస్ట్ గోదావరి జిల్లాల వరకు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అగనంపూడి పునవాస కాలనీలో లో వోల్టేజ్ వల్ల వినియోగదారుల పరిష్కార వేదిక పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అగనంపూడి పునవాస కాలనీలో లో వల్టేజ్ వల్ల వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని కావున పునరావాస కాలనీలో ప్రత్యేక విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని విద్యుత్తు ఏర్పాటు చేయాలని సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని విద్యుత్తు ఉద్యోగుల సంఖ్య పెంచాలని అగనంపూడి సెక్షన్ కార్యాలయం పరిధిలో విద్యుత్ ఎక్కువ కనెక్షన్ లు ఉండటం వల్ల దువ్వాడ ప్రాంతంలో మరో సెక్షన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని 2018సంవత్సరంలో విద్యుత్ అదనపులోడు కొరకు సోమ్ము కట్టిన విద్యుత్ దారులకు వన్‌ఫేస్ నుంచి త్రీఫేష్ తక్షణమే మారా్చలని విద్యుత్ ఉద్యోగుల్ని ప్రక్షాళన చేయలని వేదిక చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. పిజిఆర్ఎఫ్ సభ్యులు హరిబాబు వి జగన్నాధరావు డాక్టర్ ఆర్ సురేంద్ర నోడల్ ఆఫీసర్ జి వెంకటేశ్వరరావు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ అగనంపూడి ఆర్ ఇ సి ఎస్ సెక్షన్ కార్యాలయం డిపిఇ దాసరి శివప్రసాద్ వినియోగదారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆర్థిక సహాయం



అగనంపూడి, నవంబర్ 17, ప్రభాతవార్త

జివిఎంసీ 85వ వార్డు అగనంపూడి పెదమడక లో సర్వహిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల అర్హులైన నిరుపేద వృద్ధులకు వింతంతువులకు వికలాంగులకు ఇస్తున్న పింఛన్ లు 75మందికి ఒక్కొక్కరికి రూ. 200/-రూపాయలు చొప్పున ఫించన్లు , పాత అగనంపూడి కు చెందిన క్షతగాత్రుడైన కుటుంబానికి నెలకు సరిపడా 25కేజీ బియ్యం పప్పులు, పంచదార తదితర నిత్యవసర సరకులు ట్రస్ట్ చైర్మన్ మరా మస్తాన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడమైనది ఈసేవా కార్యక్రమంలో మహాత్మాగాంధీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు ట్రస్ట్ ప్రధాన సలహాదారు పట్టా రామ అప్పారావు, ట్రస్ట్ ఫౌండర్ గుదే సుశీల గజేంద్రరావు, వైస్ చైర్మన్ కడిమి హనుమంతరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు శీరంశెట్టి గోవిందరావు సంయుక్త కార్యదర్శి లక్కరాజు రాము, డైరెక్టర్ పిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డీవీఈవోగా బి.రాధ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



దేవరాపల్లి జూనియర్ కాళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న బి. రాధ విశాఖపట్నం జిల్లా డీవీఈవో (ఎఫ్. ఎ.సి) గా బాధ్యతలు స్వీకరించారు రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు కమిషనర్ బి రాధకు విశాఖపట్నం జిల్లా డీవీఈవో గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈ నెల 14న ఉత్తుర్వులు అప్పగిస్తూ ఈ నెల 14న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జునను శుక్రవారంతన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నీరజ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

రాంజీ ఎస్టేట్ కంచరపాలెం ఏరియాలో నీరజ హెల్పిర్గ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళింగ కోమట్ల రాష్ట్ర అధ్యక్షులు లాడి కిషోర్ కుమార్ శ్రీనివాస్, దాసు మాస్టర్ త్రినాథ్ , మాస్టర్ వెంకటేశ్ మాస్టర్ వల్లు రాజు పాల్గొన్నారు. నీరజ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ఫౌండర్ ఎస్.కె రత్నం పాల్గొని మాట్లాడుతూ తనకు సేవా కార్యక్రమాలు చేయడం ఇష్టమని తనకు అవకాశం ఉన్నప్పుడల్లా ఆశ్రమాలకు వెళ్లి సేవలను అందించేవారని ఒంటరిగా అందరికీ సాయం అందించటం కష్టమని తలచి అందరి ఆదరాభిమానంతో నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించామని ఈ ట్రస్ట్ ఆనాధ పిల్లలకు ఉచిత విద్య, తమ విద్యాసంస్థల ద్వారా అందిస్తామని అందుకు తన తోటి కరస్పాండెంట్స్ కూడా సహకరిస్తారని తెఇపారు పేద పిల్లలకు, ముసలి వాళ్లకు మెడికల్ క్యాంప్స్ పెట్టి ఉచితంగా ముందులు ఇస్తామని కాలుష్య నివారణకు చెట్లు నాటుతామని పేదవారికి అనన వస్త్రదానాలు చేస్తామని తెలిపారు. ట్రస్ట్ ప్రారంభోత్సవానికి 150మందికి పైగా చీరల పంపిణీ , 250మందికి పైగా అన్నసమారాధన చేయడం సంతోషదాయకమని తెలిపారు. ఈకార్యక్రమంలో కార వ్యవర్గ సభ్యుల కె మహాలక్ష్మి, బి కె కిషోర్, డి బి యమ్ కృష్ణ, ఎమ్ రాజ్‌కుమార్, అనంతలక్ష్మి, అజయ్ కుమార్, శ్రీమణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్స్ స్టూడెంట్స్ ఫౌండర్ సభలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగుల స్పందనకు 46వినతులు

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ప్రాంగణంలోని డీఆర్వో కార్యాల యం లో శు క్రవారం నిర్వహించిన ఉద్యోగుల స్పంద నకు 46 వినతులు వచ్చాయి. జిల్లా మండల కార్యాల యాల్లో విధులు నిర్వహించే వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఫిర్యాదులను అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఏవో ఈశ్వరరావు ఉద్యోగుల నుంచి వినతలను స్వీకరించారు నిర్ణీత కాలంలో వీటికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఆర్వో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఉద్యోగుల సౌకర్యార్థం ప్రతి నెలా మూడో శుక్రవారం ఉద్యోగుల స్పందన నిర్వహిస్తున్న విషయం విధితమే.

## ఎస్‌కోట నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్‌గా చౌక్కాకుల అప్పారావు

జగదాంబ,నవంబర్ 17, ప్రభాతవార్త



ఎపి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నియో జకవర్గాల కన్వీనర్లు, కో కన్వీన ర్లుగా విడుదల చేసిన జాబితాలో శృంగవరపుకోట (ఎస్‌కోట) నియోజకవర్గం కో కన్వీనర్‌గా చౌక్కాకుల అప్పారావును నియమించారు. ఈ సందర్భంగా నా మీద నమ్మకం ఉంచి నన్ను శృంగవ రపుకోట నియోజకవర్గం కో కన్వీనర్‌గా నియమించినందుకు బిజెపి రాష్ట్ర నాయకత్వానికి , విశాఖపట్నం నియోజ కవ్గం అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి పారు. తన మీద నమ్మకంఉంచి ఈ భాధ్యతలనను అప్పగించినందుకు పార్టీ అభివృ ద్ధికి శక్తి వంచన లేకుండా కృసిచేస్తానని చౌక్కాకుల అప్పారావు తెలిపారు.

## నాగులచవితి పర్వదిన సందర్భంగా నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు

విశాఖపట్నం ప్రభాతవార్త



## మధుమేహ వ్యాధిగ్రస్తులకి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

భారతదేశపు మొట్టమొదటి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్ ని విడుదల చేసినట్లు యుఎస్‌వి ప్రైవేట్ లిమిటెడ్ బయోజెనోమిక్స్ ప్రకటించాయి మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగు పరుస్తుంది భారతదేశంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుంది భారతదేశంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మధుమేహం నిలుస్తుంది దేశపు జనాభాలో 11.4శాతం అంటే 101 మిలియన్ ల మంది ఈసమస్యతో బాధపడుతున్నారు. అదనంగా 136మిలియన్ల మంది ప్రీ డయాబెటిక్ గా మారే అవకాశం కలిగి ఉన్నారు. ఇన్సుక్విక్ అనేది మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తి వంద శాతం స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి తయారు చేయబడింది.ప్రపంచ నాణ్యతా ప్రమాణాల కోసం అత్యంత క్లిష్టమైన క్లినికల్ పరీక్షలను ఎదుర్కొంది. ఇది అన్ని మెట్రోలు టైర్ టైర్ వన్ టైర్ టు నగరాల్లో అందుబాటులో ఉంటుందని ప్రతినిధి వెల్లడించారు.

## గాజువాకలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి

### -పుట్టల వద్ద పోటెత్తిన భక్తులు

గాజువాక నవంబర్16,ప్రభాతవార్త



నియోజకవర్గంలో శుక్రవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే పుట్టవల వద్దకు చేరుకొని భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు చేసారు. కొన్ని ప్రాంతాలలో కృత్రిమ పుట్టలను తయారుచేసి పాలు పోసి పూజలు చేసారు.సహజంగా ఏర్పడిన పుట్టలలో పాలు పోయడం వలన పుట్టలో ఉన్న పాములు చనిపోయే ప్రమాదం ఉన్నందున కృత్రిమ పుట్టల వద్ద పూజలు చేసినట్లు భక్తులు తెలిపారు. పెదగంట్యాడ, గాజువాక, అక్కిరెడ్డిపాలెం, కూర్మన్నపాలెం, దువ్వాడ, స్టీల్ ప్లాంట్ మల్కాపురం సింధియా,శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో పుట్టల వద్ద భక్తులు పోటేత్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. తెల్లవారు జామునుంచే భక్తులు పుట్టలవద్దకు పిల్లలు పాపలతో చేరుకొని నాగదేవతకు ఇష్టమైన పాలు, చిమిలి(నువ్వుఉండలు), తాటి బుర్రగుజ్జు, గుడ్లు నైవేద్యంగా సమర్పించారు. తంగిడి పూలతో దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా భక్తులు మాట్లాడుతూ దిపావళి తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్దిని నాగుల చవితి అని అంటారని, నాగుల చవితి సందర్భంగా పుట్టకు పూజలు చేస్తారని అన్నారు. నాగుల చవితి రోజున నాగేంద్రుని శివభావంతో పూజిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం అని అన్నారు. నాగదేవతకు నోములు నోచేవారికి కోరిన కోర్కెలు తీరుతాయనేది భక్తుల విశ్వాసం అని అన్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనదని కనుక దానిని దైవస్వరూపంగా భావించి పూర్వీకులు చెట్టును, పుట్టను, రాయిని, రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూ వస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే నాగుపామును కూడా నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తున్నారని భక్తులు తెలిపారు.

పెదగంట్యాడ......సీతానగరం కొండ వద్ద నాగేంద్రునికి నాగుల చవితి సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 75వ వార్డు కార్పోరేటర్ పులి లక్ష్మిబాయి కుటుంబ సమేతంగా పాల్గొని పుట్టవద్ద పాలుపోసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పులి రమణరెడ్డి, పేరుమాళ్ళు, పులి రాజారెడ్డి, పెంటయ్యరెడ్డి, చుక్కశ్రీరాములు, కుమారి, అప్పలనర్సమ్మ, పులి పాల్గొన్నారు.

## ఘనంగా మెడికవర్‌లో ప్రీమెచ్యూరిటి డే



జగదాంబ,నవంబర్17, ప్రభాతవార్త

నెలలు నిండకుండానే ముందుగా జన్మించిన శిశువుల గురించి అవగాన కల్పించేందుకు ఏటా నవంబర్17న ప్రపంచ ప్రీమెచ్యూరిటి డే దినోత్సవాన్ని జరుపుకుంటాము. ముఖ్యఅతిధిగా జిల్లాకలెక్టర్ మల్లిఖర్జున జ్యోతిప్రజ్వలనతో వుడాఎరీనాలో ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 15 మిలియన్లపిలలు నెలలు నిండకుండానే పుడుతున్నారు. నెలలు నిండకుండా అంటే23 నుంచి 37 వారాల మధ్యపుట్టే పిల్లలందరిని ప్రీమోచ్యూర్‌బేబిస్‌గానే పరిగనించాలి అయితే 37 వారాల కంటే ముందు పుట్టే పిల్లలు ప్రి మోచ్యూర్ కోవలోకి వస్తే, 28 వారాల లోపే పుట్టే పిల్లలు 'ఎక్స్‌ట్రీమ్ ప్రిమెచ్యూర్ కోవకు చెందుతారు. వీళ్ళలో అందరూ పుడుతూనే ఆరోగ్యసమస్యలు వెంట తెచ్చుకోవడం తోపాటు ఎదిగేక్రమంలోకూడా ఎన్నో రకాలసమస్యలకు లోనవుతారు. మరీ ముఖ్యంగా తల్లి గర్భం నుంచి అత్యంత తక్కువసమయంలోపే బయటపడే ఎక్స్‌ట్రీమ్‌ప్రిమెచ్యూ పిల్లలకు సమస్య లు ఒకింత ఎక్కువే అని చెప్పాలి. శిశువులోపల ఉన్న అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందవు. ఆ శిశువుకు ప్రత్యేక శ్రద్ధ , అదనపు సంరక్షణ తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే శిశువుల అభివృద్ధి, గర్భం వెలుపల ఆధారపడి ఉంతటుంది. కనుక నెలలు నిండకుండా జన్మించిన శిశువులలో న్యూరో డెవల ప్మెంట్, చాలా శ్వాసకోశ భాధలు ఉంటాయి. దీనికి కారణం శిశువుల ఊపిరితిత్తులు తగినంతగా పరిపక్వం చెందకపోవడం, ఊపిరితిత్తుల సాధారణ పనితీరుకు సహాయపడే సర్ఫాక్టెంట్ అనే పదార్థం శిశువులలో లేకపోవడం. ఇది వారు తీవ్రమైన శ్వాసకోశబాధ, శ్వాసకోశ వైఫల్యానికి గురయ్యేప్రమాదం ఉంటుంది. ఈ కార్యక్రమంలో సుమారు 200 కుటుంబాలు పాలుపంచుకున్నారు. డాక్టర్‌లు విద్యరమ, గీతవందన,రాధిక, విజయ్, మౌనిక,సెంటర్ హెడ్‌శ్యామల పిఆర్ఒ ఆనంద్ పాల్గొన్నారు. చివరిగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఘనంగా అయ్యప్పస్వామి అంబలంపూజ

జగదాంబ, నవంబర్ 17, ప్రభాతవార్త



అంబలం పూజ మహోత్సవం బాల మణికంఠ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప స్వామి అంబలం పూజ మహోత్సవం ప్రసాదు గురుస్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. జగదాంబ సెంటర్ సమీపంలో ఉన్న సాలిపేటలో పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. సుమారు 200 మంది మహిళలు కళశాలతో సాలిపేటలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం వద్ద నుంచి పల్లకిలో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి కెజిహెచ్ మీదుగా జగదాంబ నుంచి సాలిపేకు చేరుకున్నారు. అక్కడ కోలాటం వంటిపలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అయ్యప్పస్వామి అంబలం పూజ అత్యంత వైభవంగా జరిగింది. నాయకులు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, వైయస్సార్సీపి నాయకులు సత్యనారాయణ సహకారం అందించారు. స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. సుమారు 600 మంది వరకు భక్తులు పాల్గొని అంబలం పూజను ఘనంగా నిర్వహించారు.

ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న
మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## మూడోత్రైమాసికంలో 31 శాతం వృద్ధినినమోదు చేసి కెఎస్‌బి

జగదాంబ,నవంబర్ 17, ప్రభాతవార్త

జూలై1 నుండి సెప్టెంబర్ 2023 వరకు మూడోత్రైమాసికంలో 31 శాతం వృద్ధినినమోదు చేసిన కెఎస్‌బి లిమిటెడ్. భారతదేశ ప్రముఖ పంపులు, వాల్వ్‌ల తయారీ సంస్థలలో ఒకటైన కెఎస్‌బి లిమిటెడ్ గత సంవత్సరంతో పోలిస్తే మూడో త్రైమాసికంలో సాధించిన 31శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో సాధించిన రూ.5,637 మిలియన్ల అమ్మకా విలువగత సంవత్సరం కంటే 31శాతం పెరి గింది. 2023లో3 త్రైమాసికాలో్ల అమ్మకాల విలువరూ.16,446 మిలియను , ఇది గత సంవత్స సరం ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 27 శాతం పెరిగింది.సిబిఇ వాల్వ్ విభాగం 2023లో ఇప్పటి వకు అత్యధిక ఆర్డర్లు పొందింది. రూ.రూ3173 మిలియన్లను నమోదు చేసింది. న్యూక్లియర్ బిజినెస్ 6న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి ఆక్సిలరీ పంపుల కోసం రూ.551 మిలియన్ విలువైన ఆర్డర్నుఉ పొందింది.ఇవి కార్యాచరణ సామర్థ్యాన్ని లాభదాయ కతను మెరుగుపరుస్తాయి. ముందు సాగుతున్న క్రమంలో కెఎస్‌బి శ్రేష్టత,సుస్థిరత్వం సాధిస్తూ, వాటాదారు లందరికిశాశ్వత విలువను సృష్టించడం పట తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## బీసీ రాజ్యాధికారం కోసం రధయాత్రకు నగర మేయర్‌కు ఆహ్వానం

ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో బీసీల రాజ్యా ధికారం కోసం మరో స్వతంత్ర పోరాట రధయా త్రకు ఆత్మీయ ఆహ్వానం అందిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ పెదగదిలి మేయర్ క్యాంపు కార్యలయం వద్దకు వచ్చి స్వయంగా ఆత్మీయ ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెనకబడిన తరగతుల వారి రాజ్యాధికారం కొరకు మరో స్వాతంత్ర పోరాట రధయాత్ర కొరకు రాష్ట్ర అధ్యక్షులు ఆహ్వానం అందిం చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీ సంక్షేమానికి పెద్దపీట వేశారని, జనగణన అనుగుణంగా ఇతర రాజకీయ పార్టీలు వెనకబడిన కులాల కొరకు అధిక శాతం చట్టసభలలో సీట్లు కేటాయించాలని తెలిపారు. డిసెంబర్ 7న శ్రీకాకుళం జిల్లా నుండి 100 నియోజకవర్గాలలో 40 రోజులు పాటు ఈ యాత్ర కొనసాగుతుందని, లక్ష మందితో తిరుపతిలో రధయాత్ర ముగింపు అవుతుందని తెలిపారు.

## రచయిత యండమూరి వీరేంద్రనాధ్ కు లోక్ నాయక్ సాహితీ పురస్కారం

### లోక్ నాయక్ ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మిప్రసాద్ వెల్లడి



విశాఖసిటీ నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మిక లోక నాయక్ సాహితీ పురస్కారం కింద ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్ర నాధ్ ను ఎంపిక చేసినట్లు రెండు లక్షల నగదు పురస్కారం అందజేస్తామని లోక్ నాయక్ ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం ఏయూ హింధీ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ నాయర్ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారాలు ముగ్గురు విశిష్ట వ్యక్తులకు అందజేస్తామన్నారు. ఇందులో భాగంగా విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్యుడు ఇళ్ళ రామ సుబ్బారెడ్డికి , బెంగళూరులో గల తెలుగుసంఘం అధ్యక్షుబు రాధాకృష్ణరాజు, హైదరాబాద్‌లో ఉన్న కవి విల్సన్ సుధాకర్‌లకు రూ.50 వేలు వంతున లోక్ నాయక్ ఫౌండేషన్ నగదు పురస్కారంతో ఘనంగా సత్కరిస్తామన్నారు.వచ్చే ఏడాది జనవరి 18 న దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ రామారావు, హరివంశరాయ్ బచ్చన్ వర్ధంతి సందర్భంగా జరిగే లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం సభలో అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా తనకు 70 ఏళ్ళ పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 24న వాల్తేరు క్లబ్‌లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.

# మన్యంలో భక్తి శ్రద్ధలతో నాలుగచవితి

**పుట్టల కోసం పొలాలు,కొండల్లో భక్తులు అన్వేషణ**



పాడేరు,నవంబర్17,ప్రభాతవార్త: అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ఏజెన్సీలో భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ప్రజలు జరుపుకున్నారు. శుక్రవారం ఉదయాన్నే కుటుంబసభ్యులతో కలిసి పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు చేయడానికి పుట్టలు వద్దకు వెళ్లి పుట్ట ఉన్న ప్రదేశాన్ని తుప్పలు,,డొంకలను తొలగించి పట్టును శుభ్రం చేసి పుట్టలో పాలు,గుడ్లు,నిమ్మిడి,చెరుకు తదితర వాటిని పుట్టలో నాగేంద్రునికి పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం పుట్ట వద్ద మందుగుండు సామాగ్రి కాల్చి నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.అయితే పాడేరు జిల్లా కేంద్రంలో పొలాల్లో,కొండల్లో భక్తులు పుట్టల కోసం అన్వేసిస్తూ కనిపించారు.పుట్ట ఉన్న చోట ముందుగానే భక్తులు అక్కడ పూజలు నిర్వహించడంతో పుట్టలు లభ్యంకాకపోవడంతో భక్తులు పుట్టల కోసం గాలిస్తూ కనిపించారు.దీంతో పుట్టలు కనిపించడంతో హమ్మయ్య పుట్ట దొరికిందంటూ భక్తులు నాగేంద్రునికి పుట్ట వద్ద ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.మన్యంలో ప్రతీ గ్రామంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఎక్కడ చూసినా పుట్టలు వద్ద భక్తుల సందడి కనిపించింది.మన్యంలో నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# వ్యాన్ బోల్తా ప్రమాద బాధితులకు పరామర్శ

**పరామర్శించిన ఎపిమెడికల్ కౌన్సిల్ మెంబర్ - డాక్టర్ తమర్భనరసింగరావు**



పాడేరు,నవంబర్ 17,ప్రభాతవార్త: పాడేరు మండలం నలుగు పంచాయితీ రాయికోట సమీపం వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకు వెళ్లిన బొలెరో వాహనం ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో 16 మంది తీవ్రగాయాలతో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.ఈ ప్రమాద సమాచారం తెలుసుకుని ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పాడేరు జిల్లా ఆస్పత్రిలో పొందుతున్న క్షత గాత్రులను శుక్రవారం పరామర్శించారు.బాధితులకు అందుతున్న వైద్య పరీక్షలపై సంబందిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని డా.నరసింగరావు సూచించారు.వ్యాన్ ప్రమాదంలో గాయపడిన ప్రతీ ఒక్కరినీ పరామర్శిస్తూ ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని అధైర్యపడవద్దని బాధితులకు డాక్టర్ నరసింగరావు భరోసా ఇచ్చారు.ఈ ప్రమా దంలో ఈదులపాలెం గ్రామానికి చెందిన నూకరాజు మృతి చెందగా 16 మంది తీవ్రగాయాలు తగి లాయి.ఈదులపాలెంకు చెందిన వలసకూలీలు రాజమండ్రిలో వరి కోతకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రస్తుతంపాడేరు జిల్లా ఆస్పత్రిలో15 మంది గిరిజనులు వైద్య పరీక్షలు అందుతున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయాలా... వైసిపి ప్రచార కేంద్రాలా..?

**కూనవరం సిపిఎం మండల కమిటీ డిమాండ్**



కూనవరం, నవంబర్ 17, ప్రభాతవార్త : కూనవరం మండలంలో అధికార పార్టీ ప్రచార కార్యక్రమాలలో అధికారులను చేర్చడం సరియైన విధానం కాదని, ప్రచార కార్యక్రమాల్లో పాలొ ్గన్న పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.శుక్రవారం రోజున జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి పాయం సీతారామయ్య , జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావులు మాట్లాడుతూ వైసిపి నాయకులు జగనన్న నువ్వే కావాలి అనే ముందు అసలు గ్రామాల్లో మౌలిక సదుపాయలు ఏమాత్రం కల్పించారో గుర్తు చేసుకోవాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురవుతున్న భూములను నష్ట పరిహారం ఎందుకు ఇవ్వలేదో తెలియజేయాలని ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాల్లో మూడు పర్యాయాలు గోదావరి వరదలు రావడం జరిగిందని అంటూ బాధితులకు నష్ట పరిహారం ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడా రోడ్డు గాని, డ్రైనేజీలు గాని నిర్మించిన దాఖలాలు లేవని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు ఎందుకు ఇవ్వలేదని కూడా ప్రశ్నించారు. వర్షాభావ పరిస్థితులతో మండలంలో పంటలు ఎండిపోతుంటే కరువు మండలంగా ప్రకటించలేక పోయారని విమర్శించారు. మండలంలో సాగునీటికి, త్రాగునీటికి నిధులు మంజూరు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఇన్ని సమస్యలతో మండలం ఉంటే వీటికి సమాధానం ప్రజలకు చెప్పాలని వారు అన్నారు. అప్పుడే జగన్ ఎందుకు రావాలో ప్రజలు చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 22న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సదస్సు


**-బ్యానర్ విడుదల చేసిన కెవిపిఎస్**



జగదాంబ, నవంబర్ 17, ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన జరగనున్న రాజ్యాంగం కల్పించిన దళితహక్కుల రక్షణకు సామాజిక న్యాయం కోసం రాష్ట్రస్థాయి సదస్సు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం సిఐటియు జగదాంబ కార్యాలయంలో కెవిపిఎస్ జగదాంబ ప్రధానకార్యదర్శి ఎం.ఈశ్వరరావు ఆధ్వర్యంలో బా ్యనర్ విడుదలచేసారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన రాష్ట్ర సదస్సుకు పలవురు వక్తలు ప్రసంగిస్తారన్నారు. కేంద్రంలో మనువాద బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత గిరిజన ముస్లిం క్రైస్తవులపై దాడులు పెరిగాయి. దళిత స్త్రీలను మానభంగం చేస్తూ హత్యలు చేస్తున్నారని, రాజ్యాంగం పేర్కొన్న పౌరహక్కులను కాళరాస్తున్నారన్నారు. మతోన్మాద భావజాలాన్ని పెంచి పోషిస్తున్నారు. దేశాభివృద్ధికి, దళితుల అట్టడుగు వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తు దళిత ఉపాధిఅవకాశాలు కాలరాస్తున్నారు. మన దేశం సమాఖ్యంగా ఉంది అంటే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన అప్పచెప్పడానికి వ్యతిరేకిస్తూ తెచ్చిన నల్లచట్టాలను మోడీ మెడలు వంచి రద్దుచేసే వరకు రైతులు పోరాడారు.ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఉద్యోగాలను పక్కదోవ పట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయాణిస్తున్నది ఈ సందర్భంగా ఈనెల 22నడాబాగార్డెన్స్ లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎం.సుబ్బారావు, రామారావురత్నం, ఎర్రిబాబు గిరిజన సంఘం నాయకులు కె.సురేంద్ర, మత్స్యకారులు నాయకులు కె.చంద్రశేఖర్ సిఐటియు నాయకులు చంద్రమౌళి, డివైఎఫ్ఐ సంతోషకుమార్ పాల్గొన్నారు.

# పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



పాడేరు,నవంబర్ 17,ప్రభాతవార్త: కార్తీకమాసం ప్రారంభంతో పాటు నాగులచవితి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న పురాతన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ని దర్శించుకోవడానికి శుక్రవారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించు కుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే శుక్రవారం రాత్రి ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకాశదీ పారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకోవ డానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు తదితరులు ఏర్పాట్లు చేసారు.ఇదిలా ఉండగా నాగుల చవితి కావడంతో ఆలయం ప్రాంగణంలో ఉన్న పుట్ట వద్ద పాలు పోయడానికి పాడేరు ఎఎస్పీ ధీరజ్ కుటుంబ సభ్యులతో వచ్చి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నాగుల చవితి భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. ఇదిలా ఉండగా పాడేరు శ్రీ మోద కొండమ్మఅమ్మవారిని నాగులచవితి సంద ర్భంగా దర్శించు కోవడానికి భక్తులు బారులు తీరారు.దీంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

**ఆలయం వద్ద కొబ్బరి కాయల విక్రయాల షాపు ప్రారంభం:-**

పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు సౌకర్యార్థం కొబ్బరికాయలు విక్రయాల సాపును శుక్రవారం ప్రారంభించారు.ఈ షాపులో కొబ్బరికాయలు,అరటిపండ్లు,పూజా సామాగ్రి,పంచామృతాలు,అభిషేక ద్రవములు తదితర పూజా సామాగ్రి అందుబాటులో ఉంటాయని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు.

# రోజుకు లక్ష లేనిదే జెడ్సీకి నిద్రపట్టదట....?

**-కోట్లు మూటగట్టుకుంటున్న గాజువాక టౌన్ ప్లానింగ్**

**-అక్రమ నిర్మాణాలకు అడ్డా 86వ వార్డు -లోకాయుక్త ఆదేశాలు భేఖాతరు**

**-చోద్యం చూస్తున్న వడ్లపూడి తూర్పు విద్యుత్ పంపిణీ అధికారులు**

**- 'పోందూరు'పై అవినీతినిరోధకశాఖ దృష్టిసారించాలంటున్న స్థానికులు**




గాజువాక నవంబర్17, ప్రభాతవార్త

జోన్-6 జీవీయంసీ 86వ వార్డులో అక్రమ నిర్మాణాలు, అనధికార కట్టడాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఎక్కడబడితే అక్కడ టౌన్ ప్లానింగ్ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. దువ్వాడకు వెళ్ళేమార్గంలో అడుగుకొక అక్రమ నిర్మాణం కళ్ళముందు కనబడుతున్నా కళ్ళుఉన్న చూడలేని కబోదిలా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. జీవీయంసీ నుంచి రెసెడేన్సియల్ ప్లాన్‌కు అనుమతులు తీసుకొని భారీ ఎత్తున కమర్షియల్ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఇందులో కూడా భారీ ఎత్తున విఎల్‌టి ఎగ్గొట్టడం దీంతో జీవీయంసీ రావలసిన భారీ ఆదాయానికి గండిపడుతుంది. అయినా నిమ్మకు నీరెత్తినట్లు టౌన్‌ప్లా నింగ్ ఎసిపీ శ్రీలక్ష్మి, జెడ్సీ పొందూరు సింహాచలం కనీసం ఫిర్యాదులను సైతం పట్టించుకోకపోవడం వెనుక కోట్లు మూట గట్టుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. జెడ్సీకి ప్రతీ రోజూ లక్షలేనిదే నిద్రపట్టదనే వాదన బలంగా వినబడుతుంది. ఉదయం చేసేపనులకు వచ్చే కలెక్షన్‌లను లెక్కబెట్టడానికి సమయమే సరిపోవడం లేదట అని ప్రచారం జోరుగా సాగుతుంది. అక్రమ నిర్మాణాలు పట్ల ఫిర్యాదులు అందిన ఏమి తెలియలేనట్లు ఎక్కడ...ఎప్పుడు....అవునా.......సరే చూస్తాం... ఇది ఫిర్యాదుదారుల పట్ల జెడ్సీసింహాచలం, ఎసీపి శ్రీలక్ష్మి, టిపిఓ రేవతి ఇస్తున్న సమాధానాలని ఫిర్యాదుదారులు వాపోతు న్నారు. సెల్లార్ నిర్మా ణంలో అక్రమాలు వెలుగు చూస్తున్న కమీషనర్ సైతం దిక్కులు చూస్తున్న వైనంపై అనేక అనుమా నాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల పట్ల లోకాయుక్తలో ఫిర్యాదు లున్న, లోకా యుక్త ఆదేశాలను సైతం పక్కన పెట్టడంపై చట్టంపై వీరికి ఎంత గౌరవం ఉందో అని పలువురు ప్రశ్నిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులకు, జోనల్ కమీషనర్‌కు ప్రత్యేకంగా లోకాయుక్త కోర్టు ఆదేశాలు జారీ చేసిన కూడా వాటిని బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకు తున్నారనే వాదన బలంగా వినబడుతుంది. ఒక్కోక్క సెల్లార్‌కు లక్షలు వసూళ్ళు చేసినవారికి త్వరలోనే శిక్ష పడుతుందనే భయం కూడా లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ జీతం పొందుతూ అడ్డదారిలో గడిక రుస్తున్న వీరిపై కమీషనర్, అవినీతి నిరోదకశాఖ దృష్టి పెడితే మరింత అవినీతి భాగోతం బయటపడు తుందని స్థాని కులు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే వీటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడదని ఎపీఇపిడిసి యల్ వడ్లపూ డి ఎఇకి లోకాయుక్త కోర్టు ఆదేశాలు ఉన్నాకూడా ఇష్టానుసారంగా విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడం కొసమెరుపు.

# కార్తీక పౌర్ణమికి సన్నద్ధమవుతున్న యాదవులు ..

**బీచ్‌లో రంగరంగ వైభవంగా శ్రీ రాధాకృష్ణ మహోత్సవ ఏర్పాట్లు ...**

**లక్షలాదిగా తరలిరావాలని కోరుతున్న యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు**



జ్ఞానాపురం , నవంబరు, 17 , ప్రభాతవార్త

రాధాకృష్ణ మహోత్సవాన్ని రంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విశాఖ జిల్లా యాదవ సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు ఇప్పటికే జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు జిల్లా అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు ఉపక్రమించారు. శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు కార్తీక పౌర్ణమి రోజు పాలు, పెరుగు యదుమేళాలతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. బీచ్ రోడ్డు గోకుల్‌పార్కు వద్ద రాధాకృష్ణ మహోత్సవాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఉన్న సుమారు 4లక్షల మంది యాదవులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలున్నట్లు సన్యాసిరావు తెలిపారు. బీచ్‌రోడ్డులో మేయర్ వెంకట హరి కుమారి నేతృత్వంలో గత ఏడాది కృష్ణుని మందిరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది కూడా ఆలయ ప్రాంగణంతో పాటు పార్కు మొత్తం సుందరంగా తీర్చిదిద్దేందుకు మేయర్ అనుమతులు మంజూరు చేశారు. ఎన్నికల ఏడాది కావడంతో రాధాకృష్ణ మహోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యాదవ యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. ఈ నేపద్యంలో జిల్లా సంఘం జిల్లాలోని గ్రామాల్లో పర్యటిస్తూ యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిస్తున్నారు. అలాగే నగరంలోని అన్ని వార్డుల్లో ఉన్న యాదవ సంఘాల ప్రతినిధులతో చర్చించి వారందరినీ కూడా రాధాకృష్ణ మహోత్స కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా యాదవ సంక్షేమ సంఘం (294-79) పిలుపును ఇస్తుంది. దీని కోసం వార్డుల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీన ఈ మహోత్సవాన్ని నిర్వహించేందుకు జిల్లా యాదవులంతా సంయుక్తంగా పని చేయనున్నట్టు కార్యవర్గ ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు తెలిపారు. ఈ మహోత్సవంలో యువత భారీగా పాలొ ్గనాలని యువత అధ్యక్షులు పల్లా దుర్గారావు పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ఈ మహోత్సవాల్లో భాగస్వాములు కావాలని వైఎస్ఆర్‌సీపీ ఎంఎల్‌సి వంశీ కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జిల్లాలోని యాదవులంతా విశాఖ మహానగరంలోని బీచ్‌లో ఉన్న రాధాకృష్ణ ఆలయానికి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ ఎంప్లాయిస్ సంఘం (ఎస్) కూడా బారీస్థాయిలో తమ ఉద్యోగులను మహోత్సవ కార్యక్రమంలో నియమించి భక్తులకు సేవలు అందించనున్నట్టు ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మహోత్స వాన్ని జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా భరిణికాన రామారావు అదే యాదవ సంఘం పేరుతో రాధాకృష్ణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. యాదవుల్లో రెండు వర్గాలు ఎందుకని, మహోత్సవాన్ని చేయాలనుకుంటే ప్రస్తుత జిల్లా సంఘంతో కలిసి పని చేయవచ్చన్న సూచన కూడా చేస్తున్నారు. జిల్లా యాదవ సంఘం రెండు సంఘాలుగా విడిపోయిన మహోత్సవాన్ని నిర్వహించాలంటే యాదవుల మధ్య విబేదాలు ఏర్పడే ప్రమాదం ఉందని పలువరు సీనియర్ యాదవ నాయకులు చెబుతున్నారు. వయస్సు, అనుభవంలో ఆరితేరిన యాదవ నాయకులు రెండో వర్గాన్ని పెంచి పోషించి యాదవులపై దండయాత్రలా సాగించడం మంచిదికాదని హితవు పలుకుతున్నారు. కాదుకూడదంటే అదే ప్రాంగణంలో మరో కృష్ణుని విగ్రహం వద్ద తమ ఉత్సవాన్ని కొనసాగించవచ్చన్న సలహాలను కూడా భరిణికాన రామారావుకు ఇస్తున్నారు. దీనిపై ప్రస్తుత జిల్లా యంత్రాంగం పెద్దగా స్పందించడం లేదు. రాధాకృష్ణ మహోత్సవాన్ని రంగరంగ వైభవంగా నిర్వహించాలని, జిల్లాలోని యాదవులంతా ఆరోజు బీచ్‌కు తరలిరావాలని కోరుతోంది.

# ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్ వల్లే సాధ్యం

**డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు**



మాడుగుల,నవంబర్17, ప్రభాతవార్త

రాజకీయంగా, సామాజికంగా ప్రతి ఒక్కరిని బలోపేతం చేసేందుకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తూ గత ప్రభుత్వాల మాదిరిగా ఎన్నికల్లో ఓట్లేసిన వారికి న్యాయం చేస్తానని చెప్పకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు ఉన్న హక్కులను కాపాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇంటింటికి అందిస్తున్నారని డిప్యూటీ సీఎం మోడీ ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం దేవరాపల్లి నిర్వహించిన జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సిఎం పలు గృహాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను, ప్రయోజనాలను, ప్రతి పేదవాడికి భద్రత కల్పించేందుకు రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా పేదలకు సేవలందిస్తున్న సీఎం జగన్ పరిపాలనను అర్థవంతంగా వివారించారు.

**ఆరోగ్య సంరక్షణ కార్డులను అందజేత**

ఈ సందర్భంగా పాడి రైతులకు ఆరోగ్య సంరక్షణ కార్డులను డిప్యూటీ సీఎం అందజేశారు. పశువులు, గొర్రెల మేకల పెంపకం దారులకు క్యూఆర్ కోడ్ తో హెూలోగ్రామ్ స్టిక్కర్లు అంటించిన ఆరోగ్య సంరక్షణ కార్డులనుపలువురు పాడి రైతులకు అందజేశారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పశువుల కోసం పశు సంచార అంబులెన్స్ ల ద్వారా సేవలందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షులు భాస్కరరావు, ఎంపీపీ రాజేశ్వరి, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, సచివాలయ కన్వీనర్ వెంకటరమణ పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రారంభమైన గౌరీ పరమేశ్వరి ఉత్సవాలు



మాడుగుల, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా మాడుగుల శ్రీ గౌరీ పరమేశ్వరి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు వారాలపాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. నాగుల చవితి మొదలుకొని మూడు వారాల పాటు జరిగే ఈ ఉత్సవాలను స్థానిక గవర వీధి రామా లయంలో నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం గౌరీ పరమేశ్వరులను పురవీధులలో ఊరేగింపు నిర్వహించి ఆరు గంటలకు స్వామివారిని అమ్మవారిని కొలువుంచారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు భజనలు నిర్వహిస్తారు. గవర వీధి ప్రజలు ఈ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా సంతానం లేని వారు ఎవరైనా గౌరీ పరమేశ్వరులను మొక్కుకున్న వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. ప్రతి ఆడది కూడా అందుకు అనుగుణంగా ఫలితాలు కనిపిస్తున్నాయని అలాంటివారు మరుసటి సంవత్సరం అమ్మవారిని నెత్తిన పెట్టుకొని ఊరేగింపు జరుగుతారని చెప్పారు ఈయడాది కూడా ఒక మహిళ మొక్కు తీర్చుకుందని చెప్పారు. ఎంపీటీసీ పీ విజయలక్ష్మి, గవర వీధి కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రఘు రామకృష్ణరాజును కలిసిన కల్లేపల్లి బాబ్జి రాజు..



నక్కపల్లి,నవంబర్ 17, ప్రభాతవార్త

నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామకృష్ణరాజును హైదరాబాదులోని తన నివాసంలో మాజీ మండల పరిషత్తు ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా పలు విషయాలు తోపాటు పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం గుడివాడ లింగరాజుపాలెం తోపాటు వేంపాడు ప్రాంతాల్లో తనకున్న కుటుంబ సంబంధాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు బాబ్జి రాజు మాట్లాడుతూ రఘురామ కృష్ణంరాజు లాంటి వ్యక్తిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రానున్న కాలంలో వేంపాడు నూకాలమ్మ గుడిని దర్శించుకోవడానికి వస్తానని బాబ్జి రాజుతో చెప్పారు.

# భైరవ దిలీప్ చక్రవర్తిని కలిసిన టిడిపి నాయకులు బాబ్జి రాజు



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రముఖ పరిశ్రమకు వేత్త భైరవ ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తిని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) హైదరాబాదులోని తన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంలో పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలు మాట్లాడారు. రానున్న కాలంలో రాజకీయాల్లో రాణించాలని కోరుతూ బాబ్జి రాజుని దిలీప్ చక్రవర్తి సత్కరించారు. భవిష్యత్తు కాలంలో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆలోచన ఉందని చక్రవర్తి ఈ సందర్భంగా బాబ్జి రాజుతో మాట్లాడిన సందర్భంలో చెప్పడంతో సంతోషంగా ఉందని చక్రవర్తిని బాబ్జి రాజు అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పర్వదిన సందర్భంగా భక్తిశ్రద్ధలతో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు శుక్రవారం ఎస్.రాయవరం మండలం కొరుప్రోలుకు సమీపంలో ఉన్న తోటలో కుటుంబ సభ్యులతో వెళ్లి పండగ నాచరించారు. ఆ ఈశ్వరుడు చల్లగా ఆశీర్వదించాలని మొక్కు బడులు చెల్లించారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ,నిర్వహణకు సంపూర్ణ సహకారం

**డిఐఈపిసి.సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున**

**ప్రోత్సాహక సాయం కింద రూ.3.29 కోట్ల విడుదలకు కమిటీ ఆమోదం**

**సింగిల్ విండో విధానంలో భాగంగా 84 దరఖాస్తులకు అనుమతులు**

విశాఖసిటీ , నవంబర్ 17, ప్రభాతవార్త

పరిశ్రమల ఏర్పాటుకు, నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. తాత్కాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ సహృద్భావ వాతావరణంలో అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేస్తామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో భాగంగా సులభతర రీతిలో అనుమతులు జారీ చేస్తామని సమస్యలేమైనా ఉంటే అక్కడిక్కడే పరిష్కారిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డిఐఈపిసి సమావేశంలో జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో పాటు పాల్గొన్న కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా పరిశ్రమల శాఖ జీఎంసీహెచ్ గణపతి అజెండా అంశాలను వివరాంచారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు , తీసుకున్న నిర్ణయాల గురించి తెలిపారు. సింగల్ విండొ విధానంలో పిఎంఈజీపి కింద 130 దరఖాస్తులు అందాయని వాటిలో 84 దరఖాస్తులకు అన్ని రకాల అర్హతలూ ఉన్నాయని చెప్పారు. మరో 38 పరిశీలన దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. పీఎంఈజీపీలో భాగంగా ఎం.ఎస్.ఎం ఈ పథకాం కింద 111 దరఖాస్తులకు ఆమోదం తెలపాల్సి ఉందన్నారు. 46 రకాల పరిశ్రమలకు ప్రోత్సా హకాల కింద రూ 3,29,37,560 లు మంజూరు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ అంశాలన్నింటిపై చర్చించిన కమిటీ వాటికి ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుందని ఐడీపీ సుధీర్ఘంగా చర్చించింది. పరిశ్రమల ఏర్పాటు నిర్వహణకు సంబంధించిన పలు వివిధ అంశాలపై స్పందిస్తూ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఆటోనగర పారిశ్రామిక వాడలో నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టాలని వారం రోజుల్లోగా పనులు చేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్‌వోబి నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వీలైనంత త్వరగా టెండర్లు ఆహ్వానించిపనులు మొదలు పెట్టాలని చెప్పారు. సమావేశంలో జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏపిఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్.త్రినాధ్ . పరిశ్రమల శాఖ జీఎంసీహెచ్ గణపతి , ఏడీ రమామణి ,


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుం టోంది. పాఠ కులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# నేడు తూర్పు నియోజవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్ర

**పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయండి**

**- వైకాపా జిల్లా అధ్యక్షులు కోలా గురువులు**



విశాఖసిటీ నవంబర్ 17, ప్రభాతవార్త

విశాఖతూర్పు నియోజకవర్గ పరిధిలో శనివారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కోరారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా మధ్యాహ ం 12.30 గంటలకు ఆదిలోవ కాలని చివరి బస్‌స్టాప్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. మధ్యాహ్నం 2.30 గంటల కు ఎంవీపీ కాలనీలో గల ఎ.ఎస్ రాజా వైదానంలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు, నగర మేయర్ జిల్లా పరిషత్ చైర్మన్ , పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, సమన్వయ కర్తలు, మాజీ శాఖసభ్యులు, నియోజకవర్గ పరిశీలకుల తో పాటు పార్టీ ము ఖ్య నాయ కులు పాల్గొంటారని కోలా గురు వులు ప్రక టనలో వెల్ల డిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజ లంతా పా లొ ్గని కార్యక్రమాన్నిదిగ్విజయం చేయాలని కోలా గురువులు కోరారు.

# ఇంజనీరింగ్ విద్యపై గీతంలో అవగాహన సదస్సు

**- మౌలిక సదుపాయాల కల్పనతో మెరుగైన వైద్యసేవలు - నాడు నేడు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో సమూల మార్పులు**

**-ఎన్ఎబిహెచ్ గుర్తింపు పొందిన ఛాతీ, మానసిక ఆసుపత్రులు - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున ఎన్ఎబి హెచ్ గుర్తింపు పొందిన ఛాతీ మానసిక ఆసుపత్రులు**



విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల ్పన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందనిజిల్లా కలెక ్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ శ్వాసకోస అంటువ్యాధుల ఆసుపత్రి ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులను ప్రధాన వైద్యులతో కలిసి ప్రారంభించారు ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు వేచి ఉండేందుకు రూ. 10లక్షలతో నిర్మించిన వెయిటింగ్ లాంజ్ బోజన సదుపాయ గదులను ప్రారంభించారు. రూ. 17.5లక్షలతో అభివృద్ధి చేసిన 16పడకల రెస్పిరేటరీ ఇంటెన్సీ కేర్ యూనిట్ను అదేవిధంగా నాలుగు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన ఏ బి జి పరీక్ష యంత్రాన్ని కలెక ్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శ్వాష కోస ఆసుపత్రిలో సుమారు రూ. 65లక్షల రూపా యలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి నాడు నేడు ద్వారా రాష్ట్రంలో ఆసుపత్రులలో సమూల మారు ్పలు తీసుకొస్తున్నారని అదేవిధంగా జిల్లాలలో సిఎస్ఆర్ నిధులు ద్వారా అదనపు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇక్కడ ఏర్పాటు చేసిన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

రాష్ట్రంలో మొట్టమొదటి గా సారిగా ప్రభుత్వ ఆసుపత్రుల విభాగాంలో విశాఖలో రెండు ప్రభుత్వ ఆసుపత్రులు ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందాయని కలెక ్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, ఎ ఎం సి ప్రిన్సిపల్ బుచ్చిరాజు, ప్రభుత్వ శ్వాస కోశ సూపరింటెండెంట్ సునీల్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి ఎ నాయుడు, పలు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో నాగులచవితి

ఎటపాక, నవంబర్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని బట్టాయి గూడెం గ్రామంలో వేంచేసి యున్న శివాలయంలో నాగుల చవితి పర్వదినం కార్తీక శుక్రవారం రోజు భక్తులు ఉదయాన్నే గోదావరి స్నానాలు ఆచ రించి భక్తి శ్రద్ధలతో శివాలయాల్లో హరహర మహాదేవ శంభో శంకర అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు నాగ దేవతకు పూజలు చేసి పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి పూజలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు పెద్దలు ఉత్సాహంగా నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయం ప్రకారం పుట్టలలో పాలు, గుడ్లు, వేసి పూజలు చేశారు. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పుట్టలో పాలు పోసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

పీఎం పాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిల్లా వెంకటరావు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్చుతరావు, జె.పి రాజు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం, ఆర్.సురేష్ 308 బూత్ ఇంచార్జి పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీని రాజకీయ సమాధి చేయడం ఖాయం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని రాజకీయ సమాధి చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నాడు నేడు, అమ్మఒడి పథకాలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత టీడీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయో, జగన్ హయాంలో పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి చూడాలన్నారు. నియోజక వర్గంలో 232 పాఠశాలల్లో ఉండగా మొదటి ఫేస్లో 89 పాఠశాలలు, రెండవ ఫేస్లో 103 పాఠశాలలు మొత్తం 192 పాఠశాలలను రూ.73 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అలాగే అమ్మఒడి పథకం కింద నాలుగు దఫాలుగా నియోజకవర్గంలోని 27వేల మంది తల్లులకు రూ.169 కోట్లు అందించడం జరిగిం దన్నారు. చంద్రబాబు పేరు చెబితే స్కాములు గుర్తొస్తాయని, అదే జగన్ పేరు చెబితే స్కీములు గుర్తొస్తాయ న్నారు. 1983 నుంచి ఇప్పటి వరకు అయ్యన్నపాత్రుడు ఎన్నో దోపిడీలు చేశారన్నారు. రంగురాళ్ల తవ్వకాలు, లేటరైట్, ఇసుక, లిక్కర్లో కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదన్నారు. రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కొరకు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు,నవంబర్17,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ (మాజీ) రవికుమార్ పెనుమాక నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు రద్దుపై జరిగిన నిరసన బీజేపీ భిక్షాటన కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాడేరు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎస్సీ కార్పొరేషన్‌లో రద్దు చేసిన 26 పథకాలు వెంటనే అమలు చేయాలని వినతిపత్రం పాడేరు ఎమ్మెల్యే లేకపోవడంతో పాడేరు సబ్ ఇన్స్‌పెక్టర్ రంజిత్ కలిసి వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అరకు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా.రాఘవేంద్రరావు, బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుములు గోపాల పాత్రుడు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు అనతయ్య, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి, ములంపాక రమణ, ఎస్సి మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో జాతీయ అవినీతి నిరోధక శాఖ వారోత్సవాలు

పాడేరు,నవంబర్17,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో జాతీయ అవినీతి నిరోధకశాఖ వారోత్సవాల్లో భాగంగా పాడేరు యూనియన్ బ్యాంక్ సిబ్బంది ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ యాప్ల అవినీతిని నిరోధించడంపై అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎల్.భానుచందర్ మాట్లాడుతూ యువత అవినీతికి పాల్పడ కూడదని, సమాజంలో నిజాయితీగా మెలగాలని అవినీతి చెయ్యను చేయనివ్వనని విద్యార్థిని విద్యార్థులుచే ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి అబ్బాయి మాట్లాడుతూ యువత ఆన్లైన్ మోసాలు పట్ల యువత జగత్తు వహించాలని, ఆన్లైన్ యాపిల్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు గురించి వివరించారు. కామర్స్ అధ్యాపకులు శంకర్రావు సిహెచ్ అచ్యుత్ మాట్లాడు తూ విద్యార్థులు ఆన్లైన్లో వచ్చిన ఓటీపీలను ఎవరికి పంపించొద్దని ఆన్లైన్లో జరిగిన మోసాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా బాలల దినోత్సవం



పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, జిల్లా సత్వర చికిత్సా కేంద్రం (డైక్ సెంటర్)లో బాలల దినోత్స వాన్ని పురస్కరించుకొని పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న 1-19సం.లు కలిగిన పిల్లలకు ఉచితంగా తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న పిల్లలకు ట్యాబ్ డెసిరాక్స్‌ను ఒక నెలకు సరిపడ మందులను అందజేశామని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.జమాల్ బాషా తెలిపారు. సర్జరీలు అయిన పిల్లలతో, వారి తల్లిదండ్రులకు సల హాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలని చీలిక పెదవి, అంగిలి కలిగిన పిల్లలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నామని, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వారి ఆదేశాలమేరకు శస్త్రచికిత్స అయిన తరువాత పిల్లల తల్లిదండ్రులకు రూ.5వేలు (వైద్యఖర్చుల కోసం) వారి ఖాతాల్లో గత శుక్రవారం జమచేస్తున్నామ న్నారు. డిఎం,హెచ్‌ఓ డా.జమాల్ బాషా, పాడేరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ దశేమలత, పాడేరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.కృష్ణారావు, పాడేరు డిఆసు వైద్యాధికారి డా.కె.బాబ్జీ, డెంటల్ మెడి కల్ ఆఫీసర్ డా.కిరణ్ కుమార్, డిఆసు మేనేజర్ వై.కిషోర్ కుమార్, డిఆసు మేనేజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలపై అధికారులు శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం.. స్పందనకు 71 వినతులు



పాడేరు,నవంబర్17,ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం స్పందనలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఎ పిఓ వి.అభిషేక్‌తో కలిసి శుక్రవా రం ఐటిడిఎ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 71 ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ సమస్యలు, రోడ్ల నిర్మాణాలు అంగన్వాడీ భవనాలు, అటవీ హక్కు పత్రాలు పంపిణీ, వ్యక్తిగత సమస్య లపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే, ఇంజనీరింగ్ విభాగాలు, వ్యవ సాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల్లో ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. ఫిర్యా దుల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ వి.వి.ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పంచాయతీరాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, సి.పి.ఓ. ఎస్ఎస్ఆర్ కె.పట్నాయక్, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం.హేమలత పాల్గొన్నారు.

## దళితుల ఆర్థిక మూలాలు దెబ్బతీయడం అన్యాయం



ఎస్.రాయవరం, నవంబరు 17, ప్రభాతవార్త

రాష్ట్రంలోనిదళితుల ఆర్థిక మూలాలను దెబ్బతీయడం అన్యాయమని యస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అనకా పల్లి జిల్లా ఇంఛార్జ్ కె.విజయబాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం కొరుప్రోలు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద పిలుపు మేరకు పాయకరావుపేట ఎమ్మెల్యే బాబు రావు ఇంటి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఎస్సీలకు అమలవుతున్న పథకాలను నిలిపివేయడం దారుణం హేయమన్నారు. దళితులకు ఉద్యోగాలు కల్పిస్తూ మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడం దళితుల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుందన్నారు. గతంలో అమలవుతున్న 21 సంక్షేమ పథకాలు నిలిపివేశారని వీటిని వెంటనే పునరుద్ధరించాలని దీనివలన దళితుల ఆర్థిక మూలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు. అంశాలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అందజేశారు దళితుల సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచాలంటూ కోరారు. బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా యస్సీ మోర్చా అధ్యక్షులు కొండబాబు, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు శివప్రసాద్, అప్పారావు, పోతురాజు జిల్లా ధార్మిక సంఘం కన్వీనర్ సేనాపతి సూర్యారావు, బిజెపి మండల అధ్యక్షులు బారపట్ల జోగినాయుడు మాష్టారు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ యమ్ కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 187 పనులకు రూ.1,045.44కోట్లు మంజూరు : డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



నక్కపల్లి, నవంబర్17, ప్రభాతవార్త

రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని 187 అభివృద్ధి పనులకు రూ.1,045.44 కోట్లుని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేశారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. తారువలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జీ.ఓ.నెం: 788 ప్రకారం ఈ పనులకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి పరిపాలన ఆమోదం లభించిందన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. తమ శాఖకు చెందిన 115 రోడ్ల విస్తరణ చెయ్యడానికి రూ.576.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే శాఖకు చెందిన 72 వంతెనల నిర్మాణానికి రూ.469.29 కోట్లు మంజూరు చేశామన్నారు. 115 రోడ్లు విస్తరణ వల్ల 916 కిలోమీటర్ల మేర రోడ్లు బాగుపడతాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ఫేజ్-3 కింద మంజూరైన ఈ పనులకు అయ్యే వ్యయంలో కేంద్రం తమ వాటా కింద 60 శాతం భరించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 40 శాతం భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఒకే సారి ఇన్ని రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ రోడ్ల పనులతో పాటు వంతెనల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రహదారి కష్టాలు తీరుతాయన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి సీఎం కావడం తమ అదృష్టంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమ పనితీరుకి నిదర్శనమన్నారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 4 దరఖాస్తులు



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్‌లో జిల్లా జె.కె.సి.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.ప్రకాష్‌రావు దరఖాస్తులు స్వీకరించారు. నెలలో ప్రతి 3వ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## ప్రాధాన్యత భవనాల నిర్మాణం వేగవంతం : జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి

నక్కపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త

జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలలో ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పై అధికారుల అనుమతి లేనిదే సెలవుపై వెళ్ళకూడదన్నారు. వారికి కేటాయించిన పనిని నిర్ణయించిన గడువులోగా తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. అయితే ఇంజనీరింగ్ అధికారి వీరు నాయుడు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో నాగుల చవితి వేడుకలు జరుపుకున్న ధర్మశ్రీ



మాడుగుల,నవంబర్17, ప్రభాతవార్త

నాగుల చవితి పర్వదినాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ స్వ గ్రామమైన మాడుగుల మండలం కేజేపురం గ్రామంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో సతీసమేతంగా కుటుబసభ్యులతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్రునికి పండ్లు పూలు, గుడ్లు, నాగేంద్రునికి నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ కూడా నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవి విరమణ ప్రయోజనాలు చెల్లించండి

### డిసిసిబి చైర్మన్‌కు పదవి విరమణ ఉద్యోగుల వినతి



మాడుగుల, నవంబరు 17, ప్రభాతవార్త

సహకార సంఘాలలో డి కేడర్ కార్యదర్శిలుగా పనిచేసి విశాఖ సహకార కేంద్ర బ్యాంకులో విలీనమై పదవి విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు వెంటనే చెల్లించాలని విశాఖ జిల్లా డీసీసీబీ పదవీ విరమణ ఉద్యోగులు కోరుతున్నారు. ఈ మేరకు విశాఖ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షుడు కోలా గురువులను కలిసి వినతి పత్రం అందజేసినట్టు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మాకిరెడ్డి వెంకటరమణ శుక్రవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. సర్వీస్కు సంబంధించిన గ్రాడ్యుటీ, ఆర్జిత సెలవులు చెల్లించాలన్నారు. తాము 1999లో సొసైటీ సర్వీస్ నుంచి బ్యాంక్ సర్వీస్‌కి వెళ్లి 2009 వరకు జీతభత్యం పొందామని, అయితే తమ సర్వీసులు క్రమబద్ధీకరణ కాకపోవడంతో లక్షల రూపాయలు నష్టపోయామని పేర్కొన్నారు. అలాగే పదవీ విరమణ ప్రయోజనాలు కూడా సంఘ సర్వీస్‌కు చెల్లించక మరోసారి నష్టపోయేమన్నారు. రాష్ట్ర సహకార రిజిస్టర్, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ డిసిసిబి కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేస్తూ 2018లో 20 నెలల జీతం గ్రాడ్యుయేట్ గాను 240 రోజులు ఆర్జిత సెలవులు పొందుటకు అర్హులుగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యం లో డిసిసిబి చైర్మన్ స్పందించి తగు చర్యలు చేపట్టి తమకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరినట్టు తెలిపారు. జిల్లాలో 35 మందికి ఈ విధమైన చెల్లింపులు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జెడిఆర్ మూర్తి, ప్రధాన కార్యదర్శి ఐ అప్పలరాజు, కార్యవర్గ సభ్యులు వి నాగేశ్వరరావు, కే పైడ్రాజు ,ఆర్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## తారువాలో నాగుల చవితి వేడుకలు జరుపుకున్న డిప్యూటీ సీఎం



మాడుగుల,నవంబర్17, ప్రభాతవార్త

నాగుల చవితి పర్వదినాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తన స్వగ్రామమైన దేవరపల్లి మండలం తారువా గ్రామంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో సతీసమేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్రునికి పండ్లు పూలు, గుడ్లు, నాగేంద్రునికి నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేట గ్రంధాలయంలో ఘనంగా విద్యార్థుల పుస్తక ప్రదర్శన



పాయకరావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా స్థానిక గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థుల పుస్తకాల ప్రదర్శన సహా డిపాజిట్ సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తేజోమూర్తుల వెంకటేశ్వర్లు, పదవీ విరమణ చేసిన ఉద్యోగి ఎస్.సీతారామయ్య ప్రభృతులు పుస్తక పఠనం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు ఎన్‌టి సీతారామయ్య, అచ్యుత రావు, యోగ గురువు సహా విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## నేడు గాజువాక మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

గాజువాక, నవంబర్ 17,ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నేడు గాజువాక మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున శుక్రవారం పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి గాజువాక మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జోన్ 6 జీవీఎంసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా శనివారం 10 గంటల నుంచి గాజువాక జీవీఎంసీ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా హెచ్ఓడిలు, జీవీఎంసీ అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని గాజువాకలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి, పరిష్కరించుకోవాలని కోరారు.

## పంచరాత్రుల జాతరకు భారీగా ప్రజలు



యలమంచిలి, నవంబర్ 17, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన యలమంచిలి భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచరాత్రుల జాతరకు ప్రజలు భారీగా తరలివచ్చారు. నాగుల చవితి రోజు మధ్యాహ్నం నుండి ప్రజల సందడి అత్యధికంగా ఉంది తులసీ నగర్లో భూలోకమాంబ అమ్మవారి ఆలయంతో పాటు పాతవిధి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు విద్యుత్ దీపాలతో అలంకరించారు ఆలయ ధర్మకర్త విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ జాతర అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు సందర్భంగా తులసి నగర్ రోడ్ జంక్షన్ వద్ద ఆలయాలు వద్ద ఏర్పాటు చేసిన వ్యక్తి భారీ సెట్టింగ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని ప్రాంతాల్లో భారీష్ చేసి ప్రోగ్రాంలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రజలు తినిపించేందుకు విలువ వివిధ ప్రాంతాలలో నిర్వహించారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ పర్యవేక్షణలో టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రూరల్ ఎస్సై సన్నీ బాబు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను వివిధ ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు వైఎస్సార్సీపి టిడిపి జనసేన పార్టీలకు సంబంధించిన ప్రముఖులు భూలోకమాంబ సుబ్రమణ్య స్వామివారిని దర్శించుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి ప్రత్యేక పూజలు

### నాగేంద్రునికి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక పూజలు



పాయకరావుపేట,నవంబర్ 17, ప్రభాతవార్త

హైందవ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక నాగుల చవితి పర్వదిన సందర్భంగా మండలంలో ప్రజా ప్రతినిధులు సహా మండల వాసులు పలువురు శుక్రవారం నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ సహా మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ ప్రముఖులు కుటుంబ సమేతంగా వ్యవసాయ క్షేత్రాల్లో గల పుట్ట వద్ద నాగేంద్రునికి క్షీరాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారంతా కుటుంబ సపరివారంగా హిందూ సాంప్రదాయం ప్రకారం పుట్టలో పాలు, గుడ్లు వేసి పూజలు జరుపుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి పాయకరావుపేత మండల వాసులకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు.

**మండలంలో నాగేంద్రునికి భక్త జనాల ప్రత్యేక పూజలు**

నాగుల చవితి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా గల భక్తులు నాగుల చవితి పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం ఉదయం నుండి భక్తులు కుటుంబ సభ్యులతో తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి అత్యంత భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. వ్యవసాయ పనులు చేసుకునేటప్పుడు పంట పొలాల్లో తమకు ఎటువంటి ఆపదలు కలగరాదని రైతులు పూజలు నిర్వహించడం ఏనాటి నుంచో ఆనవాయితీగా వస్తుంది. దీనికి సంబంధించిన ప్రసిద్ధ పురాణం ప్రాచుర్యంలో కూడా ఉంది.దీని ప్రకారం సముద్ర మంథనం సమయంలో ఈ విశ్వాన్ని రక్షించడానికి పరమేశ్వరుడు హలహల లేదా కల్కుట అనే విషాన్ని తాగాడట. కారణంగా నాగుల చవితి నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాగేంద్ర ఆలయాల్లో పూజలు నిర్వహించడం ఆనవాయితీ అయింది.ముఖ్యంగా ఈ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నాగ దేవతలు కొలువైన దేవాలయాల్లో అధిక సంఖ్యలో భక్త జనాలు క్షీరాభిషేకం సహా ప్రత్యేక పూజలతో నాగేంద్రుని సేవించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

## జీకేవీధి వైకాపాలో విభేదాల పర్వం

### ఎంపీపీ ఎంపీటీసీల మధ్య చెలరేగిన వసువాడ కల్వర్టు కాంట్రాక్టు వ్యవహారం -అవిశ్వాస తీర్మానం దిశగా ఎంపీటీసీలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం

గూడెంకొత్తవీధి,నవంబర్ 17, ప్రభాతవార్త

కులం చూడం మతం చూడం అనే సిద్ధాంతంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుంటే సొంత కుంపటిలోనే ఒకరికొకరు విమర్శలు గుప్పించుకుంటూ వివాదాలకు తావుగా ఇతర పార్టీలు హేళన చేసే తీరుగా జీకేవీధి వైకాపా నాయకుల పనితీరు విస్మయానికి గురి చేస్తుంది. సొంత గూటిలో నాయకులు పొంతన లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టుల వ్యవహారం ఎంపీపీ ఎంపీటీసీల మధ్య చిచ్చు రేపింది. దీంతో వ్యతిరేకంగా కొందరు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం చేపట్టే దిశగా అత్యవసర సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మండలంలో 18 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒకటి వైకాపా మరొకటి సిపిఎం విజయం సాధించగా 16 స్థానాలు వైకాపా కైవసం చేసుకున్నాయి.దీంతో ఎంపీపీ కోసం రెండు వర్గాలు పోటీ పడగా ఒకరికి రెండున్నరేళ్లు మరొకరికి రెండున్నరేళ్లు అంటూ బుజ్జగించి ఒకరికి ఎంపీపీ పదవి అప్పగించారు. అప్పుడే ఆ వివాదం సద్దుమనిగింది. ఎంపీపీ ఎంపీటీసీల మధ్య కొత్త వివాదం రాజుకుంది. 10 లక్షల వ్యాయంతో తాజాగా ఎంపీపీ సంకాడ పంచాయితి వసువాడలో కల్వర్టు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ కల్వర్టు నిర్మాణం కోసం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు వచ్చాయని ఎంపీపీ ప్రకటించి పత్రికలలో ప్రకటనలు ఇచ్చారు. అయితే గడప గడప నిధులు కావని మండల పరిషత్ నిధులతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆ విషయం తమకు తెలియకుండా చెప్పకుండా నిధులు ఇచ్చేసారని కొందరు ఎంపీటీసీలు ఆరోపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు పార్టీకి పనికిరాని వారికి కాంట్రాక్టులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఎంపీటీసీలు తమ గోడును విన్నవించుకుంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఏ ప్రారంభోత్సవం జరిగిన వైకాపా నాయకులు ప్రజాప్రతినిధులు హాజరవుతారు. వసువాడ కల్వర్టు నిర్మాణం తనకు నచ్చిన కాంట్రాక్టుకు ఇచ్చారని వైకాపా నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొనలేదని ఇష్ట రాజ్యాంగ నిధులు ఇవ్వడం కాంట్రాక్టులకు అప్పగించడంపై ఈనెల 20న అత్యవసర సమావేశం ఏర్పాటు చేయుటకు ఎంపీటీసీలు సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఈ సమావేశంలో పూర్తిస్థాయిలో చర్చించి అవిశ్వాస తీర్మానం చేసే దిశగా కొందరు ఎంపీటీసీలు వైకాపా ముఖ్య నాయకులు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఒక ఎంపీపీ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది ఈ విషయంపై ఎంపీపీ బోయిన కుమారిని వివరణ కోరగా మండల పరిషత్ నుంచి ఎమ్మెల్యేకు పది లక్షలు అందరి సభ్యుల ఆమోదంతో కేటాయించామని ఆ నిధులను వాసువాడ కల్వర్టు నిర్మాణానికి కేటాయించాలని పేర్కొన్నారు. పార్టీలో ఉండే గుత్తేదారులకు నిర్మాణ పనులు ఇవ్వలేదని ఇలా ప్రచారం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. 20న జరిగే సమావేశంలో ఏమి జరుగుతుందో వేచి చూడాలి మరి.

## పోలీసు సిబ్బంది గ్రీవెన్స్‌కి 18 వినతులు

### -వినతులను పరిశీలించిన సీపీ రవిశంకర్ అయ్యనార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్.ఏ.రవి శంకర్ తమ కార్యాలయంలో నగర పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.నగర ఎల్ అండ్ ఓ, ట్రాఫిక్, క్రైమ్, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది శాఖా పరంగా ఉన్న తమ సమస్యలను నేరుగా సిపి రవి శంకర్‌కి వినతులుగా ఇచ్చేందుకు ప్రతీ నెలా మూడవ శుక్రవారం ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుంది. సమస్యలు ఉన్న సిబ్బంది నిర్దేశించిన సమయంలో నగర కమిషనర్ కార్యాల యంనకు వచ్చి సిపికి తమ వినతులు తెలియజేయవచ్చు. శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 18 మంది సిబ్బంది తమ వినతులను సిపి రవిశంకర్ కి తెలియజేశారు. ప్రమోషన్లకు సంబంధించిన, డిప్యూటేషన్లకు సంబంధించిన, సిపిఎస్ మిస్సింగ్ క్రెడిట్స్, క్వార్టర్స్ రద్దు చేసి హెచ్.ఆర్.ఏ మంజూరుకు, బదిలీ పై స్టేషన్ మారిన ఒకరికి టీ.ఏ మిస్సింగ్, స్పోర్ట్స్‌కు స్పేరింగ్‌నకు సంబంధించిన వినతులు అందజేశారు. సిపి రవిశంకర్ వినతులను పరిశీలించి అవసరమైన వాటికి వెంటనే పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు. గత నెల నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన 8 వినతలకు గానూ 5 పరిష్కరించబడ్డాయని, 2 వినతలు పరిగణలోనికి తీసుకోబడేవి కావని, మిగిలిన ఒక వినతి పరిష్కరించే దశలో ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.

## డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో విశాఖ పోలీసులకు పతకాలు

### అభినందించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అభినందించారు. ఈ నెల నగరంలో జరిగిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో నగర పోలీసు శాఖ నుండి ఎస్సై బి.అనురాధ, కానిస్టేబుల్ ఎస్.జలఉషా, హెడ్ కానిస్టేబుల్ ఎం.బాలరాజులు పాల్గొని పతకాలు గెలిచారు. ఈ మేరకు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ తమ కార్యాలయంలో పోలీస్ క్రీడాకారులను అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి క్రీడలలో పాల్గొనటానికి అర్హత సాధించిన ముగ్గురికి సీపీ రవిశంకర్ శుభాకాంక్షలు తెలియజేసి, సదరు ముగ్గురికి ట్రావెల్ ఫండ్, డైట్ ఫండ్‌లను స్పెషల్ ఫండ్ రూపంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## మాతృభాషను ప్రతి ఒక్కరూ ప్రేమించాలి



గాజువాక,నవంబర్ 17,ప్రభాతవార్త

మాతృభాషను ప్రతి ఒక్కరు ప్రేమించాలని, తమ భావాలను మాతృభాషలో వెలుబుచ్చాలని ములగాడ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంఈఓ వెంకటరావు అన్నారు. మల్కాపురం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలుగులో అద్భుత సాహిత్యం ఉందని, చందస్సుతో కూడిన పద్యాలు తెలుగు భాషకే సొంతం అని అన్నారు. ప్రతి ఒక్కరూ అభ్యుదయ కవిత్వాన్ని, కథలను, నాటకాలను చదవాలని అన్నారు. శ్రీశ్రీ, విశ్వనాథ సత్య నారాయణ, జాషువా వంటి వారి రచనలను తప్పక యువత చదవాలని అన్నారు. అనంతరం కవి సమ్మేళనం హృద్యంగా నిర్వహించబడింది. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి ఎవరు ఆపగలరు అనే కవితను,ఈశ్వరరావు చదువు అనే కవితను, ప్రముఖ పాత్రికేయులు ఎస్.చలపతిరావు రండోయ్- రారండోయ్ అనే కవితను, కార్మిక నాయకులు సత్యానందం నూతన పోకడలు అనే కవితను, ప్రముఖ రచయిత కె.సత్తి రాజు మహిళ అనే కవితను, ప్రముఖ న్యాయవాది జి.కే.వి. రాజు స్వతంత్ర భారతావని అనే రచనను చదివి వినిపించారు. ఈ కవితలు శ్రోతలను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం ఎం.ఈ.ఓ. వెంకట్రావు,జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కవులను సత్కరించారు. గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఎంఈఓ వెంకట్రావును, డి.పి.ఓ. భాగ్యలక్ష్మిని అంతా అభినందించారు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు,జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.



భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి గణబాబు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు (యలమంచిలి, ప్రభాతవార్త)

# సామాజిక బస్సుయాత్రను జయప్రదం చేయాలి

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గ పరిధిలో ఈనెల 18వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని విశాఖ పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త ఎంవివి సత్యనారాయణ మీడియా సమావేశంలో శుక్రవారం ఈమేరకు ఎంవీపీ కాలనీ ఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్ లో బహిరంగ సభ ప్రాంగణ సభ ఏర్పాట్లను పలువురు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లను ఎంవివి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈసందర్భంగా కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా కసమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సీర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వడంతోపాటు నామినెటెడ్ పదవుల్లో పనుల్లో ఆయా వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. ప్రభుత్వంసంక్షేమ పథకాల ద్వారా కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువ మేలు జరిగిందన్నారు. దీనిని ప్రజలందరికిక వివరించడానికే సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక సాధాకారిక బస్సు యాత్రలో 50వేల మందికి పైగా బహరంగ సభలో పాల్గొంటారని 18వ తేదీన 12.30ల తోలుతుగా ఆరిలోవ చివరి బస్ట్ స్టాప్ వద్ద ఉన్న క్రిస్టియన్ మైనారిటీ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం అనంతరం ఒంటిగంగకు మధా య్హ్నా భోజనము, అనంతరం మధ్యాహ్నా భోజనము అనంతరం మధ్యాహ్నాం 1.45నిమిషములకు ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ వైఎస్ఆర్ విగ్రహం నుంచి బస్సు యాత్ర ప్రారంభం అవునని మధ్యాహ్నాం 2గంటల 30నిమిషములకు తోట గురువు జడ్పీహెచ్ ప్రాధమిక పాఠశాలలో నాడు నేడు పనులు పలువురు ముఖ్యమైన నాయకులు సారధ్యంలో పర్యవేక్షించబడునని 2గంటల 55నిమిషములకు పెదగదిలి జంక్షన్ నుంచి బస్సు యాత్ర ప్రారంభం అవునని అదేవిధంగా 3.15 నిమిషములకు ఏ ఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్‌లో సామాజిక సాధికార బస్సుయాత్రపై భారీ బహిరంగ సభ ప్రారంభం అవునని తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, మెరుగు నాగార్జున, మూడు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఎమ్మెల్సీ సిహెచ్ వంశీకృష్ణ యాదవ, పి. రవీంద్రబాబు వరుదు కళ్యాణి, హాజరుకానున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉన్నాట్లును పర్యవేక్షించిన వారిలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు ముమ్వల సురేష్, పళ్ల దుర్గారావు, పీతల గోవింద్, నగర యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర ద్వారకా ఏసిపి కె వి ఎస్ ఎన్ మూర్తి సిఐలు సోమశేఖర్, జి సంజీవరావు, పార్టీ శ్రేణులు మహిళలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో స్థూల ఉత్పత్తిలో వృద్ధి

7వ పేజీ తరువాయి..

ప్రభుత్వం పేదోడికి పట్టం కట్టిందన్నారు. రాష్ట్రంలో పేదోడికిచ్చిన 27.41 లక్షల ఎకరాల భూములపై యాజమాన్యహక్కులు కల్పించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు కొత్తగా 46వేల ఎకరాల భూమి పంపిణీ చేసిందన్నారు. లంకభూములకు అసైనె మెంట్ పట్టాలు అందించిందన్నారు. చుక్కలు, షరతులు గల పట్టా భూములపై ఆంక్షలు తొలగించిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన భూములు రీసర్వే దేశానికేఆదర్శమన్నారు. సీఎం జగన్ అణగారిన వర్గాల అభ్యున్నతి , మరింత మెరుగైన సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన కులగణనకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అనుకులమో, వ్యతిరేకమో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వేల కోట్లు దోచుకున్న చంద్రబాబు ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్న ఆమె చంద్రబాబు పాలసీనే తన విధానం అన్నట్లు వ్యవహరిస్తుందన్నారు. గతంలో చంద్రబాబు బీసీ, ఎస్సీ కులాలను కించపరుస్తూ మాట్లాడారని, ఎస్సీగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని, బీసీలు జడ్జీలుగా పనికిరారని, వారి తోకలు కత్తిరిస్తానని అన్న చంద్రబాబు మాటలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. కిందట లోకసభ ఎని న్నికల్లో పురందేశ్వరి విశాఖ స్థానం నుంచి పోటీ చేసి 20 పోలింగ్ బూత్‌లలో ఆమెకు ఒక్క ఓటు కూడా పడలేదన్నారు. మరో 40 బూత్‌లలో పదిలోపే ఓట్లు పడ్డాయన్నారు. అయినప్పటికీ ఆమె బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలయ్యారని, అందరికీ అటువంటి అదృష్టం కలిసిరాదని ఆయన అన్నారు. అయితే కాషాయ పార్టీకి నాయకత్వం వహిస్తూ పచ్చ పార్టీకి కాపలా కాయడం ఆమెకు మాత్రమే చెల్లిందన్నారు. పురంధేశ్వరి ఈసారి ఎక్కడి నుంచి పోటీ చేస్తారని , దాని గురించి ఏదైనా చెప్పగలరాని ఆయన ప్రశ్నించారు. మీరు పోటీ చేసే స్థానాన్ని మీ పార్టీ డిసైడ్ చేస్తుందా లేక మీ బావ నిర్ణయిస్తారా? ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు మద్దతు కోసమేగా ఆయనపై ఈగ కూడా వాలకుండా చూసు_న్నారన్నారు. తోకపార్టీల్లోనూ కుల పెత్తందారీ అహంకారమన్నారు. ఇంగ్లీషు మీడియం వల్ల ప్రయోజనం లేదని సీపీఎం రాఘవులు చేసిన వ్యాఖ్యాలు చూసేత తోకపార్టీల్లోనూ కుల పెత్తందారీ అహంకారం ఎంతగా పెరిగిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు రాఘవులు చేసిన వ్యాఖ్యాలపై విజయసాయి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్కైలాంగ్ అపార్ట్మెంట్ బ్రోచర్‌ను ప్రారంభించిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

వైజాగ్ సుందర్ డెవలపర్స్ నూతనంగా ప్రారంభించబోయే స్కైలాంగ్ అపార్ట్మెంట్ బ్రోచర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి బ్రోచర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ డిప్యూటీ సీ ఫ్కర్ వీరభద్ర స్వామి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓర్వలేకే ఓటర్ లిస్టులపై అసత్యప్రచారాలు

7వ పేజీ తరువాయి..

కూడా లేదని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అద్భుతమని దేశంలో ఎక్కడా చేయలేని విధంగా ముఖ్యమంత్రి ఒక మంచి కార్యక్రమం చేపట్టడం ఒక చరిత్ర అన్నారు. విష్ణుకుమార్‌రాజు గతంలో ఫ్లోర్ లీడర్‌గా ఉండి సంవత్సరాలు ఉండి ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని సవాలు విసిరారు. విష్ణుకుమార్‌రాజు బిజెపి కండువా వేసుకుని చంద్రబాబునాయుడు చెప్పింది మాట్లాడుతున్నారు అన్నారు. గంటా శ్రీనివాసరావు సీటు ఎక్కడో ఆయనకే తెలియదన్నారు సం క్షేమం అందలులేదు చర్చకు సిద్ధం అనడం శోచనీయమన్నారు. మీరు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులకు పాఠశాలల్లో టాయిలెట్లు కూడా లేవని పరిస్థితి ఉండేదని ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలతో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఉత్తర నియోజకవర్గంలో స్మార్ట్ అభివృద్ధి ఎలా చేశామో అభివృద్ధి సంక్షేమం చర్చకు రావాలనిసవాలు విసిరారు. విద్యశాఖ అభివృద్ధి ముఖ్యమంత్రి ఎంత బడ్జెట్ టీడీపీ హయాంలో ఎంత ఖర్చు పెట్టారో చర్చకు సిద్ధమా అన్నారు. సంక్షేమం గురించి మాట్లాడే అర్హత టీడీపీలో ఎవ్వరికి లేదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, కెమెన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు శనపతి అప్పారావు, మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముత్తంశెట్టి చొరవ

7వ పేజీ తరువాయి..

వల్ల బీఆర్‌టిఎస్ రోడ్డు అత్యధికంగా ట్రాఫిక్ ఉండి సమస్య అధికంగా ఉండటంతో ఆ సమస్య పరిష్కారం చేయాలని సీఎం దృష్టిలో పెట్టడం కూడా జరిగింది. ఆ విషయంలో కూడా ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో రోడ్డు విస్తరణకి అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. రోడ్డు నిర్మాణంకి స్థలం కోల్పోయిన వారికి కూడా ప్రభుత్వం నుంచి అందించాల్సిన 32కోట్లు రూ నష్ట పరిహారం కూడా త్వరతగతిన వారికి అందివ్వడం జరిగిందని ఇండోమెంట్ అనేది చాలా పెద్ద వ్యవస్థ ఆ ఇండోమెంట్ పరిధిలో ఉన్న ఇల్లు సమస్య కోర్టులో ఉంది. ఈ సమస్య కోర్టు తీర్పుపై ఆధారపడి ఉంది ఎన్నో సమస్య కోర్టులో ఉంది ఎంతో ఏళ్ళ నుంచి శిధిలావస్థకు చేరుకోవడం కొన్ని ఇసుకా లభించడం చాలా సంతోషంగా దాగిన విషయం.. నేను భీమిలి అభివృద్ధికే కట్టుబడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ 98వ వార్డు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**- సీఈఓ ఎం.పోలినాయుడు**

విశాఖసిటీ నవంబర్ 17, ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం జెడ్పీ చైర్పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగునుందని జెడ్పీ సీఈఓ ఎం.పోలినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు. సమావేశానికి అన్నిశాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సీఈఓ కోరారు.

**1 నుంచి 7 వరకు స్థాయి సంఘ సమావేశాలు**

శనివారం ఉదయం 9 గంటలకు స్థాయి సంఘముల సమావేశాలు ప్రారంభమౌతాయని తెలిపారు. ఉదయం 9 గంటలకు 2, 5వ స్థాయి 9.30 గంటలకు 3,4 వ స్థాయి ఉదయం 10 గంటలకు 1,6,7వ స్థాయి సంఘముల సమావేశములు నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ విశాఖపట్నం సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని తెలిపారు.

# విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర రధాల ద్వారా విస్తృత ప్రచారం

## ఈ నెల 15 నుంచి జనవరి 15 తేదీ వరకూ జిల్లాలో 329 గ్రామ పంచాయితీలలో : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్ 17,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయటానికి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు వాహనాలు జిల్లాకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 15న రాష్ట్ర గవర్నర్ అరకులో ఈ వాహనాలను లాంఛనం గా ప్రారంభించారని, ఆ రోజు నుండి వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ వరకు జిల్లాలోని 16 మండలాల లో గల 329 గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయటం జరుగుతుం దన్నారు. ఇందులో ముఖ్యంగా పిఎం ఉజ్వల యోజన, ముద్రా రుణాలు, స్టార్ట్ అప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, పిఎం ఆవాస్ యోజన, స్వచ్ భారత్ అభియాన్, జన ఔషధి, డిజిటల్ పేమెంట్, ఖేలో ఇండియా, పిఎం గరీభ్ కళ్యాణ్ అన్న యోజన, దీనదయాళ్ అంత్యోదయ యోజన, పిఎం కిసాన్ సమ్మాన్, పిఎం పోషణ్ అభియాన్, జలజీవన్ మిషన్, తదితర పథకాల గూర్చి ప్రచారం చేయటం జరుగుతుందని కలెక్టర్ పెకొన్నారు. మన జిల్లాకు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటి చైర్మన్ అయిన దుర్గేశ్ కుమార్ దూబేను నోడల్ అధికారిగా కేంద్రం నియమించిందని, కేంద్ర సమాచార ప్రసార శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ వాహనంలో ఒక ఎల్ఇడి స్క్రీన్, సిసి టివి కెమరా, సౌండ్ సిస్టం, 100 ఎంబిపిఎస్ కెపాసిటీతో వైఫై, స్టేజి, స్టాండులు, హాలోజెన్ ఫ్లడ్ లైట్, జనరేటర్ ఉంటాయి వాహనం చుట్టూ వివిధ పథకాలు ప్రస్ఫుటించే విధంగా హెూర్డింగులు ఉం టాయి మూడు వాహనాలతో జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం ప్రచారామ్ చేయడం జరుగుతుందన్నారు.

# రైతుకు కాలానుగుణమైన తోడ్పాటునందించాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తగిన తోడ్పాటు నందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుకు ఆదాయం వచ్చే విధంగా ఇతర వ్యవసాయ సంబంధిత మార్గాలను తెలియజేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతు సమస్యలపై లోతుగా దృష్టి పెట్టవలసి ఉందన్నారు. సమావేశంలో వ్యవసాయం, మత్స్య, ఉద్యానవన, బిందు సేద్యం, నీటిపారుదల శాఖలపై సమీక్షించారు. జిల్లాలో రైతులకు సబ్సిడీ లోన్లను అందించాలని, వ్యవసాయ సహకార బ్యాంకు అధికారులు రైతులకు ఇచ్చే రుణాలను గూర్చి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పంటల పరిస్థితులను, వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతలనుగూర్చి వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోర్లు, నీటి వనరులు ఉన్న ప్రాంతాలలో ఆరుతడి పంటలను ప్రోత్సహించాలన్నారు. ఆర్.బి.కె. వారీగా దాణా ఆవశ్యకతను గుర్తించి తదనుగుణంగా అవసరమైన దాణాకు సంబంధించి ఇప్పటినుంచే ప్రణాళిక తయారు చేయాలన్నారు. అదనపు ఆదాయాన్నిచ్చే పాడి, మత్స్య, ఉద్యానవన, కోళ్లు మేకల పెంపకం మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రైతులు పండించిన పంటకు తగిన మద్దతు ధర వచ్చే విధంగా ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. బిందు సేద్యం తుంపర సేద్యం ద్వారా కాయగూరలను పండించడంపై మరింత మంది రైతులకు అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలన్నారు. ఈ విషయమై ఆయన సలహా మండలి సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు చెప్పారు. ఇప్పటికే రైతులు వరి పంట నష్టపోయారని ఉద్యానవన రైతులకు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాడి, స్వల్పకాలిక పంటల ద్వారా రైతుకు సంబంధించిన మార్గాల ద్వారా ఆదాయాలు పొందే విధంగా వివిధ శాఖల అధికారులు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, సలహా మండలి సభ్యులు ఎస్.రమణ జి.ఆనందరావు వి.అచ్చం నాయుడు ఆర్.గంగునాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, డిసిసిబి మేనేజర్ వర్మ మత్స్య శాఖ అధికారి లక్ష్మణమూర్తి, పౌరసరఫరాల డిఎం జయంతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి

**మరో గిరిజనుడికి తీవ్ర గాయాలు -తన భర్తను గాయపడిన బాధితుడి బంధువులు, వనబసింగి గ్రామస్తులు తీవ్రంగా కొట్టడం వల్లే తన భర్త మృతి చెందాడని మృతురాలి భార్య పోలీసులకు ఫిర్యాదు -అటువంటిదేమీ లేదు అంటున్న వనబసింగి గ్రామస్తులు -మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ముంచంగిపుట్టు ఎస్సై రవీంద్ర -జూనియర్ అసిస్టెంట్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న భార్య కుటుంబ సభ్యులు**



ముంచంగిపుట్టు,నవంబర్ 16 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయతీ గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో వాహనం నడుపుతున్న జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి. శ్రీనివాసరావు (48) మృతి చెందగా ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో వనబసింగి గ్రామానికి చెం దిన పూజారి బలరాంకు తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముం చంగిపుట్టు మండల కేంద్రానికి చెందిన కుర్తాడి శ్రీనివాసరావు పెద బయలు మండలం సీతగుంట గ్రామంలో గల జిటి డబ్ల్యూ ఆశ్రమ బాలుర పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. బుధవారం బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ముంచంగిపుట్టు చేరుకునే క్రమంలో వనబసింగి గ్రామ సమీపంలో గల డిఆర్డిపో మలుపు వద్దకు వచ్చేసరికి మలుపు వద్ద వనబసింగి గ్రామానికి చెందిన పూజారి బలరాం అనే గిరిజనుడు నడుచుకుంటూ వస్తుండగా ప్రమాదవశాత్తు జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి శ్రీనివాసరావు నడుపుతున్న ద్విచక్ర వాహనం బలరామును ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న కుర్తాడి శ్రీనివాసరావు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో రోడ్డుపై పడిపోగా ద్విచక్ర వాహనం ఢీకొన్న బలరాంకు కూడా తలకు కాలికి తీవ్ర గాయాలు తగలడంతో వీరిద్దరూ రోడ్డుపై అచైత నంగా పడి ఉండడంతో సంఘటన జరిగిన కొంత సేపటికి అటుగా వచ్చిన వనబసింగి గ్రామస్తులు, వనబసింగి సర్పంచ్ వి.లక్ష్మణ్‌లు క్షతగాత్రులు ఇద్దరినీ హుటాహుటిన ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా జూనియర్ అసిస్టెంట్ కుర్తాడు శ్రీనివాసరావు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించగా తీవ్ర గాయాల పాలైన బలరాంకు ప్రథమ చికిత్స చేసి అత్యవసర వైద్య సేవ నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా సంఘటనకు సంబంధించి మృతుడు జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి శ్రీనివాసరావు భార్య కుర్తాడి రోహిణి పోలీసులకు అందించిన ఫిర్యాదు మేరకు ముంచంగి పుట్టు ఎస్సై రవీంద్ర స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం కించాయి పుట్టు పంచాయితీ ముంచంగిపుట్టు గ్రామంలో కుటుం బంతో నివసిస్తూ కుర్తాడి శ్రీనివాసరావు వృత్తిరీత్యా పెదబయలు మండలం సీత గుంట గ్రామపంచా యతీలో గల జిటి డబ్ల్యూ ఆశ్రమ బాలుర-1 పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నా డని ఉద్యోగరీత్యా ప్రతిరోజు ముంచంగిపుట్టు మండల కేంద్రం నుండి ఉదయాన్నే బస్సుకు బయలుదేరి పెదబయలు మండలం సీత గుంట గ్రామంలో గల పాఠశాలలో విధులు ముగించుకుని మరల సాయం త్రం ఆర్టీసీ బస్సులో ఇంటికి చేరుకునే వారిని ఎప్పటి లాగానే బుధవారం ఉదయం విధి నిర్వహణ నిమిత్తం బస్సులో బయలుదేరి వెళ్లారు సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి చేరుకునే క్రమంలో ఏపీ39 ఈఎం1159 నెంబర్ గల గ్లామర్ ద్విచక్ర వాహనంపై ముంచంగి పుట్టు వస్తున్న క్రమంలో వనబసింగి గ్రామపంచాయతీ సమీపంలో గల డిఆర్ డిపో వద్దకు వచ్చేసరికి రోడ్డు మలుపు వద్ద సాయంత్రం 5.30 సుమారుగా వనబసింగి గ్రామానికి చెందిన పూజారి బలరాం అనే గిరిజనుడు రోడ్డుపై నడిచి వస్తుండగా ప్రమాదవశాత్తు జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి శ్రీనివాసరావు నడుపుతున్న ద్విచక్ర వాహనం పాదచారుడు బలరామును ఢీకొనడంతో బలరాంకు గాయాలు తగలడంతో గట్టిగా కేకలు వేయడంతో బాధిత బంధువులు, కొంతమంది వనబసింగి గ్రామస్తులు అక్కడకు చేరుకొని ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డాడని కూడా చూడకుండా బైకు ప్రమాదానికి కారకుడు అయ్యాడు అంటూ తన భర్తపై మూకుమ్మడి దాడి చేయడంతో తన భర్త ఎడమ కంటి పైన తల భాగం పైన తల వెనుక భాగం పైన తీవ్ర తీవ్ర గాయాలయ్యాయని దీంతో అధిక రక్తస్రావం జరిగిందని, అదేవిధంగా పొట్ట కుడి వైపున భాగంలోనూ ఎడమవైపు పొట్ట భాగంలోనూ వెన్నుపూస భాగంలో కూడా తీవ్రంగా కొట్టడం వల్లనే తన భర్త అయినా కుర్తాడి శ్రీనివాసరావు మృతి చెందాడు అంటూ ఆరోపిస్తూ మృతుడి భార్య అయినా కుర్తాడి రోహిణి గురువారం ముంచంగిపుట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ముంచంగి పుట్టు ఎస్సై రవీంద్ర తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించడం జరిగిందని స్థానిక ఎస్సై రవీంద్ర తెలిపారు.

**శ్రీనివాసరావు మృతితో ముంచంగిపుట్టులో తీవ్ర విషాదం**

**-మృతుడు జూనియర్ అసిస్టెంట్ కుర్తాడి శ్రీనివాసరావు అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన జనం**

ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందిన జూనియర్ అసిస్టెంట్ కుర్తాడు శ్రీనివాసరావు భౌతిక కాయా న్ని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మృతుడు శ్రీనివాసరావు మండలమే కాకుండా పాడేరు పెద్దబయలు ఇతర మండలాల వాసులకు సుపరిచితుడు కావడంతోపాటు సౌమ్యుడు మంచి వ్యక్తి కావడంతో ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బంధువులు శ్రేయోభిలాషులు స్నేహితులు అధిక సంఖ్యలో శుక్రవారం ఉదయం మండల కేంద్రంలో గల ఆసుపత్రి వద్దకు చేరుకొని మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు అనంతరం నివాళులర్పిస్తూ శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని నాలుగు రోడ్ల కూడలిలో ఊరేగించి సహచర ఉద్యోగులు పలు ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు స్నేహితులు ఘనంగా వీడ్కోలు పలుకుతూ గురువారం సాయంత్రం తన స్వగ్రామమైన సారధిలో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు



యలమంచిలి, నవంబర్ 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా యలమం చిలి పట్టణంలోనే నాగేంద్ర స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి నాగేంద్రునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపాలిటీలోని పెద్దపల్లి కొక్కిరాపల్లి సోమలింగపాలెం తదితర వార్డులతోపాటు ఏటికొప్పాక పులపర్తి తదితర గ్రామాలలో కుటుంబ సమేతంగా సమీపంలోని పంట పొలాలలో ఉన్న నాగేంద్రని పొట్ట వద్ద పూజలు నిర్వహించారు.

# విశాఖలో విషాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం రాత్రి ఆంధ్ర యూనివర్సిటీ అవుట్ గేట్ సమీపంలో బైక్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మిరియాల అభిషేక్(17), జాన్సన్ మనోహర్(17)గా గుర్తించారు. విశాఖ బీచ్‌లో జాన్సన్ మనోహర్ పుట్టిన రోజు వేడుక చేసుకున్నారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న త్రీ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. యువకుల మృతదేహాల ను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. సిఐ కొరడా రామారావు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషాద సంఘటన కారణంగా మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పుట్టిన రోజునే మనోహర్ మృతి చెందడంతో స్థానిక ప్రజలు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో ఉత్సాహంగా కనిపించే యువకులు ఇక లేరని తెలిసి కన్నీరుమున్నీరవు తున్నారు. ఇదిలా ఉండగా ఘటనా స్థలానికి పోలీస్ కమిషనర్ చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ఆ.. కుటుంబానికి న్యాయం చేయండి... లేకపోతే ఉద్యమం తప్పదు...

నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చిన ఇల్లు స్థలాన్ని కబ్జా చేయడం దారుణం అని తక్షణమే పట్టా పొందిన వ్యక్తికి ఆక్రమణకు గురైన స్థలం అప్పచెప్పాలని పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్తి ఏసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామానికి చెందిన బాధితురాలు పక్కుర్తి చిన్నతల్లికి 7.1.1999. సంవత్సరంలో సర్వే నెంబరు 74. ప్లాట్ నెంబరు 15 పట్టా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. చిన్న తల్లితోపాటు ఆ గ్రామంలో ఉన్న 20 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేశారని చెప్పారు. ఇంటి స్థలం విషయమై ఇల్లు కట్టుకునేందుకు తహశీల్దార్ ఎల్‌పి సి కూడా మంజూరు చేశారని ఈ మేరకు గుర్తు చేశారు. ఇన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఆ గ్రామానికి చెందిన వ్యక్తి నమ్మి రమణ అనే వ్యక్తి ఆ స్థలాన్ని కబ్జా చేసేస్తూ రాజకీయ నాయకులు అండదండలతో ఇబ్బందులు గురి చేస్తున్నారని యేసు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆ కుటుంబాన్ని న్యాయం చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందని, విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని విలేకరులకు తెలిపారు. తహశీల్దార్ కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ సత్యనారాయణ, బంగారు అప్పారావు ఉన్నారు.

# గంజాయిని పట్టుకున్న నక్కపల్లి పోలీసులు



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా మూటల రూపంలో కారులో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా ఎస్సై ఏ విభూషణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. ముందస్తు సమాచారంలో భాగంగా జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎక్స్ యువి 500 వాహనంలో 140 కేజీలు గంజాయి మూటలను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తున్న గా బయటపడింది. మహారాష్ట్రకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ వాహనం సహాయంతో తరలించేందుకు సిద్ధపడినట్లు వాహన తనిఖీల్లో తెలిసింది. ఈ గంజాయిను ఒరిస్సాలో కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు విచారణలో తెలిసినట్లు ఎస్సై విభూషణరావు చెప్పారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఆ.. కుటుంబాన్నంతటినీ ఒకచోట కలిపిన నాగుల చవితి... భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు..



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పండుగ వచ్చిందంటే కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ఒక పుట్ట ను ఎంచుకొని పూజా కార్యక్రమంలో నిర్వహించి మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు. కానీ మండలంలోని కురం దాసు కుటుంబం అంటే గుర్తొచ్చే ఊరు జానకయ్య పేట ఈ గ్రామంలో గురయ్య అనే వ్యక్తి కుటుంబం చాలా పెద్దది ఆ కుటుంబ వాసులందరూ పిల్లల పిల్లలు నాగుల చవితి సందర్భంగా గ్రామానికి చేరుకుంటారు. భక్తిశ్రద్ధలతో ఈ ఇంటి పేరు గల కుటుంబాలు అన్ని నాగుల చవితిని గ్రామ సమీపంలో ఉన్న ఒక పుట్టను సిద్ధం చేసుకుని, ఆ పుట్ట చుట్టూ ప్రత్యేక పందిరిని వేసి పూల అలంకరణ చేసి ఒకరికి ఒకరు పూజా కార్యక్రమాలు నిర్వహించి నాగుల చవితిని ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది. ఆ విధంగా కురందాసు గురయ్యా కుటుంబాలని శుక్రవారం కన్నుల వైభవంగా నాగుల చవితిని ఆచరించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి...



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు పండగ ఆచరించారు. ఊరు సమీపంలో ఉన్న పుట్ట వద్దకు వెళ్లి పూజా కార్యక్రమంలో నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. శుక్రవారం టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా విద్యార్థి విభాగం వైకాపా కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు కుటుంబాలు తరలి పండగను ఆచరించారు.

# ఎంపీ సత్యవతి దృష్టికి పలు సమస్యలు..



నక్కపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతి మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంలో మండలానికి సంబంధించిన పలు సమస్యల ను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కలసి ఆమెకు తెలియజేశారు. అవకాశం ఉన్న మేరకు పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



మాడుగుల నవంబర్ 17, ప్రభాతవార్త

దీపావళి వెళ్లిన తరువాత నాలుగు రోజుల తర్వాత వచ్చే నాగుల చవితి వేడుకలను శుక్రవారం ప్రాంత ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ ఏడాది పండగలన్నీ తగులు మిగులుగా రావడంతో కొన్ని కొన్నిచోట్ల ఈనెల 16వ తేదీ మధ్యాహ్నాం నాగుల చవితి జరుపుకోగా అత్యధికులు శుక్రవారం జరుపుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కొంతమంది, 9:15 నుంచి 11:30 వరకు మిగిలిన వారు పుట్ట వద్ద పూజలు నిర్వహించి నాగేంద్రునికి పాలు, పువ్వులు గుడ్లు ఇతర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు పుట్టల వద్ద టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పుట్టలకు కొలువలు అయినప్పటికీ గత రెండు మూడు సంవత్సరాలుగా ఉన్న పుట్టలు కూడా మూత పడిపోవడంతో చవితి రోజు పాలు పోసేందుకు ఇబ్బంది పడుతూ పుట్టల కోసం వెతుకుతున్నారు. మొత్తం మీద నాగుల చవితి వేడుకలు ప్రజలంతా ఆనందంగా జరుపుకున్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తారువా గ్రామంలో, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కే జే పురంలోనూ నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు.

# పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన రేంజ్ డీఐజీ

చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త

విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి ఎస్.హరికృష్ణ శుక్రవారం అనకాపల్లి జిల్లాలోని కొత్తకోట, రావికమతం పోలీస్ స్టేషన్‌లను వార్షిక తనిఖీల్లో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కొత్తకోట, రావికమతం పోలీస్ స్టేషన్ల స్థితిగతులు, రిపోర్ట్ అవుతున్న కేసులు గురించి డి.ఐ.జికి వివరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట మరియు రావికమతం పోలీస్ స్టేషన్లను విశాఖపట్నం రేంజ్ డీ.ఐ.జి తనిఖీ చేసి, ముందుగా స్టేషన్ ఆవరణాన్ని స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించారు.స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషనులో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి... నమోదైన కేసులపై ఆరా తీసారు.పోలీస్ స్టేషన్ లో నమోదయిన మర్డర్, దొంగతనాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ మరియు ఇతర గ్రేవ్/నాన్ కేసుల సి.డి ఫైల్స్ ను, పి.టి కేస్ ఫైల్స్ ను, యు ఎల్ కేసుల ఫైల్స్ ను పరిశీలించారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్ తదితర రికార్డ్సను క్షుణంగా పరిశీలించి రికార్డ్సను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ల పరిధిలోని లా అండ్ ఆర్డర్ నిర్వహణ పై, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదు అయినవి, ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డాయి, ఎక్కువగా ఎలాంటి నేరాలు, ఏఏ ప్రాంతాలలో జరుగుతున్నాయి, రోడ్ ప్రమాదాలు, తదితర విషయాలపై డి.ఐ.జి గారు స్టేషన్ అధికారులను ఆరా తీశారు. వివిధ ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారులు, ఫిర్యాదులు ప్రత్యేక దృష్టి సారించాలని, డయల్ 100, 112 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు.ఈ తనిఖీ లో విశాఖపట్నం రేంజ్ డిఐజి తో పాటు జిల్లా ఎస్పీ , అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ అహ్మద్, కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ కె.లక్ష్మణరావు, రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉమామహేశ్వరరావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గాజువాక బీజేపి కన్వీనర్‌గా కరణంరెడ్డి నరసింగరావు నియామకం



గాజువాక, నవంబర్ 17,ప్రభాతవార్త

గాజువాక అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపి కన్వీనర్‌గా కరణంరెడ్డి నరసింగరావును కో-కన్వీనర్‌గా లక్కరాజు సోంబాబుని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు కన్వీనర్లు కోకన్వీనర్లను నియమించారని, అందులో బాగంగా గాజువాకకు తనను సోంబాబుని పార్టీ పెద్దలు గుర్తించి తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

## నాగుల చవితి వేడుకల్లో కుటుంబసమేతంగా కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

గాజువాక, నవంబర్ 17, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాంలో శుక్రవారం జరిగిన నాగుల చవితి వేడుకల్లో 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆయన స్వగృహం వద్ద ఉన్న పుట్టలో కుటుంబంతో కలిసి పాలు పోసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు. పండగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన సమీప బంధువులు పాల్గొన్నారు.

## కణితి కాలనీలో నాగుల చవితి వేడుకలు



గాజువాక, నవంబర్ 17,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో కణితి కాలనీలో వైసీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు కుటుంబ సభ్యులతో కలిసి నాగుల చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం పుట్టలో పాలు పోసి నాగదేవతకు పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, ప్రజలందరికీ నాగుల చవతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన పరిపాలనలో రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ నాగదేవత, శివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు.

## గ్రంథాలయాలను అభివృద్ధి పరచాలి

ములగాడ, నవంబర్ 17,ప్రభాతవార్త



ప్రతి కళాశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, సమాజంలో కూడా పౌర గ్రంథాలయాలను విరివిగా స్థాపించాలని సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయ అధికారి జి.శిరీష అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన గ్రంథాలయ ఉద్యమం అనే సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న చరిత్ర అధ్యాపకురాలు జి.లలిత మాట్లాడుతూ పాటూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు మొదలగు ప్రముఖులు ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. వారి సేవలను యువత ఎన్నడూ మరువరాదని అన్నారు. సమావేశంలో అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బిడిచంప రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్

### నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగులతో నిరసన చేసిన టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగస్వామి



ముంచంగిపుట్టు, నవంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు పంచాయతీ మారుమూల కుంబిపుట్ జంక్షన్ నుండి బీడీచంప వరకు ఏడు కిలోమీటర్లు రోడ్డు వెంటనే నిర్మించాలని టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం రాంపుట్, కుంబిపుట్, బీడీచంప గ్రామల్లో పర్యటించి బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన అనంతరం పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మారుమూల బీడీచంప గ్రామంలో నేటి వరకు రోడ్డు నిర్మించకపోవటం చాలా దుర్మార్గమని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హయాంలో రోడ్డు సాంక్షన్ అయిందని రోడ్డు విషయమై సెప్టెంబర్ 2020న గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారని రోడ్డు సదుపాయం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలనీ డిమాండ్ చేసారు. అంతకు ముందు రాంపుట్ గ్రామంలో నిరుద్యోగులతో కలిసి డిస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు మజ్జి చిన్నిబాబు, కిల్లో లైకోన్, చెండా బాబూజీ, కొచ్చో నరసింహ మూర్తి ముఖి రాంచందర్, ముఖి లోహిదాస్, వెచ్చంగి నాని, పాంగి రాజు, పాంగి దసరాదు, పాంగి బిమేష్, పాంగి కామేష్, పాంగి దాసు, పాంగి సుబ్బారావు, పాంగి శ్యామ్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడిచంపాలో రోజు ఉపాధ్యాయురాలు స్కూల్‌కీ రావటం గగనం

### టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, నవంబర్ 17, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు పంచాయితీ బిడిచంప గ్రామంలో టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి బిడిచంప గ్రామంలో పర్యటించిన సందర్భంగా పాఠశాలను సందర్శించారు. అనంతరం పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ బిడిచంపాలో కనీసం స్కూల్ బిల్డింగ్ కూడా లేని దుస్థితి నెలకొందని అదే విధంగా బీడీచంపలో 7కిలోమీటర్లు వరకు రోడ్డు లేని పరిస్థితి అయినప్పటికీ ఉపాధ్యాయురాలు రోజు స్కూల్‌కి వెళ్లడం హర్షించదగ్గ విషయమైనా ఇలాంటి ఉపాధ్యాయులను అధికారులు గుర్తించాలని స్కూల్ నుండి ఫోన్ ద్వారా ఎమ్‌ఈఓతో మాట్లాడి స్కూల్ పరిస్థితిని వివరించటం జరిగిందని మారుమూల గ్రామంలో ఉపాధ్యాయులు స్కూల్‌కి రావటం గగనమేనని అలాంటిది రోడ్డులేని పరిస్థితిలో కూడా రోజు స్కూల్‌కి రావటం హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయురాలికి పాంగి పాండురంగ స్వామి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు మజ్జి చిన్నిబాబు, కిల్లో లైకోన్, చెండా బాబూజీ, కొచ్చో నరసింహమూర్తి ముఖి రాంచందర్, ముఖి లోహిదాస్, వెచ్చంగి నాని, పాంగి రాజు, పాంగి దసరాదు, పాంగి బిమేష్, పాంగి కామేష్, పాంగి దాసు, పాంగి సుబ్బారావు, పాంగి శ్యామ్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారణకు డ్రమ్స్ ఏర్పాటు



పెదబయలు, నవంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఐ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో అరాడకోట గలగండ రహదారి మలుపు ప్రాంతాల్లో వేగంగా వెళ్లే వాహనాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడమైనది ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణ స్టాఫ్ బోర్డులు ఏర్పాటు చేస్తూ శాఖపరమైన చర్యలు తీసుకొంటున్నట్లు ఎస్ఐ మనోజ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఓవర్ లోడ్ వాహనాలపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులకు శ్రీ శ్రీ కళావేదిక ఘన సత్కారం

వి.ఆర్.పురం, నవంబర్ 17,ప్రభాతవార్త



జాతీయ పత్రికా దినోత్సవం నవంబర్ 16.ను పురస్కరించుకొని, అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మన్యం కవి నూనె రమేష్, స్థానిక తహశీల్దార్ ఎన్.శ్రీధర్ చేతుల మీదుగా మండలంలోని సీనియర్ పత్రికా విలేఖరులకు జ్ఞాపికలు అందజేసి, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం మండల కేంద్రం వి.ఆర్.పురం కెవిఆర్ జూనియర్ కళాశాల మైదానంలో నూనె రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా వి.ఆర్.పురం మండలంలో గడిచిన 23.ఏళ్లగా ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ప్రజాశక్తి, వార్త పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులు ఎస్ కె .ఇబ్రహీం (వార్త) ను నిర్వాహకులు దుష్యాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, ప్రముఖ కళాకారుడు ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ పత్రిక విలేఖరి వల్లి సుందరం, స్థానిక పాత్రికేయులు గోలి వికాస్, బావి నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, రామారావు, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోలో నిబంధనలు మార్చాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు



మాధవధార, నవంబర్ 17, ప్రభాతవార్త

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోలో నిబంధనలు మార్చాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల వచ్చేలా జీవోలో సవరణలు చేయాలనీ ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. గత ఎన్నికల సందర్భంగా జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు. జీవో నెంబర్ 395లో నిబంధనలు జర్నలిస్టులను నిరాశకు గురి చేసాయి. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నందున 2014 తర్వాత లబ్ధిపొందని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నాము. ఇళ్ల స్థలాలకు జర్నలిస్ట్ తరుపున 40శాతం వాట చెల్లించాలని ఇచ్చిన నిబంధన వారికీ భారంగా ఉంటుంది. నిబంధనలలో పేర్కొన్న అన్ని అంశాలలో జర్నలిస్ట్ లకు గాని, జర్నలిస్ట్ భార్యకు గాని ఇళ్ళు లేదా ఇంటి స్థలం ఉంటే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలానికి అర్హులు కాదని జీవోలో పేర్కొన్నారు. దీని వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది జర్నలిస్టులకు న్యాయం జరిగే అవకాశం లేదు.

## రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు.. 27 వాహనాలపై కేసులు నమోదు



మాధవధార, నవంబర్ 17, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు. తనిఖీలలో రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించి తిరుగుతున్న వాహనాలు, అధికలోడుతో వాహనాన్ని నడుపుతున్న వాహనాలపై, మొత్తం 27 కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ ప్రత్యేక తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు ఏ.ఎస్.గణేష్ రెడ్డి, రోఖీ మున్నిషా, సహాయక మోటారు వాహన తనిఖీ అధికార్లు, పి.శిరీష, సుమన్ కుమార్, ఎం.ఎస్.వి.ప్రకాశ్‌రావు పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## సమాజంలోని అన్ని అంశాల పట్ల పాత్రికేయులు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి



### వి.ఆర్.పురం తహశీల్దార్ ఎన్.శ్రీధర్

వి.ఆర్.పురం, నవంబర్ 17, ప్రభాతవార్త

సమాజంలోని అన్ని రంగాల అంశాల పట్ల పాత్రికేయులు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని, వి.ఆర్.పురం తహశీల్దార్ ఎన్.శ్రీధర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం వి.ఆర్.పురం కెవిఆర్ జూనియర్ కళాశాల మైదానంలో జాతీయ పత్రికా దినోత్సవం నవంబర్ 16.ను పురస్కరించుకొని, అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు నూనె రమేష్ అధ్యక్షతన స్థానిక పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ శ్రీధర్ పత్రికా రంగాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో నెలకొన్న సమస్యలను అక్షరాలుగా మలిచి సమాజానికి చాటిచెప్పే పాత్రికేయులు, అట్టి సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇలాంటి సందర్భాల్లో అట్టి సమస్య పట్ల అవగాహన లేనప్పుడు, తమ సీనియర్ల నుండి సలహాలు పొంది విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకావాలని సూచించారు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షులు చిట్టే లలిత మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా, ప్రజల గళమే తమ కాలంగా మలుచుకొని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా, విషయాన్ని నిర్భయంగా ప్రపంచానికి చాటిచెప్పే పాత్రికేయులు లేకపోతే, ఈ సమాజంలో ఎన్నో సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశమే ఉండదన్నారు. మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, ప్రముఖ కళాకారుడు ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మూలకాల సాయికృష్ణలు మాట్లాడారు. నేడు సమాజంలో ప్రజల పక్షాన నిలబడి తమ కాలంతో పోరాడుతున్న పాత్రికేయుల శ్రమ వర్ణించలేనిదన్నారు. శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు నూనె రమేష్ మాట్లాడారు. ఎన్ని యుగాలు గడిచినా, సమసమాజ స్థాపనలో పాత్రికేయులు నాల్గవ స్తంభంగా ఉంటారన్నారు. అనంతరం శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పాత్రికేయులకు దుష్యాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పత్రికా విలేఖరులు ఎస్ కె. ఇబ్రహీం (వార్త), వల్లి సుందరం (ఆంధ్రప్రభ), గోలి వికాస్, బావి నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, రామారావు, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి కార్యక్రమాలు మొదలు

వి.ఆర్.పురం, నవంబర్ 17,ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదశం, జనసేన పార్టీ మధ్య ఎన్నికల పొత్తు కుదిరింది. ఆయా పార్టీల అధినేతలు సైతం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. దీంతో రెండు రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో ఉమ్మడి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం వి.ఆర్.పురం మండలంలో టిడిపి, జనసేన నాయకులు ఇంటింటికీ వెళ్ళి తమ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీల అభ్యర్ధులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంతో ఇంటింటికి వెళ్తున్న నాయకులు చారువాణి ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, ఉపాధ్యక్షులు ముత్యాల రాంబాబు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, ఐటీడీపీ కన్వీనర్ ముత్యాల సిద్ధు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, యూనిట్ ఇన్చార్జులు బీరక సూర్య ప్రకాష్ రావు, కారం సిరమయ్య, ముత్యాల చంద్రశేఖర్, బూత్ కన్వీనర్లు పాయం సుబ్బారావు, రేవు సింహాచలం, జానసేన ఉపాధ్యక్షులు ప్రమీల, గుండు బోయిన వెంకటస్వామి, మండల కార్యదర్శి లు అంజన్ రావు, సున్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి వనమూలికా వైద్యుల సమ్మేళనం



### ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల, నవంబర్ 17,ప్రభాతవార్త

అడ్డతీగల గ్రామంలో గల వనంతరం వద్ద ఆదివాసి వనమూలికా వైద్యుల సమ్మేళనం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వనమూలికా వైద్యులు వాడుతున్న ఔషధ మొక్కల దుంపల విత్తనాలు సుమారు 400పై చిలుకు ఔషధ మొక్కలను ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అంతరించిపోతున్న ఈ వైద్యానికి అత్యంత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా చాలామంది ప్రజలు ఈ వైద్యాన్ని ఆశ్రయించారని కరోనా వ్యాధి తర్వాత ఆయుర్వేద వైద్యంపై ప్రజలలో ఆసక్తి పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరొక అతిథి డా.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజసిద్ధంగా పెరిగిన ఔషధ మొక్కలలో ఔషధ గుణాలు ఎక్కువగా ఉంటాయని ఇటువంటి వాటిని ఉపయోగించి ఆయుర్వేద మందులు తయారు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ సమ్మేళనంలో పార్వతిపురం, సీతంపేట, పాడేరు, రంపచోడవరం, ఐటీడీఏ ఏరియాల నుండి సుమారు 200 మంది వనమూలికా వైద్యులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి ఆదివాసీ ప్రాంతం నుండే కాకుండా హైదరాబాద్ నల్గొండ సుదీర ప్రాంత వైద్యులు కూడా ఈ హాజరయ్యారని తెలిపారు. అడ్డతీగల పంచాయతీ ప్రెసిడెంట్ పప్పుల చిట్టెమ్మ, వైస్ ప్రెసిడెంట్ ముప్పన శెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు నక్కా ఈశ్వరి, వడ్లమూరి రత్నం, లయ సంస్థ కో-ఆర్డినేటర్ జి బుల్లయ్య, ఏపీ జీవవైవిధ్య మండలి కో-ఆర్డినేటర్ ఏ.వరలక్ష్మి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రగ్గులు పంపిణీ



హుకుంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

హుకుంపేట మండలంలో కిముడు పుట్టు గ్రామంలో ఎస్తేరు రాణి ఫౌండేషన్ ట్రస్ట్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో శుక్రవారం 450 నిరుపేద గిరిజనులకు రగ్గులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు ఎస్తేరు రాణి మాట్లాడుతూ మారుమూల ప్రాంత గ్రామాల్లో నిరుపేద గిరిజనులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం సాగిస్తున్నారన్న విషయాన్ని గుర్తించి పేదలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరం అన్న విషయాన్ని గుర్తించి నిరుపేద గిరిజనులకు ఈ రగుల పంపిణీ కార్యక్రమం తో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతేకాకుండా మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఆమె తెలిపారు. అలాగే ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో మరిన్ని సేవలు చేయడానికి మా ట్రస్ట్ ముందుకు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వంజా సువార్తమ్మ షేక్ గౌసియా, బసవ కుమారి, సుబ్బారెడ్డి గోవిందరాజు, బాజీ కేసన్న, నుకన్నా అబ్రహం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి



హుకుంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పండగ వేడుకలను మండలంలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరు పుకున్నారు. శుక్రవారం తెల్లవారు జామునుంచే పుట్టల వద్ద పూజలు చేసేందుకు భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలసి గుంపులు గుంపులుగా స్థానికంగా రాళ్ల గెడ్డ, చీడిపుట్ట వంతెనల వద్ద ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పాలు, గుడ్లు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. పలువురు నాగ దోషలు ఉన్న వారు బంగారు పాము పడగలు చేసుకొని పుట్టల్లో వేసి వారి దోషలు పోవాలని ప్రార్థించారు. నాగుల చవితి కార్తీకమాసం కావటంతో శివాలయలు భక్తులతో కిటకిటలాడాయి.

## జాతీయస్థాయి మహిళ కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు



అరకులోయ, నవంబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్ర యూనివర్సిటీలో ఈ నెల 8న జరిగిన జాతీయ స్థాయి మహిళ కుస్తీ పోటీల్లో అరకులోయ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని పాంగి నిర్మల 53 కేజీల సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో గెలుపొంది, డిసెంబర్ 9న హర్యానాలో జరగబోయే జాతీయ స్థాయి మహిళ కుస్తీ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్.రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ సమరెడ్డి అప్పారావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమానికి మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు అలాగే అధ్యాపకులు, విద్యార్థినులు హాజరయ్యి, తమ అభినందనలు తెలిపారు.

## అరకులోయలో ఘనంగా నాగుల చవితి పండుగ



అరకులోయ, నవంబర్ 17, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో శుక్రవారం భక్తి, శ్రద్ధలతో ఘనంగా నాగుల చవితి పండుగ జరిగింది. వేకువ జామునే భక్తులు తలంట స్నానాలు చేసి పాముల పుట్టల వద్దకు చేరుకుని నాగుల చవితి వేడుకను వైభవంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా భక్తులు పుట్టల్లో కోడిగుడ్లు వేసి తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. కాగా నాగుల చవితి సందర్భంగా అరకలోయలోని పుట్టలన్నీ భక్తులతో కిటకిట లాడాయి. అలాగే పుట్టల వద్ద భక్తులు మందు గుండు సామాగ్రిని కాల్చి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీలు

గొలుగొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



గొలుగొండ శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకువచ్చి పుస్తక పఠనం నిర్వహించారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలుగా ఉంటాయని అన్ని వయసుల వారు ఇక్కడకు వచ్చి పుస్తక పఠనం చేయవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థులకు పద్య పఠన పోటీ, పాటల పోటీ, గ్రంథాలయాలు ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, పలువురు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనగా, గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## చెడ్డి గ్యాంగ్ పట్ల అప్రమత్తంగా ఉండండి : కృష్ణాదేవి పేట ఎస్ఐ ఉపేంద్ర

గొలుగొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ప్రజలకు దొంగల ముఠా సంచారంపై ముందస్తు హెచ్చరికలు చేస్తున్నట్లు కృష్ణాదేవి పేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. చెడ్డిగ్యాంగ్‌గా పిలవబడుతున్న దొంగల ముఠా రాష్ట్రంలో ఒక ప్రవేశించినట్లు ఉన్నతాధికారులకు అందిన సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ల పరిధిలో హెచ్చరికలు ఏర్పాటు చేస్తూ మొక్క చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కృష్ణాదేవి పేటలో గోడ పత్రికలను సిబ్బందిచే ఆవిష్కరించి దుకాణాలు వెంట, గ్రామాల్లో ప్రచారం చేయించినట్లు చెప్పారు. ప్రజలు, వ్యాపారస్తులు, రైతులు ఇతర వర్గాల వారు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. కొత్త వ్యక్తులు కొత్త మొహాలు కనిపించిన సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లకు ఈ సందర్భంగా కోరారు. అలాగే రాత్రి వేళల్లో వస్తువులను భద్రపరచుకొని, అకస్మాత్తుగా ఎవరైనా తలుపులు కొట్టిన ఎటువంటి అలికిడి జరిగినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కానీ, సమాచారం ఇవ్వాలని వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేస్తామని ఎస్సై అన్నారు. కృష్ణాదేవి పేటలో సిబ్బంది చెడ్డి గ్యాంగ్ ముఖచిత్రాలను గోడలకు అతికిస్తున్న సిబ్బంది.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి.. పుట్టలో పాలు పోసిన రైతన్నలు

గొలుగొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజలు నాగుల చవితి పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. తమ పంట పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి నాగేంద్రుడుకు గుడ్లు, పాలు సమర్పించారు. సాంప్రదాయపద్ధంగా కుటుంబ సమేతంగా నాగుల చవితి పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రైతులు, కార్మికులు, కర్షకులతో పాటు అన్ని వర్గాలు నాగుల చవితి పండుగను ప్రతి ఆట ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తమ పెద్దలను తలచుకొని ఇంటివద్ద ఫలహారాలు వడ్డించి అనంతరం తమ పొలాల్లో ఈ పండగను భక్తిగా నిర్వహించారు. పుట్టలను శుభ్రం చేసి అలంకరించి చలివిడి, చిమ్మిడితోపాటు పండ్లు పూలు పుట్ట వద్ద ఉంచి నాగేంద్రుడికి పూజలు అందించారు. పుట్టలో తాము తీసుకొచ్చిన ఫలహారాలతో పాటు గుడ్డను కూడా వేసి తమను చల్లగా చూడాలంటూ నాగేంద్రుడు నోట్లో పాలు పోశారు. అన్ని గ్రామాల్లో ఈ పండగ సాంప్రదాయ బద్ధంగా కనుల పండుగగా సాగింది. రైతులు తమకు ఎటువంటి హాని చేయకుండా ఆ నాగేంద్రుడే కాపాడాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారెంటీపై కొత్త ఎల్లవరంలో ఇంటింటా ప్రచారం



గొలుగొండ, నవంబర్ 17, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలని కోరుతూ కొత్త ఎల్లవరం పంచాయతీ రాజుపేటలో బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారంటీ పై సర్పంచ్ కొల్లు రాంబాబు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. పంచాయితీ గ్రామాల్లో కొనసాగుతున్న కార్యక్రమంలో భాగంగా రాజుపేటలో 53వ వార్డు పరిధిలో ఉన్న ఓటర్లను కలుస్తూ భవిష్యత్తు గ్యారంటీని వివరిస్తూ ప్రచారం సాగించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చేలా ప్రజలందరూ ఆలోచన చేయాలని సర్పంచ్ రాంబాబు కోరారు. స్థానిక నాయకులతో కలిసి ఇల్లులు తిరుగుతూ భవిష్యత్ గ్యారంటీ ముద్రించిన కరపత్రాలను ఓటర్లకు అందజేసి అధికారంలోకి వస్తే ప్రజల ఖండించే కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను తెలియజేశారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు చమర గీతం పాడాలని సుస్థిరమైన ప్రజా ప్రభుత్వం వచ్చేందుకు ప్రజలు తెలుగు దేశం పార్టీకి మద్దతుని ఇవ్వాలని అన్నారు. బూత్ కన్వీనర్లు, ముఖ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

పీఎం పాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, ఇసుకతోట, మద్దిలపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. 12 వారాలలోపు గర్భిణుల నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్ సలహాలు తీసుకోవాలని, ఎనిమియా మానిటరింగ్ టెస్ట్ చేయాలని, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఉన్న గర్భిణుల నమోదు 100 శాతం అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. అంతే కాకుండా మద్దిలపాలెం, ఇసుకతోట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులకు, ఎఎన్ఎంకు, స్టాఫ్ నర్సులకు, ఆశాలకు డ్రెస్ కోడ్ పాటించాలని ఆదేశించారు. వాక్సిన్ రెఫ్రిజిరేటర్‌ను పరిశీలించి, ఫార్మసిస్ట్ విధిగా టెంపరేచర్ నమోదు చేయాలని ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్యాధికారులను సూచించారు. గర్భిణీలను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు మరియు పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు, ఎన్‌సిడి, సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణుల ఆభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. ఈ సందర్శనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం (హుకుంపేట, ప్రభాతవార్త)

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



శృంగవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

నాగులచవితి పండుగ వేడుకలను మండల ప్రజలు శుక్రవారం అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. తెల్ల వారుజామున ఆరు గంటల నుంచే కుటుంబ సభ్యులంతా పుట్టవద్దకు చేరుకుని నాగమ్మతల్లికి ఇష్టమైన పాలు, గుడ్లు, చలివిడి, సిమిలి వంటి పదార్థాలను పుట్టలో వేసి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది రైతులు పుట్టవద్ద పూజలు నిర్వహించి అనంతరం పరిసర ప్రాంతాలలో వంటావార్పు చేసుకుని వనభోజనాలు చేపట్టారు. పట్టణ వాసులైతే పలు వాహనాలతో పల్లె ప్రాంతాలకు చేరుకుని పుట్టలు వద్దకు వెళ్ళి పూజలు నిర్వహించారు. అలాగే భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. మొత్తం మీద నాగుల చవితి సందర్భంగా పట్టణ, పల్లె ప్రాంతాల్లో పెద్ద పండుగ వాతావరణం చోటుచేసుకుంది.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం : కోళ్ల



శృంగవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో శుక్రవారం ఎస.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. గురువారం గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి గ్రామానికి చెందిన సొకూరు కొండమ్మ, దూరి ఎండన్నదొర, చింతల మల్లేసు, పూసకాల దుర్గారావుల పురిపాకలు మంటల్లో పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కోళ్ళ అగ్ని బాధితులను పరామర్శించి ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 2,500 నగదు, రైస్‌ప్యాకెట్, రెండు బెడ్‌షీట్లు, పప్పుదినుసులను ఆమె ఆర్థిక సహయం అందించారు. బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భూపాల్‌నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, ఇందుకూరి శ్రీనువాసరాజు, సత్తిబాబురాజు, బీశెట్టి అరుణ, సూరప్పారావు, కృప, సన్యాసిరావు, చెల్లయ్య, బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



మెంటాడ, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని జగన్నాథపురం పంచాయతీలో నాగులచవితి సందర్భంగా పూర్వీకులు అనుసరించిన రీతిలోనే పాలు, గుడ్లు, నవ్వుపప్పు తీసుకుని పుట్టలో పెట్టి నాగదేవతను పూజించామని పల్లె రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పూర్వీకులు అనుసరించిన రీతిగానే అదే సాంప్రదాయాలతో భక్తి శ్రద్దలతో నాగులచవితి రోజున ఉపవాసాలతో నాగదేవతకు పూజలు చేసుకున్నామని ఈ సంవత్సర కాలమంతా మమ్మల్ని కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.రామకృష్ణ, సత్యవతి, గ్రామ వాలంటీరు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం



కొత్తవలస, నవంబర్ 16, ప్రభాతవార్త

కొత్తవలస జూనియర్ కళాశాలలో శుక్రవారం అకడమిక్ పరంగా విద్యార్థులకు విద్యనందించడంతో పాటు పోటీ పరీక్షలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించి వ్యక్తిత్వ వికాసంను కూడా మెరుగుపరిచి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నూతనంగా గ్రంథాలయంని ప్రస్తుత డివిఈఓ అలాగే కళాశాల ప్రిన్సిపాల్ బీమ శంకరరావు చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. దీనంలో భాగంగా గ్రంథాలయ అద్యాపకురాలైన అల్లూరి పద్మావతి అకడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షలకి సంబందించిన పుస్తకాలు ఈ పుస్తకాలన్నీ అద్యాపకులుకి అలాగే విద్యార్థులకి కూడా విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. ఈ గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి నియోజకవర్గ బీజేపీ కో-ఇన్‌చార్జిగా మన్నెపురి



గరివిడి, నవంబర్ 16, ప్రభాతవార్త

చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కో-ఇన్‌చార్జిగా గరివిడి మండలం వెదుళ్ళవలస గ్రామానికి చెందిన మన్నెపురి శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అద్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నుంచి శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనకు చీపురుపల్లి నియోజకవర్గ కోఇన్‌చార్జిగా నియామకం చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, భారతీయ జనాతాపార్టీ విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు నడికుదుటి ఈశ్వరరావు, ఇతర నాయకులకు ఈ సందర్భంగా మన్నెపురి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాద్యతలు అంకిత భావంతో నిర్వర్తిస్తానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగులచవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఉదయాన్నే గ్రామ పోలిమేరలో గల పుట్టలకు చేరుకుని నాగేంద్రునికి పండ్లు, పాలు, జీడి, చలిమిడి, గుడ్లు వేసి పుట్ట పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ మేరకు తమకు ఆయురారోగ్యాలతో పాటు తమ కోర్కెలు నెరవేర్చాలని నాగేంద్రునికి ప్రార్థిస్తూ భక్తులు పూజలు చేశారు.

## కోడూరులో అట్టహాసంగా వై ఏపీ నీడ్స్ జగన్



గరివిడి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని కోడూరు గ్రామంలో అట్టహాసంగా వై.ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కోడూరు పంచాయతీ పరిధిలో తొలుత అభివృద్ధి పనులు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కోడూరులో వైకాపా నాయకులు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో కార్యకర్తలు చేసిన నినాదాలు మార్మోగాయి. మళ్ళీ జగన్ కావాలి, జగన్ రావాలి, జగన్ మా వెలుగు, మా బతుకు అంటూ వైకాపా కార్యకర్తలు చేసిన నినాదాలు ప్రజలను విశేషంగా ప్రభావితం చేశాయి. గరివిడి మండల జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి, మాజీ ఏఎంసి చైర్మన్ మీసాల విశ్వేరరావు, కోడూరు సర్పంచ్ గేదెల కృష్ణవేణి, మండల వైకాపా అధ్యఓఉడు కొణిశి కృష్ణంనాయుడు, ఇతర వైకాపా నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గేదెల ఆదినారాయణ, గేదెల శంకరరవు పొన్నాడ కుమార్, శివుకు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగదేవతకు పూజలు



దత్తిరాజేరు, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని నాగులచవితి సందర్భంగా భక్తులు నాగదేవతకు అన్ని గ్రామాల ప్రజలు శుక్రవారం పూజలు చేశారు. చవితినాడు నాగుపాముకు పూజ చేస్తే సర్వ రోగాలు వైవాహిక దాంపత్య దోషాలు, గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతులు అవుతారని భక్తుల విశ్వాసంతో పూజిస్తారు. కుజదోషం కాలసర్పదోషానికి అతి దేవత సుబ్రహ్మణ్యస్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని భక్తులు విశ్వాసం. ఈ పండుగ జరపడం వల్ల రైతులకు ఎంత మేలు జరుగుతుందని ప్రజలకు నమ్మకం. సాయంత్రం నంది వాహనంపై ఈశ్వరుడు గంగ పార్వతులు ఊరేగించి సంబరాలు జరుపుకొంటారు.

## అశోక్ గజపతి రాజుకి మతిపోయింది : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు మతి స్థిమితం కోల్పోయి ఇష్టాను సారం మాట్లాడుతున్నారని విజయనగరం జిల్లా పరిషత చైర్మన్, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడి జైలుకెళ్ళి బయటకొచ్చారని ఆరోపించారు. ఈరోజు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబుని గజదొంగ గాను, ఆయన చుట్టూ ఉన్న వారిని దొంగలు గాను అభివర్ణించారు. అవినీతికి పాల్పడ్డారు కాబట్టే చంద్రబాబుని నిఘా వ్యక్తులు అరెస్ట్ చేశాయన్నారు. కేంద్ర మంత్రిగా జిల్లాకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజుని డిమాండ్ చేశారు. విమానయాన శాఖా మంత్రిగా అశోక్ గజపతి రాజు భోగాపురం విమానాశ్రయా నికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కేవలం ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి, అధికారం కావాలి కాబట్టి అశోక్ గజపతి రాజు మళ్ళీ ప్రజల్లోకి వస్తునా న్నరని ఆక్షేపించారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా అశోక్ గజపతి రాజు తన స్వంత నియోజకవర్గమైన విజయనగరంలో ఏం అభివృద్ధి చేశారో చర్చకు రావాలని మజ్జి శ్రీనివాసరావు సవాల్ చేశారు. కనీసం ఇప్పటికైనా అశోక్ గజపతి రాజు తన పద్ధతి మార్చుకోకపోతే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, పార్టీ నాయకులు చనమల్లు వెంకట రమణ, రేగాన శ్రీనివాసరావు తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణపై అపోహలు సృష్టించే వారిపై కఠిన చర్యలు



పార్వతీపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వ కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ అన్నారు. ధాన్యం సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేశామని, ధాన య్యం సేకరణపై అపోహలు సృష్టించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దాన్యం సేకరణపై అధికారులు, మిల్లర్లు, లారీ సంఘ ప్రతినిధులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాఓ 3.23 లక్షల మెట్రిక్ టన్నులు దాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, రైతులు తమ ధాన్యాన్ని జిల్లాలో ఏర్పాటు చేసిన 185 కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు విక్రయించవచ్చని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకంటే తక్కువకు విక్రయించవద్దని ఆయన సూచించారు. రైతులకు ప్రలోభపెట్టి, ఇబ్బంది పెట్టి తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతుభరోసా కేంద్రం స్థాయిలో వాలంటీర్లకు, సమావేశం ఏర్పాటు చేసి ధాన్య సేకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణపై గ్రామాలలో ఎవరైనా అపోహలు సృష్టిస్తే వాలంటీర్లు సమాచాంర అందించాలని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో మొదటి పది రోజులు కీలకమని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యానిన అంచనా వేసి ముందుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులు నుంచి ఫిర్యాదులు లేకుండా సివిల్ సప్లయి, రవాణ, వెలుగు, జిసిసి, వ్యవసాయ సహకారశాఖ అదికారులు సమన్వయంతో పని చేయాలనానరు. గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులు, లోపాలను దృష్టిలో పెట్టుకుని ముందుస్తుగా తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంచనాలకు మించి వాహనాలు సిద్దం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, రెవె న్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, ఎం.లావణ్య, సివిల్ సప్లయి జిల్లా మేనేజర్ ఎం.దేవుళ్ళ నాయక్, జిల్లా సప్లయి అధికారి శివప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్, పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి పూజలు



కొత్తవలస, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని చిన్నిపాలెం, అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగులు చవితి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు నాగదేవతకు పుట్టలు వద్ద ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం దీపావళి వెళ్ళిన ఐదు రోజులు నాడు నాగులచవితి పూజలు నిర్వహించడం గ్రామాలలో పండుగ వాతావరణంలో కళకళాడుతుంది.

## రాష్ట్రస్థాయి రగ్బి పోటీలకు రాచకిండం విద్యార్థులు ఎంపిక



గజపతినగరం, నవంబర్ 16, ప్రభాతవార్త

స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గరుడబిల్లిలో జరిగిన జిల్లాస్థాయి రగ్బి పోటీలలో రాచకిండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయులు టి.సన్యాసిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -14 విభాగంలో ఆరుగు విద్యార్థులు అండర్ -17 విభాగంలో ఆరుగు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సన్యాసి రాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## రైతుకి అండగా ఉంటాం : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి



రైతు పండించిన ఆఖరి గింజ వరకూ కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదేనని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతీ రైతుకి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశించిన స్థాయిలో ఈ ఏడాది వర్షపాతం లేని కారణంగా ఇప్పటికే తొమ్మిది వేల ఎకరాల పంట నష్టపోయామన్నారు. ఇవే పరిస్థితులు కొనసాగితే మరో పాతిక వేల ఎకరాల పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారన్నారు. ప్రతీ రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. భీమసింగి, ఎన్‌సిఎస్ సుగర్స్ పరిధిలో చెరకును సంకిలి సుగర్స్‌కి తరలించే చర్యలు చేపట్టామన్నారు. సమావేశంలో భాగంగా ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ శాఖ ప్రచురించిన కర పత్రాలను ఆవిష్కరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ మయూర్ అశోక్, వ్యవసాయ శాఖ జేడీ టి.రామారావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## డీపీవోలో పోలీస్ వెల్ఫేర్ డే



విజయనగరం, నవంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాలోని పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ దీపికా పాటిల్ చర్యలు చేపట్టారు. ఈమేరకు ఆమె శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమె వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

## గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విజయనగరం అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమే గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు జి.మహేష్‌బాబు అన్నారు గ్రంథాలయ వారోత్సవాలను పరిశీలించడానికి వచ్చిన ఆయన ఏర్పాటు చేసిన ర్యాలీని పౌర గ్రంథాలయ శాఖ సహాయ సంచాలకులు వి.రవికుమార్‌తో ప్రారంభించారు. ప్రస్తుతం సమాచారం విప్లవం డిజిటల్ రూపంలో విస్తరిస్తున్నందున ప్రతి జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా ఏరాప్పటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో ఉన్న ఈ గ్రంథాలయ సాఫ్ట్వేర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి బి.లక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతపేటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



లక్కవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని సంతపేట గ్రామానికి అనుకోని ఉన్న శాంభవి లేఅవుట్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చంది ఉన్నట్లు ఎల్.కోట ఎస్.ఐ ముకుందరావు తెలిపారు. సాయంత్రం వరి కోతలు ముగించుకుని వస్తుండగా కొందరు మహిళలు ఎవరో వ్యక్తి పడి ఉన్నట్లు సంతపేట సర్పంచ్‌కి తెలుపగా సర్పంచ్ పోలీసులకు సమాచారం అందించగా వారు వెళ్ళి చూడగా ఒక వ్యక్తి పూర్తిగా మాసిన బట్టలతో ఎటువంటి చలనం లేకుండా ఉన్నాడని సిబ్బంది పరీక్షించగా మృతి చెందినట్లు తెలిసిందని మృతిని ఒంటిపై ఎటువంటి గాయాలు లేవని తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త



బీసీలకు రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర్య పోరాట రథ యాత్ర పేరుతో డిసెంబరు 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నామని, రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో పర్యటిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు 90 అసెంబ్లీ, పదమూడు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా సంఘటితంగా పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పోరాడితే గానీ హక్కులు సాధించుకోలేమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం కన్వీనర్ వై.నాగేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ ఆవుల సుబ్బారావు, స్థానిక బీసీ సంఘం నాయకులు ముచ్చు రామలింగ స్వామి యాదవ్, మన్యాల కృష్ణ యాదవ్, ఇప్పిలి అప్పల కొండ తదితరులు కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి

లక్కవరపుకోట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని శుక్రవారం నాడు ప్రజలు నాగుల చవితిని భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకొన్నారు. పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం పాము పుట్టలు ఉన్న చోటికి వెళ్ళి పాలు గుడ్లు వేసి అన్ని వేళలా కాపాడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు పెద్దలు అందరూ కుటుంబాలతో పుట్టల వద్ద పూజలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించి టపాసాలు కాల్చుతూ సందడి చేశారు.

## భక్తులకు నాగుపాము ప్రత్యక్ష దర్శనం

గజపతినగరం, నవంబర్ 16, ప్రభాతవార్త

గజపతినగరంలో నాగులచవితి రోజు ఓ అద్భుతం చోటు చేసుకుంది. పుట్టలో పాలు వేసేందుకు వెళుతున్న భక్తులకు స్థానిక దిగువవీధిలో గల పైడితల్లమ్మ వారి గుడి వద్ద నాగుపాము ప్రత్యక్షమైంది. ఆశ్చర్యపోయిన భక్తులు అక్కడే నాగుపాముకు దూరంగా ఉండి పూజలు చేశారు. పడగవిప్పి కొద్దిసేపు నాట్యం చేసిన నాగుపాము అనంతరం నెమ్మదిగా దగ్గరలోని పొదల్లోకి జారుకుంది. ఈ సంఘటనను స్థానికులు విశేషంగా చర్చించుకుంటున్నారు.

## దళితులపై దాడులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం



నెల్లిమర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

దళితులపై దాడులను అరికట్టడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని జిల్లా ఎస్‌సి,ఎస్‌టి ఐక్య వేదిక నాయకులు కనిగిరి శ్రీనివాసరావు,టొంపల నర్సయ్య ఆరోపించారు. నెల్లిమర్లలో వారు శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.హోమ్ మంత్రి తానేటి వనిత నియోజక వర్గం కొవ్వూరు లోని దళితుడుపై దాడి చేయడంతో పాటు ఆయన మరణానికి కారణమయ్యారని వారు ఆరోపించారు. స్వంత నియోజక వర్గంలోని దళితులను రక్షించలేని మంత్రి రాష్ట్రంలోని అందరు దళితులను ఎలా రక్షిస్తారని వారు ప్రశ్నించారు. దళిత యువకుడిపై దాడి చేసిన ఎస్ఐపై చర్యలు చేపట్టాలని, వైసిపి నాయకులపై కేసులు నమోదు చేయాలని శ్రీనివాసరావు, నర్సయ్య డిమాండ్ చేశారు. అలాగే అనంతపురం జిల్లా వజ్రకరూర్ లో చోరీ కేసులో ఒప్పుకోవాలని ఇద్దరు దళితులను దారుణంగా హింసించారని వారు ఆరోపించారు. దళితులకు మేనమామగా చెప్పకుంటున్న సిఎం ఇదేనా రక్షణ కల్పించడం అని వారుఎద్దేవా చేశారు.

## వాడవాడలా ఘనంగా నాగుల చవితి వేడుకలు



నెల్లిమర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండలంలో శుక్రవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈ వేడుకలు సంబరంగా జరిగాయి. ప్రతి కుటుంబం ఇంటిల్లపాది గ్రామాంతరానికి వెళ్లి పొలాలు, తోటల్లోనూ పాము పుట్టలను ముందుగా బాగు చేసి, పిండి ముగ్గులతో అలంకరించి పాము పుట్టలో పాలు, గుడ్లు, చలివిడి, నువ్వు ముద్ద వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి ఆపదలు, అపాయాలు జరగకుండా నాగ దేవత ఆశీస్సులు అందించాలని కోరుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పుట్టల్లో పాలు పోసేందుకు కుటుంబీకులు అధిక సంఖ్యలో గ్రూపులుగా పుట్టల వైపు వెళ్లడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## వైసీపీ నేత గార్నాయుడుకి ఎమ్మెల్యే బడ్డుకొండ పరామర్శ



నెల్లిమర్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

నగర పంచాయితీలోని జరజాపుపేటకు చెందిన రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తండ్రి,వైసిపి నాయకుడు, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మద్దిల ముత్యాల నాయుడు (గార్నాయుడు)ను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు పరామర్శ చేశారు. ఆయన ఇంటికి నేరుగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏ సందర్భంలోనైనా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బడ్డుకొండతో పాటు మద్దిల వాసు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, మద్దిల శ్రీను,కనకల హైమావతి, గార్నాయుడు అల్లుడు, ఉపాధ్యాయుడు కాళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విఎఫ్ఐ సిఇఓ జాకార్నిని సత్కరించిన వాలీబాల్ సంఘ ప్రతనిధులు



విజయనగరం అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త

వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిఇఓ రామా తార్ జాకార్నిని ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ తరపున అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, విజయనగరానికి చెందిన టి.వి.భగవాన్‌దాస్, అసోసియేషన్ విజయనగరం జిల్లా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. విశాఖపట్నంలో జరుగుతున్న ఆల్ ఇండియా స్టేట్ బ్యాంకు వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు క్రీడాకారుడుగా హాజరైన రామా తార్ జాకార్నిని విశాఖ పట్నం వెళ్లి మర్యాద పూర్వకంగా సత్కరించినట్లు భగవాన్‌దాస్ ఇక్కడి విలేకర్లకు చెప్పారు. జాకార్నిని సత్కరించిన కార్యక్రమంలో తనతో పాటు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గణబాబు, విజయనగరం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గవర సూరిబాబు, మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు,తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి యశ్వంత్ పలువురు క్రీడాకారులు పాల్గొన్నారని భగవాన్ దాస్ తెలిపారు.

## విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ




సీతంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఐటిడిఎ పరిధిలోని ఏపిఆర్ బాలికల పాఠశాల, కేజిబివిలో చదువుతున్న గిరిజన విద్యార్థినిలకు కళ్లద్దాలు పంపిణి చేసారు. శుక్రవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలతో భాదపడుతున్న విద్యార్థినిలకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన కళ్లద్దాలను పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో గీతాంజలి,ఆప్టిషియన్ దుర్గారావు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాను జయప్రదం చేయండి




సీతంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 27,28వ తేదిలలో నిర్వహించనున్న కార్మిక రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశ వ్యాప్తంగా కార్మిక ఉద్యోగ రైతు సంఘాల పిలుపుమేరకు విజయవాడలో జరగనున్న కార్మిక రైతు మహాధర్నానుకు వందలాది మంది కదిలి రావాలన్నారు.కార్మికులకు,రైతులకు,ప్రజలకు దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం దూకుడుగా అమలుచేస్తుందని,ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి గద్దెదింపడమే మార్గమని అన్నారు.కొత్తగా కేంద్రంలో,రా ష్ట్రంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయాడానికి భయపడే స్థాయిలో కార్మిక,రైతు ఐక్యపోరాటాలు పెరగాలని అన్నారు.వీటితో పాటు తమ డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో సిఐటియు మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఎస్ సురేష్,కార్యదర్శి ఎం కాంతారావులు పాల్గొన్నారు.

# మహేష్ ఫ్యామిలీ ఎంజాయ్ మూమెంట్స్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన సన్నిహితులతో సరదాగా పార్టీలను ఆస్వాదిస్తారనే విషయం తెలిసిందే.. ఇటీవల జరిగిన వేడుక కూడ ఇందుకు నిదర్శనంగా నిలిచింది. జేవియర్ అగస్టీన్ పుట్టినరోజు వేడుకల్లో మహేష్ తనస్నేహితులతో ఎంతోవిలువైన సమయాన్ని గడిపారు..





మహేష్‌ఆయన భార్య నమ్రత కూడ పాల్గొన్నారు.. గత రాత్రి వారు తమ సన్నిహితులతో సంబరాగా ఎంజాయ్ చేశారు.. పుట్టిన రోజు బాలుడు జేవియర్‌తో విష్కపటమైన క్షణాన్ని సంగ్రహిస్త, సమావేశం చిత్రాలను పంచుకోవటానికి మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఫన్ ఈవెనింగ్ అంటూ క్యాప్షన్ కూడ పెట్టారు. నగేష్‌కుమార్, షాలిని భూపాల్,నబీనా అగస్టీన్, నీలిమ దివి, దివ్యరెడ్డి ఇతర స్నేహితులు పాల్గొన్నారు.

# పొలిటీషియన్ గెటప్‌లో అనీల్ రావిపూడి



టాలెంటెడ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి కు సంబంధించి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. అనుకోని విధంగా అనీల్ రావిపూడి తీసుకున్న ఈ నిర్ణయం ఆయన అభిమానులను, సినీప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.. వీడియో చాలా గ్రాండ్‌గా ఉంది. కెమెరా వంక చూసూ ఆయన చాలా గంభీరంగా మాట్లాడు తున్నారు. మేకింగ్‌కు సం బంధించిన సలహాలు ఇస్తున్నారు. ఈ వీడియోలో ఆయన ఓ రాజకీయ పార్టీ గురించి ప్రస్తా వించారు.. ఇది అందరి లోనూ గందగోళాన్ని సృష్టిస్తూనే నెట్టింట చాలా వేగంగా వైరల్‌అవు తోంది. తెలుగు ఓటిటి ఆహాతో అనీల్ పొలిటికల్ మూవీని చేస్తున్నారా? లేక ఆహా నిర్మాణంలో ఆయన నటించ బోతున్నారా?అంటూ ఈ వీడియో స్ప్రెడ్ అవుతోంది.

# 'యానిమల్' ట్రైలర్





బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణబీర్ కపూర్ , రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'..యువ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీపై అన్నిభాషల ఆడియెన్స్‌లోమంచి అంచనాలున్నాయి.. కాగా ఈపాన్ ఇండియన్ మూవీని భద్రకాళి పిక్చర్స్, టి. సిరీస్ ఫిలిమ్స్, సినీఫన్ స్టూడియోస్ బ్యానర్లు కలిసి గ్రాండ్ లెవల్లోనిర్మిస్తున్నాయి. ఇప్పటికే యానిమల్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ టీజర్, సాంగ్స్ అందరిరీ ఆకట్టుకుని మూవీపై అంచనాలు పెంచేశాయి..ఈ మూవీ ట్రైలర్‌ను శుక్రవారం దుబాయ్ లో గ్రాండ్‌గా ప్రముఖ ఎత్తైన బిల్డింగ్ అయిన బుర్జ్ ఖలీఫాపై ప్రదర్శించారని తెలిసింది.. యానిమల్ చిత్రం డిసెంబర్ 1న పలు భాషల్లో విడుదల కానుంది.

# బాబ్జీ డైరెక్షన్‌లో 'పోలీస్ వారి హెచ్చరిక'

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ తన తొలి ప్రయత్నంగానిర్మిస్తున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. సింగిల్ షెడ్యూల్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుం టోంది. దసరా పండుగ రోజున ఈచిత్రం సినీ కళామతల్లికి జై ..వర్ధిల్లాలి తెలుగు సినీ పరిశ్రమ ..వర్ధిల్లాలి భారతీయ సినీ పరి శ్రమ..అనే నినాదాల మధ్య ఈ సినిమా ప్రారంభోత్సవం జరగటం విశేషం.హైదరాబాద్, ఘట్‌కేసర్, ఘణపూర్, షామీర్‌పేట తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటూ 50శాతం చిత్రీకరణ పూర్తిచేసు కుంది. డిసెంబర్



మొదటివారానికి షూటింగ్ పూర్తవుతుందని దర్శకుడు బాబ్జీ తెలిపారు.మనపిల్లలకు, మన కుటుంబానికి పంచే ప్రేమలో కొంతైనా మనచుట్టూ ఉండే అనాధ బాలలకు పంచాలని లేకుండా వారు ఆదరణ, ఆప్యాయతలు లేక సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకునిసమాజాన్నినాశనం చేసే నేరస్తులుగామారే ప్రమాదం ఉందనే సందేశంతో ఉం టుందన్నారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడారు. అజయ్‌ఘోష్ గతంలో ఏ చిత్రంలో చేయని గొప్ప పాత్రను ఇందులోచేస్తున్నారని, ఆయన చిత్రానికి హైలెట్‌గా నిలుస్తుందని తెలిపారు.





చిత్రపరిశ్రమలో అడుగుపెట్టిన రెండేళ్లలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది శ్రీలీల... వరుసగా ఆఫర్లు దక్కించుకుంటోంది.. ప్రస్తుతం ఆమె చేస్తున్న, కమిట్ అయిన సినిమాలు దాదాపు పది వరకు ఉన్నాయని తెలుస్తోంది. అతి తక్కువ కాలంలోనే పెద్ద హీరోలతో నటించే అవ కాశాలు ఆమెను వరించాయి. భగవంత్ కేసరి సినిమాలో కీలక పాత్రలో మెప్పించింది తాను కూడ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేయగలను అని మెప్పించింది.. ఇదిలా ఉంటే అందాల ఆరబోత విష యంలో అమ్మడు ఒకడుగుముందే ఉంటుందని తెలిసిందే.. సినిమాల్లో సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అమ్మడు అందాల ఆరబోత చేస్తూ అభిమానులు, ఫాలోవర్స్‌కు కనుల విందు చేస్తోంది.. తాజాగా బ్లాక్ చీరకట్టుతో మురిసి మెరిపించింది.. ఈ ఫొటోలను ఆమె షేర్ చేసింది.. శ్రీలీల అందం చూసి మనసు పిచ్చెక్కిపోతోంది..అంటూ నెటిజన్లు కామెంట్లు కురిపిస్తున్నారు.. కెరీర్ పరంగాచూస్తేత్వరలో ఆమెనటంచిన 'ఆదికేశవ' రిలీజ్‌కు రెడీ అయ్యింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో నటించిన 'గుంటూర కారం' సంక్రాంతికి రాబోతోంది.

**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లోతేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా వరలక్ష్మీశరత్‌కుమార్ మీడియాతో మాట్లాడారు.**

నా కెరీర్‌లోఎక్కువ పోలీసు క్యారెక్టర్లు వస్తున్నాయి. తమిళంలో చాలా చేశానుకానీ, తెలుగు ఆడియెన్స్‌కు మాత్రం తొలిసారి పోలీసు గెటప్‌లో కన్పిస్తున్నా.. ప్రస్తుతం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తోంది.. వాటిలో పోలీసు ఆఫీసర్‌గానే కన్పించాలి.. అయితే ప్రతి స్క్రిప్టు డిఫరెంట్‌గా ఉంటుంది..ఇది కూడ డిఫరెంట్‌గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కన్పించాలని చాలాట్రై చేస్తున్నా.. నేను కథే హీరోగా భావిస్తా.. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీసు ఆఫీసర్. నేనొక పోలీసు ఆఫీసర్, ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది..

## ఆ సీన్‌లో స్మోకింగ్ ... ఛాలెంజింగ్ అన్పించింది



పోలీసులపై పొలిటికల్ ప్రజర్ ఏ విధంగా ఉంటుందనేది ఈమూవీ కాన్సెప్ట్.. క్యాట్ అండ్ మౌస్ గేమ్‌లా థ్రిల్ చేసేలా ఉంటుంది.. స్క్రీన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. ఇపుడు ఎలక్షన్స్ టైం కావటంతో మరింత ఆసక్తిగా ఉంటుంది..ఇందులో నా క్యారెక్టర్‌ను బాగా పెంచారు.. ఈచిత్రంలో నాకు స్మోకింగ్ చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఇప్పటికీ ఏసినిమాలో ఇలాంటి సీన్ చేయలేదు.. అందుకే చాలెంజింగ్‌గా అన్పించింది. నా క్యారెక్టర్‌కి ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది.. యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది..నచ్చితే ఎలాంటి సినిమాన్నైనా చేయటానికి నేను రెడీ.. సంక్రాంతికి నేను నటించిన హను-మాన్ విడుదల కాబోతోంది. కన్నడలో సుదీప్‌తో కలిసి మ్యాక్స్ చిత్రంలోనటిస్తున్నా.. మరికొన్ని ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్‌మెంట్స్ వస్తాయి,

# 'జై గణేష్' ఫస్ట్‌లుక్ రిలీజ్

మలయాళ స్టార్ ఉన్నిముకుందన్, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న జై గణేష్ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. రంజిత్ శంకర్ దర్శకత్వంలో యుఎంఎఫ్ అండ్ డ్రీమ్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్‌నిర్మాణంలో రూపొందుతోంది.. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఒరియా, వంటి ఐదుభాషల్లో థియేటర్లలో 2024 వేసవిలో



విడుదల కానుంది.. ఈచిత్రంలో ఉన్నిముకుందన్ పాత్ర అత్యంత ఛాలెంజింగ్‌లో ఒకటిగా చెబుతున్నారు.. పిల్లలు, పెద్దలు మెచ్చేలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ బ్యాక్‌డ్రాప్‌తో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉంది.హరీష్ పిరడి, అశోక్, రవీంద్ర విజయ్, నందు తదితరులు నటిస్తున్నారు.

# కంద పద్య సంపుటి 'జమునా రమణా' ఆవిష్కరణ

అందం,అభినయం, అభిజాత్యం కలిగిన గొప్ప నటీమణి జమున అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'ఆకృతి' ఆధ్వర్యంలో తాజాగా జూబ్లీహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసంలో ప్రముఖ రంగస్థల ,సినీ నటుడు డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ రచించిన కంద పద్య సంపుటి 'జమునా రమణా'ను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కంద పద్యం తెలుగు వారికి చాలా ఇష్టమైన పద్య ప్రక్రియ అన్నారు. ఓ సినీనటిపై పద్య శతి రాయటం ప్రశంసనీయమని అన్నారు. జమున అందంతోపాటు నటనతో ఇతర నటులతో పోటీపడేవారన్నారు. అధ్యక్షత వహించిన



ప్రముఖ సినీ పాత్రికేయుడు ఇమంది రామారావు మాట్లాడుతూ, జమున అందంతోపాటు అభినయంలో కూడ దిట్ట అన్నారు. ప్రముఖ హీరోలైన అక్కినేని, ఎన్టీఆర్‌లతో కలిసి పలు చిత్రాల్లో పోటీపడి నటించారని పేర్కొన్నారు. ఎందరో పేద కళాకారులకు ఆమె జీవన భృతి కల్పించారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనురాధాదేవి మాట్లాడుతూ, సినీరంగంలో మేటి అయినా రంగస్థలంపై నటించటం ఎంతో విశేషమని అన్నారు. జమున కుమార్తె స్రవంతి తనతల్లి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.. 'ఫిక్కీ' సిఎండి అచ్యుత జగదీశ్ చంద్ర జమునపై తన అభిమానాన్ని చాటుకున్నారు.. 'ఆకృతి' సుధాకర్ స్వాగతం పలికారు.

# ఫ్యాషన్ ఐకాన్...



శర్మ సికిందర్... ఆకర్షణీయమైన అందం, నటనా నైపుణ్యం ఆమె సొంతం.. బల్వీర్..తో పాటుఇతర చిన్న ప్రాజెక్టుల్లో ఆమె ప్రతిభావంతమైన పాత్రలతో మెప్పించింది.. సికిందర్ తన నటనా ప్రతిభను మాత్రమే కాకుండా సోషల్ మీఇయాలో తన అద్భుతమైన ఉనికిని చాటుకుంటూనే ఉంది.. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఆకర్షణీయమైన ఫొటోలను పోస్ట ఫ్యాన్స్‌ను మంత్రముగ్ధులను చేసేసింది.. అచంచలమైన విశ్వాసంతో అందాలవిందు వడ్డించింది.. ఫొట్లో ఆమె నిశ్చలమైన వైఖరి, గాంభీర్యం ప్రదర్శించింది. క్షణాల్లో ఈఫొటో అభిమానుల్లో వైరల్ అయ్యింది.. ఫ్యాషన్ ఐకాన్‌గా చిత్ర పరిశ్రమలో మరింత ఆదరణ అందుకుంది.

# తారక్ అన్నయ్యది అత్యంత దయగల హృదయం: అల్లు శిరీష్



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం 'దేవర' సినిమా చేస్తున్నారు. ఈచిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.. ఈ చిత్రంలోజాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఈచిత్రం వచ్చే ఏడాద ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌కు టాలీవుడ్‌లో అందరి హీరోలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి.. వివరాల్లోకి వెళితే.. అల్లు యువ హీరో శిరీష్ తాజాగా యంగ్ టైగర్‌ఎన్టీఆర్‌తోకలిసి దిగిన ఫొటో తన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లోపోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఎన్టీఆర్‌ను హగ్ చేసుకున్న శిరీష్ అభిమానులకు మంచి ట్రీట్ ఇచ్చారు. ఎవరైనా తారక్ అన్న ఫొటో కోసం అడిగినపుడు నాకు అదే ఆప్యాయత , ప్రేమ కన్పిస్తుందని, ఆయనది అత్యంత దయగల హృదయం అంటూ శిరీష్ తన పోస్టులోపేర్కొన్నారు. ఈఫొటో ఇపుడు వైరల్ అవుతోంది.

# సినీప్రముఖులచే 'చిట్టిముత్యాలు'కు శ్రీకారం



'వంటల మాంత్రికుడు', దర్శకుడు కూచిపూడి వెంకట్ కిచెన్ కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఫుడ్ ఇండస్ట్రీలో సూపం స్టార్‌గా వెలుగొందుతున్న కూచి పూడి వెంకట్ తాజాగా చిట్టి ముత్యాలు పేరుతో రెస్టారెంటకు శ్రీకారం చుట్టారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, టీజీ విశ్వ ప్రసాద్, దర్శకుడు హరీష్ శంకర్,అనిల్ రావిపూడి ప్రారంభించారు.

# సంక్షేమ పథకాలకు జనం నీరాజనం : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రతి గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు జనం నీరాజనం పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సరుబుజ్జిలి మండలం కొత్తకోట మరియు నక్కలపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఆ కుటుంబానికి ఈ నాలుగు సంవత్సరాల్లో వివిధ పథకాల ద్వారా అందిస్తున్న మొత్తాన్ని ప్రతి గడపకు వెళ్లి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, స్థానిక ఎంపీటీసీ సురవరపు సింహాచలం, స్థానిక నాయకులు నడుపూరు గోవిందరావు, స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ కాగితాపల్లి నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానందబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆముదాలవలస నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా పేడాడ సూరపునాయుడు

ఆమదాలవలస, నవంబర్ 17 ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బలోపేతం దిశగా రాష్ట్ర నాయకత్వం సంస్థాగతంగా అనేక నిర్ణయాలు తీసుకుంది. అందులో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా పేడాడ సూరపునాయుడును నియమించింది. దశాబ్దకాలం పాటుగా బిజెపికి సేవలందిస్తున్న సూరపునాయుడును కన్వీనర్‌గా నియమించడంతో నియోజకవర్గం బిజెపి దాని అనుబంధ సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రానున్న ఎన్నికల్లో బిజెపిని తిరుగులేని శక్తిగా నిలబెడతానని అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, జిల్లా నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా నాగులచవితి .. భక్తిశ్రద్ధలతో పుట్టకు పూజలు

సంతబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో పుట్టకు పూజలు చేశారు. మండల కేంద్రంలో ప్రతి పల్లె గ్రామాల్లో నాగులచవితి ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ చతుర్థి పర్వదినం రోజున నాగులచవితి వేడుకలు జరుపుతారు. ఈ పర్వదినాన నాగేంద్రుడికి ఇష్టమైన పాలు, గుడ్డు, చలివిడి ముద్దలను పుట్టలో వేసి నైవేద్యం సమర్పించారు. ఉమిలాడలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి కుటుంబ సభ్యులు నాగదేవతకు పూజలు చేశారు. నాగేంద్రునికి పాలు పోస్తే సర్వదోషాలు పోతాయని తాతాల కాలం నుంచి వస్తున్న ఆచారం. ప్రతి పల్లెలో తెల్లవారేసరికే ఇంటిల్లిపాది సందడిగా పుట్టల వద్దకు వెళ్లడంతో ఎక్కడ చూసినా పండగ వాతావరణంతో కిటకిటలాడింది. కుటుంబాలు సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి మా కుటుంబాలను కాపాడాలంటూ జనాలు నాగేంద్రునికి వేడుకున్నారు. పుట్టల వద్ద ప్రసాదాలు ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్నారులు, యువకులు బాణాసంచా కాల్చి సందడి చేశారు. అలాగే సాయంత్రం సమయాన పొలానికి వెళ్లి చూస్తే పంటకు మంచి జరుగుతుందనే నమ్మకంతో రైతులు ముఖ్యంగా మహిళలు పొలాలకు వెళ్లి వచ్చారు.

# భావనపాడు తీరానికి కొట్టుకు వచ్చిన భారీ బ్లూవిల్ చేప

## పూడ్చి పెట్టిన ఫారెస్ట్ అధికారులు

సంతబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరానికి భారీ బ్లూవిల్ (దాడిమియా) చేప మృతదేహం శుక్రవారం ఉదయం తీరానికి కొట్టుకు వచ్చింది. ఉదయం సముద్రంపై వేటకు వెళ్లిన స్థానిక మత్స్యకారులు దీనిని గుర్తించి అటవీ అధికారులకు సమాచారాన్ని తెలియజేశారు. ఈ భారీ దాడిమియా చేపత 20 మీటర్ల పొడవు, పది టన్నుల బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు చెప్పారు. ఈ చేప పేరు దాడిమియా చేప అని మత్స్యకారులు అంటున్నారు. ఇది సముద్రంలోనే మృతి చెంది ఒడ్డుకు చేరడంతో చేప మృతదేహం నుంచి దుర్వాసన వస్తున్నట్లు మత్స్యకారులు పేర్కొన్నారు. అంతేకాకుండా మృతి చెందిన చేప మత్స్య సంపద ఎక్కడ ఉంటే అక్కడ ఆ చేపలు సంచరిస్తుంటాయని, ఐదు కిలోమీటర్ల నుంచి వందలాది కిలోమీటర్లు ఈ చేపలు సముద్ర జలాల్లో తిరుగుతుంటాయని స్థానిక మత్స్యకారులు తెలిపారు. అలాగే సముద్రంలో సోనా బోట్లు, డాలర్స్, చేపల వేట చేసినప్పుడు వలలు చిక్కడంగాని, బోట్లుకు తాకినప్పుడు తిమింగలాలు, దాడిమియా చేపలు చనిపోతుంటాయని మత్స్యకారులు అంటున్నారు. ప్రతి ఏటా ఈ దాడిమియా చేపలు మృత్యువాత పడుతున్నాయని స్థానిక మత్స్యకారులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టెక్కలి ఫారెస్ట్ రేంజర్ జగదీష్ ఆధ్వర్యంలో మృతి చెందిన చేపకు సముద్రపు ఒడ్డున పోస్టుమార్టం చేసి జెసిబి సహాయంతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ నరేంద్రరావు, గౌరీశంకర్, జనప్రియ, స్థానిక మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

బూర్జ, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగులచవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కుటుంబాలతో సహా పుట్ట వద్దకు చేరుకుని సాంప్రదాయ బద్ధంగా పట్టులో పాలు, గుడ్లు, పత్తితో పాటు చిమ్మిడి, చోడిపిండి, చలివిడి ఉండలుగా చుట్టి పుట్టలో వేసి నాగుల గామంచ చూపిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట వద్ద బాణాసంచా కాల్చారు. నాగదేవతకు కొలుచుకుంటూ ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల వలన పంటలకు నష్టం వాటిల్లకుండా చేతికి అందాలని ప్రార్థించారు.

# నాగులచవితి సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి పూజలు



పాతపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగులచవితి సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాతపట్నంలోని శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ప్రాంగణంలో గల పాములపుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు.

# ఎండిన పంటలపై క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేసిన జిల్లా వ్యవసాయాధికారి

మెళియాపుట్టి, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలన నిమిత్తం జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ మండలంలో చిన్న సున్నాపురం, దేగలపోలూరు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలన చేయడం జరిగిందని, ప్రభుత్వానికి పూర్తి నివేదికలు అందజేయడం జరుగుతుందని పంటలు ఎండిపోయిన రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని రైతులు ఎవరూ అధైర్య పడవద్దని ఈ సందర్భంగా తెలిపారు. మెట్ట ప్రాంతాలు ఉండే రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని రాగులు, మొదలైన పంటలు వేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. పంట కోత ప్రయోగాల ద్వారా మీ ప్రాంతంలో ఉండే పంట యొక్క సరాసరి దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందని దీని ద్వారా మీ పరిధిలో చాలా రైతులకు వైఎస్సార్ పంటల బీమా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎండిన పంటల మీద ప్రభుత్వ ఆదేశాలకు లోబడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులకు తెలిపారు. అనంతరం మెళియాపుట్టి రైతు భరోసా కేంద్రం పరిధిలో 50శాతం రాయితీపై కట్టెజనుము విత్తనాలు జిల్లా వ్యవసాయాధికారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతులు ఎవరికైనా కావాలంటే మీ రైతు భరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందరికీ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ భవానీ శంకర్, తహశీల్దార్ సరోజిని, మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వైకుంఠరావు, సర్పంచ్ వెంకటేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు శరత్‌కుమార్‌రెడ్డి, షన్ముఖరావు, త్రినాధరావు, గ్రామరెవెన్యూ అధికారులు శామ్యూల్, రత్నం, సత్యన్నారాయణ, రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు



రేగిడి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస, తోకలవలస, సంకిలి, శిర్లాం, గుళ్లపాడు, ఖండ్యం, రేగిడి, బూరాడ, తదితర గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు వేకువజామున నాలుగు గంటల నుంచి పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. పుట్టల వద్ద భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం శివాలయాలకు వెళ్లి భక్తులు దర్శనం చేసుకున్నారు. అరుణకుమారి, లక్ష్మి, సాయి, తదితర భక్తులు మాట్లాడుతూ వంశపారపర్యంగా నాగేంద్రుడికి ప్రసాదంగా చిమిలి, ఆవుపాలు, వస్త్రంగా నాగుల గామంచా సమర్పించడం వంశపారపర్యంగా ఆనవాయితీగా వస్తుందని, మొక్కులు తీర్చుకుని నాగేంద్రస్వామి వారి ప్రసాదం స్వీకరించడం జరిగిందని తెలిపారు. చిన్నారులు మాట్లాడుతూ పెద్దలు ఆచరించిన విధి విధానాలు చూసి ఆధ్యాత్మిక విషయాలు, భక్తిమార్గం, పూజా విధానాలు తెలుసుకోవడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఘనంగా నాగులచవితి



సంతకవిటి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలో సోమన్నపేట, గరికపాడు, తాలాడ, కృష్ణవలస, సంతకవిటి తదితర గ్రామాల్లో నాగులచవితి పండగను ఘనంగా జరుపుకున్నారు. చవితిరోజు పుట్టలో పాలు వేసి గుడ్డు వేస్తే నాగేంద్రస్వామికి ఎంతో ఇష్టమని ఇక్కడ ఆనవాయితీ. రైతులు పొలాల్లో పంట చూడడానికి వరి పనులకు, కూలీ పనులకు పొలం గట్లుపైన వెళ్తుంటారు. గట్లపైన పచ్చ గడ్డిలో పాములు తిరుగుతుంటాయి. మనం పొరపాటున కాలు వేసినా కాటేయకుండా ఈ పూజ చేయడం వల్ల మనకి ఎటువంటి హాని జరగదని గ్రామస్తులు నాగదేవతకి పుట్టలో పాలు పోసి పూజ చేసుకుంటారు.

# సకాలంలో కుల గణన సర్వేను నిర్వహించండి

వీరఘట్టం, నవంబర్ 17 ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించే కుల గణన సర్వేను సకాలంలో నిర్వహించాలని ఎంపీడీఓ వై.వెంకటరమణ, పాలకొండ ఇఓపిఆర్‌డి కె.సూర్యనారాయణలు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. 90 సంవత్సరాలు తర్వాత ఈ కుల గణన సర్వేను ప్రభుత్వం చేపడుతుందని, దీనిని పకడ్బందీగా నిర్వహించాలని వారన్నారు. ఈ సర్వే పేపరు రహితంగా జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఈ సర్వే వారం రోజుల్లో పూర్తి చేయాలని వారు తెలిపారు. పేదరిక నిర్మూలన పథకాలకు, మానవ వనరుల అభివృద్ధికి, పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలు తగ్గించేందుకు, సమాజంలో అసమానతలు రూపు మాపేందుకు ఈ డేటా ముందు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు తెలియజేసిన వివరాలు మాత్రమే నమోదు చేయడం జరుగుతుందని ఇందుకు ఎటువంటి ఆధారాలు ఇవ్వవల్సిన అవసరం లేదని వారన్నారు. ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేసి మండలానికి ఆదర్శంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం పంచాయతీ ఈఓ వి.రామచంద్రరావు, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు



వీరఘట్టం, నవంబర్ 17 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో శుక్రవారం నాగులచవితి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి గుడ్లు, నువ్వుల ముద్ద, పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో కుటుంబాలు అంతా కలిసి పండగ వాతావరణంతో పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆనదంతో గడిపారు. నాగులచవితి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి లాగే సంబరంగా, కోలాహలంగా ఎంతో వైభవంగా వేడుకలు నిర్వహించుకున్నారు.

# గ్రంథాలయంలో ఆంగ్ల పోటీలు

వీరఘట్టం, నవంబర్ 17 ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంగ్ల పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక మహర్షి హైస్కూల్‌లో 6, 7 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ పదాలపై పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. 14నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగనున్నట్లు గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరావు విలేకర్లకు తెలిపారు.

# జె.శాసనాంలో భవిష్యత్తు గ్యారెంటీ



కంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త

కంచిలి మండలం జె.శాసనాం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

ఇచ్ఛాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త



స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వర్ణభారతి, వెంకటేశ్వర స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రేరియన్ పూర్ణచంద్రబెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి, పి.నారాయణ, రవిశంకర్ మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్‌లో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం



ఇచ్ఛాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి పాత్ర గురించి వివరించారు. క్రమశిక్షణ అలవర్చుకోవాలని సమైఖ్యతతో కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెసిపూరి, లక్ష్మినర్సింహరెడ్డి, తేజేష్, సురేఖ, శ్రీధర్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే భవిష్యత్తు

కోటబొమ్మాళి,నవంబర్ 17 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అని మండలంలోని కొత్తపేట మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు అన్నారు. బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా టీడీపీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ విజయం అనంతరం పథకాలన్నీ అమలులోకి వస్తాయని హామీ ఇచ్చారు. ఈయనతో పాటు ధర్మాన నాగరాజు, మక్క సూరి, ఆర్.బాబూరావు, దాట్ల అశోక్, కింజరాపు యువసేన సభ్యులు ఉన్నారు. అలాగే కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో బూత్ నెంబరు 250లో చింతల సింహాచలం, బోర అప్పారావులు పథకాలుగురించి వివరించారు. కొత్తపల్లి గ్రామంలో సిమ్మ సింహాచలం ఆధ్వర్యంలో పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. దంత పంచాయతీ దాసరిపేట గ్రామంలో మండవెల్లి మోహనరావు, సిమ్మ వెంకటరావు, శ్రీను, నక్క కృష్ణ, వెలమల రాము తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అలాగే నీలంపేట గ్రామంలో సీనియర్ టీడీపీ కార్యకర్తలు పాల్గొని పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు డొంకూరు విద్యార్థి

ఇచ్ఛాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఈ.రాజు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో అక్టోబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో జరిగిన పోటీల్లో ఎంపికై ఈ నెల 18 నుంచి 20 వరకు అన్నమయ్య జిల్లా చిట్టివేలు లో జరగనున్న పోటీల్లో పాల్గొంటున్నారు. ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

# కొండ మేక కేసులో 23 మందిపై కేసు

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

అడవి జంతువు మాంసాన్ని వాటాలుగా పంచుకున్న 23 మందిపై కేసు నమోదు చేసినట్లు పాతపట్నం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆర్.రాజశేఖర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.యశస్వి, ఎఫ్‌బిఓ కె.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున జరగ్గా సాయంత్రం వెలుగులోకి వచ్చింది. గురువారం తెల్లవారుజామున కొండపై నుంచి కొండమేక పెద్దసీది గ్రామంలోకి వచ్చింది. కుక్కలు తరిమి దాడి చేయడంతో కొండ మేక మృతి చెందింది. గ్రామానికి చెందిన 23 మంది కొండమేక మాంసాన్ని వాటాలు వేసుకుని పంచుకున్నారు. విషయం పాతపట్నం ఫారెస్ట్ అధికారులకు తెలియడంతో వెంటనే పెద్దసీది ఫారెస్ట్ సిబ్బంది చేరుకుని నిందితులను గుర్తించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేశారు.

# బస్సు యాత్ర, జనసమీకరణ చేయుటకు సమావేశం



పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేవాల మేరకు ఈ నెల 21వ తారీఖున మంగళవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్రం పాతపట్నంలో బస్సుయాత్ర గూర్చి, జన సమీకరణ చేయుటకు మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పడ్డ నేతాజీ, సుధ, చింటడ త్రినాధరావు, దువ్వారి ప్రభాకర్, గొకవలస రాము, మజ్జి వరదరాజు, వంశీ, శిరీష్, ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివున్ని దర్శించుకున్న సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలం సరాలి గ్రామంలో ఉన్న శివాలయంలో సదాశివున్ని సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం నాగులచవితి సందర్భంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపించ తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లింగాల వెంకటకృష్ణ, పడాల రాజారావు, పడాల ధర్మారావు పాల్గొన్నారు.

# పాతపట్నం మండల పరిధిలో పెద్దపులి సంచారం

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

పాతపట్నం ఫారెస్ట్, మండల పరిధిలోని తెంబూరు వద్ద యేనేటిపేట, సవర సోర్లిగం సమీప పంట పొలాల్లో గురువారం సాయంత్రం పెద్దపులి పాదముద్రలను గుర్తించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను గమనించి పెద్దపులి సంచారం వాస్తవమేనని సమీప ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. నేడు శుక్రవరావు పెద్దపులి ఏ ప్రాంతంలో ఉందో ఎక్కడ ఉందో గుర్తించే పనిలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అర్హత గలవారికి ఓటుహక్కు : ఎమ్మార్వో

జలుమూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు (విజ్ఞానదుర్గా) జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు అర్హత గల వారు తమ ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎమ్మార్వో బి.సత్యం తెలిపారు. జనవరి నాటికి 18 ఏళ్ల నిండిన వారంతా ఓటుహకు క్కను పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దొంపాక వేణుగోపాలరావు మాట్లాడుతూ ఓటు ఒక ఆయుధంతో సమానమని, అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు వారం రోజుల్లో ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఆర్‌ఐ సతీష్, విజ్ఞానదుర్గా ప్రిన్సిపాల్ గాలి మోహనరావు, జూనియర్ కళాశాల సిబ్బంది ప్రసాదరావు, భీమారావు, ప్రసాద్, కాంతారావు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయి జీతాలు చెల్లించాలి

జలుమూరు/నరసన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



నరసన్నపేట యుటిఎఫ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు టి.సుధీర్ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు మాట్లాడుతూ జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కార్యవర్గ సభ్యులను నియమించారు. ఎన్నికల అధికారిగా బమ్మిడి శ్రీరామ్మూర్తి, ఎన్నికల పరిశీలకులుగా కోరాడ వైకుంఠరావు, రాజాపు దమయంతి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఎ.ఆర్.భూషణ్, అధ్యక్షులుగా టి.సుధీర్, సహ అధ్యక్షులుగా బాబూరావు, విశాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కురాసి ఆదినారాయణ, కోశాధికారిగా బి.సూర్యనారాయణ, పి.తిరుమలరావు, మన్మధరావు, రమేష్, కౌన్సిలర్‌గా కె.హరినారాయణలను నియమించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డిసెంబర్ 3న జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి పిలుపునిచ్చారు.

# నాగేంద్రుడు పూజల్లో పాల్గొన్న ఎంపీ

కోటబొమ్మాళి,నవంబర్ 17 ప్రభాతవార్త



నాగులచవితి పూజలు సందర్భంగా తన స్వగ్రామం నిమ్మాడలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు తన కుటుంబ సభ్యులతో నాగేంద్రుడి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పలు దేవాలయాలను దర్శించుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు సతీమణి విజయమాధవి, అయ్యప్పస్వాములు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# శ్రీనాగ సుబ్రమణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి,నవంబర్ 17 ప్రభాతవార్త



విజయవాడలోని రాణిగారి తోటలో నాగులచవితి సందర్భంగా శ్రీనాగ సుబ్రమణ్యేశ్వర స్వామిని టెక్కలి శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**CHANGE OF NAME**

I, **MOHAMMED ABDUL KADIR** S/O MD. **SALIM,** R/O DOOR NO. 7-10-1/1, PRAKASH NAGAR COLONY, NEAR CHINNA MASEEDU, SRIKAKULAM-532001, ANDHRA PRADESH STATE. I HAVE CHANGED MY NAME FROM **MAHAMMED ABDUL KADIR** (OLD NAME) TO **MOHAMMED ABDUL KADIR** (NEW NAME). SHALL HENCE FORTH BE KNOWN AS **MOHAMMED ABDUL KADIR** FOR ALL PRACTICAL PURPOSE.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.